SUPREME AUDIT INSTITUTION OF INDIA
लोकहितार्थ सत्यनिष्ठा
Dedicated to Truth in Public Interest

2022 మార్చి 31 తో ముగిసిన సంవత్సరానికి భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమంపై భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ నివేదిక

తెలంగాణ ప్రభుత్వం

2024లో నివేదిక సంఖ్య 5

(ఆడిట్ సమీక్ష-సివిల్)

2022 మార్చి 31 తో ముగిసిన సంవత్సరానికి భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమంపై భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ నివేదిక

తెలంగాణ ప్రభుత్వం

2024లో నివేదిక సంఖ్య 5

(ఆడిట్ సమీక్ష-సివిల్)

విషయ సూచిక

	పేరా	పేజీ
ముందుమాట		v
కార్యసంగ్రహం		vii నుండి xi
అధ్యాయం I - పరిచయం		
పరిచయం	1	1
సంస్థాగత నిర్మాణం	1.1	1
కార్మికసెస్సు పరిపాలన, నిర్వహణ కోసం విధివిధానాలు	1.2	2
ప్రయోజనాలను క్లెయిము చేసే విధానం	1.3	3
ఆడిట్ విధివిధానాలు	1.4	4
ధన్యవాదాలు -ఇబ్బందులు	1.5	6
అధ్యాయం 2 - ప్రణాళిక		
బోర్డు ఏర్పాటు, దాని కార్యకలాపాలు	2.1	7
సంస్థల నమోదు	2.2	9
లబ్ధిదారుల నమోదు	2.3	11
గుర్తింపు కార్డుల జారీ	2.4	13
లబ్ధిదారులను ఒకసారి కన్నా ఎక్కువ సార్లు నమోదు చేయడం	2.5	14
సారాంశం	2.6	16
సిఫార్సులు	2.7	16
అధ్యాయం 3 - సెస్సు మదింపు, వసూలు, జమ		
డిమాండు, వసూళ్ళు, బాకీల వివరాలు అందుబాటులో లేకపోవడం	3.1	17
సెస్సు వసూలు	3.2	18
సెస్సు మదింపు	3.3	22
సారాంశం	3.4	25
సిఫార్సు	3.5	25
అధ్యాయం 4 - భద్రత, ఆరోగ్య నిబంధనలు		
భద్రత, ఆరోగ్య నిబంధనలు	4	27
సారాంశం	4.1	28
సిఫార్సు	4.2	28

	పేరా	పేజీ
అధ్యాయం 5 - ఆర్థిక నిర్వహణ		
నిధుల వనరులు	5.1	29
బడ్జెటు తయారీ, నిధుల వినియోగం	5.2	30
వసూలుకాని చెక్కులు - ₹51.47 కోట్లు	5.3	31
నియమ విరుద్ధంగా ప్రకటనలపై ఖర్చు చేయడం	5.4	32
కోవిడ్ సమయంలో బీఓసీడబ్ల్యూ నిధుల దారి మళ్లింపు	5.5	32
కార్మికసెస్సు దారి మళ్లింపు	5.6	34
నోడల్ కార్యాలయాల పొదుపు ఖాతాలలో నిధులను ఉంచడం	5.7	34
పీడీ ఖాతాలో నిధులు ఉండిపోవడం, వడ్డీ జమ చేయకపోవడం	5.8	35
ఏపీబీఓసీడబ్ల్యూడబ్ల్యూబీ నుండి రావలసిన బకాయిలు	5.9	35
నమోదుకాని కార్మికుల కోసం నిధుల వినియోగం	5.10	36
అర్హులైన లబ్ధిదారులకు ప్రయోజనాలు అందించకపోవడం	5.11	36
సారాంశం	5.12	37
సిఫార్సులు	5.13	37
అధ్యాయం 6 - సంక్షేమ పథకాలు		
సంక్షేమ పథకాల అమలు	6.1	39
క్లెయిముల ప్రాసెసింగ్ విధానం, కాలవ్యవధులు	6.2	40
క్లెయిముల ప్రాసెసింగ్‌లో ఆలస్యం	6.3	42
విచారణ నివేదిక లేకుండా క్లెయిములను పంపిణీ చేయడం	6.4	44
మచ్చుకు తనిఖీ చేసిన జిల్లాల్లో నియమ విరుద్ధంగా చెల్లింపులు	6.5	45
వివిధ పథకాలలో అనుమానాస్పదంగా రెండు సార్లు చెల్లించడం	6.6	45
పథకాలను అమలు చేయకపోవడం	6.7	46
నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ (ఎన్ఏసీ) శిక్షణల నిర్వహణలో కొరత	6.8	47
సారాంశం	6.9	48
సిఫార్సులు	6.10	49
అధ్యాయం 7 - పర్యవేక్షణ యంత్రాంగం, అంతర్గత నియంత్రణలు		
సంఘాల ఏర్పాటు	7.1	51
తనిఖీలలో కొరత	7.2	52
ఫిర్యాదుల పరిష్కారం, పర్యవేక్షణ	7.3	54
సారాంశం	7.4	55
సిఫార్సులు	7.5	55

	పేరా	పేజీ
అధ్యాయం 8 - లబ్ధిదారుల సర్వే, ఉమ్మడి ప్రత్యక్ష తనిఖీ		
లబ్ధిదారుల సర్వే	8.1	57
ప్రభావ అంచనా	8.2	57
సారాంశం	8.3	59
సిఫార్సులు	8.4	59
అనుబంధాలు		61-89
పొడి అక్షరాల వివరణ		91-92

అనుబంధాలు

అనుబంధం సంఖ్య	అనుబంధాల వివరాలు	పేరా	పేజీ
2.1	జిల్లాల వారీగా సంస్థల నమోదు వివరాలను చూపే పట్టిక	2.2.1	61
3.1	పనుల అంచనాల్లో కార్మిక సెస్సుకు అనుచితంగా కేటాయింపు చేసిన కేసుల వివరాలు	3.2.3	62
3.2	స్టిల్ట్-సెల్లార్ వైశాల్యాన్ని మినహాయించిన కారణంగా సెస్సుని తక్కువగా విధించిన కేసుల వివరాలు (బండ్లగూడ జాగీర్ నగర పాలక సంస్థ, రంగారెడ్డి జిల్లా)	3.2.4	63
3.3	సెస్సు మొత్తం పూర్తిగా వసూలైన కేసుల వివరాలు	3.3.2	64
3.4	సెస్సు మొత్తాలు పాక్షికంగా వసూలైన కేసుల వివరాలు	3.3.2	68
3.5	హైదరాబాదు, రంగారెడ్డి జిల్లాల్లో బకాయి ఉన్న సెస్సు వివరాలు	3.3.2	70
3.6	280 సంస్థల నుండి వసూలు చేయని సెస్సు వివరాలు	3.3.2	73
3.7	హన్మకొండ (జేసీఎల్ వరంగల్) జిల్లాలో వసూలు చేయని సెస్సు వివరాలు	3.3.2	80
3.8	డిమాండు నోటీసు జారీ చేయని వివరాలు	3.3.2	80
3.9	రెవెన్యూ రికవరీ చట్టం అమలు చేయని వివరాలు	3.3.3	83
6.1	విచారణ నివేదికలు లేకుండా పంపిణీ చేసిన క్లెయిములను చూపే పట్టిక	6.4	85
6.2	దరఖాస్తు తేదీకి ముందు జారీ చేసిన విచారణ నివేదిక ఆధారంగా పంపిణీ చేసిన క్లెయిములను చూపే పట్టిక	6.4	86
6.3	ప్రమాద/సహజ మరణం మరియు అంత్యక్రియల ఖర్చులకు సంబంధించి అనుమానాస్పద క్లెయిములను చూపుతున్న పట్టిక	6.6	86
6.4	ప్రసూతి ప్రయోజనం/వివాహ బహుమతి కింద పంపిణీ చేసిన అనుమానాస్పద చెల్లింపులను చూపుతున్న పట్టిక	6.6(ఎ)	87
6.5	లబ్ధిదారులకు రెండు సార్లు చెల్లింపులు జరిగిన అనుమానాస్పద కేసుల వివరాలు	6.6(ఎ)	88

ముందుమాట

ఇది భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ నివేదిక. భారత రాజ్యాంగంలోని 151వ అధికరణాన్ని అనుసరించి రాష్ట్ర శాసనసభ ముందు ఉంచేందుకు తెలంగాణ రాష్ట్ర గవర్నరుకు సమర్పించే నిమిత్తం 2022 మార్చి 31తో ముగిసిన సంవత్సరానికి ఈ నివేదికను రూపొందించడమైంది.

2017-18 నుండి 2021-22 కాలానికి సంబంధించి, **'భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమం'**పై నిర్వహించిన ఆడిట్ సమీక్షలో కనుగొన్న ప్రధానమైన అంశాలను ఈ నివేదికలో పొందుపరచడమైంది. 2021-22 తదుపరి చోటుచేసుకున్న విషయాలను సైతం సందర్భానుసారంగా ఈ నివేదికలో పొందుపర్చడం జరిగింది.

మచ్చుకు చేసిన తనిఖీలో కనుగొన్న అంశాలను ఈ నివేదికలో పేర్కొనడమైంది.

భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ జారీ చేసిన ఆడిటింగ్ ప్రమాణాలకు అనుగుణంగా ఆడిట్‌ను నిర్వహించడమైంది.

ఆడిట్ ప్రక్రియ ప్రతి దశలో కార్మిక, ఉపాధి, శిక్షణ మరియు కర్మాగారాల శాఖ, తెలంగాణ భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు అందించిన సహకారానికి ఆడిట్ ధన్యవాదాలు తెలియజేస్తోంది.

ఈ తెలుగు నివేదికలో ఏవైనా సందేహాలుంటే అనువాదానికి మూలాధారమైన ఆంగ్ల నివేదికను అధికారికంగా తీసుకోగలరు.

కార్యసంగ్రహం

అధ్యాయం 1: పరిచయం

భారత ప్రభుత్వం 1996 ఆగస్టులో భవన, ఇతర నిర్మాణ కార్మికుల (ఉపాధి, సేవా నిబంధనల నియంత్రణ) చట్టం, 1996 (బీఓసీడబ్ల్యూ చట్టం); ఇంకా, భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ సెస్సు చట్టం, 1996 (సెస్సు చట్టం) - అనే చట్టాలను చేసింది. కార్మిక సెస్సు (సెస్సు) విధించి, వసూలు చేయడం ద్వారా, నిర్మాణ కార్మికులకు భద్రత, ఆరోగ్యం కల్పించి వారి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాలనే లక్ష్యంతో భారత ప్రభుత్వం ఈ చట్టాలను చేసింది.

ఈ విషయంలో, సంస్థలు, లబ్ధిదారులను నమోదు చేయడం కోసం ప్రభావవంతమైన వ్యవస్థ ఉందా; సెస్సు అంచనా, వసూలు, వసూలు చేసిన సెస్సుని నిధికి బదిలీ చేయడం సమర్థవంతంగా ఉందా; ప్రభుత్వం తగిన ఆరోగ్య, భద్రతా నిబంధనలను సూచించిందా, యాజమాన్యాలు ఆ నిబంధనలను పాటించే విధంగా చూస్తుందా; కార్మిక సెస్సు ఎగవేతను, యాజమాన్యాలు ఆరోగ్య, భద్రతా ప్రమాణాలను పాటిస్తున్నారా అనే దానిని తెలుసుకోడానికి, పారదర్శకమైన, ప్రభావవంతమైన తనిఖీ వ్యవస్థను ప్రభుత్వం అమలు చేసిందా; సంక్షేమ పథకాల అమలు కోసం బోర్డు ద్వారా నిధి నిర్వహణ, వినియోగం సమర్థవంతంగాను, ప్రభావవంతంగాను, రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన చట్టాలు, నియమాలకు అనుగుణంగా ఉందా అనే అంశాలను పరిశీలించడానికి ఆడిట్ సమీక్షను నిర్వహించడం జరిగింది.

ఆడిట్‌లో కనుగొన్న అంశాలు అధ్యాయాల వారీగా కింది విధంగా ఉన్నాయి:

అధ్యాయం 2: ప్రణాళిక

2018 అక్టోబరులో, అప్పటి బోర్డు పదవీకాలం పూర్తయిన తరువాత, రాష్ట్ర ప్రభుత్వం ముగ్గురు సభ్యులతో అనగా, కార్మిక, ఉపాధి, శిక్షణ మరియు కర్మాగారాలు (ఎల్ఈటీఎఫ్) శాఖ ప్రభుత్వ కార్యదర్శి ఎక్స్-అఫిషియో సభ్యుడిగా; కార్మికశాఖ కమీషనరు సభ్య-కన్వీనరుగా; సంక్షేమ కమీషనరు, భారత ప్రభుత్వ, కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ, కార్మిక సంక్షేమ సంస్థ, హైదరాబాదు, భారత ప్రభుత్వం నుండి సభ్యుడిగా బోర్డును ఏర్పాటు చేసింది (2020 మార్చి). ఈ విధంగా, ఛైర్మన్‌తో సహా కనీసం ఎనిమిది మంది సభ్యులు ఉండాలన్న నిబంధనలకు విరుద్ధంగా ఇది కేవలం ముగ్గురు సభ్యులతో మాత్రమే పనిచేస్తోంది. 2023 మే నాటికి బోర్డు వార్షిక పద్దులను 2018-19 వరకు మాత్రమే తయారు చేసారు (***పేరా 2.1***). రాష్ట్ర స్థాయిలో సంస్థల నుండి అందిన 4,725 దరఖాస్తులకు గానూ 2017-22 మధ్య కాలంలో 4,709 నమోదు అయ్యాయి. అయితే, మచ్చుకు తనిఖీ చేసిన ఐదు జిల్లాలలోని ఎంపిక చేసిన కార్యాలయాలలోనే, 89,489 భవన ప్రణాళికలను ఆమోదించడం జరిగింది. వీటిలో 2,394 సంస్థలను మాత్రమే నమోదు చేయడమైంది. (***పేరాలు 2.2.1, 2.2.2***). నమోదైన 14.83 లక్షల మంది కార్మికులకుగాను, 3.34 లక్షల మంది (22 శాతం) కార్మికులు 2023 జూన్ నాటికి తమ నమోదును పునరుద్ధరించుకోలేదు (***పేరా 2.3***). 48,894 మంది లబ్ధిదారులకు బోర్డు గుర్తింపు కార్డులను జారీ చేయలేదు. నమోదు కోసం 62,802 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి (***పేరా 2.4***). వేరు వేరు చోట్ల లబ్ధిదారుల నకిలీ రిజిస్ట్రేషన్లు, ఒకే లబ్ధిదారులకు వేర్వేరు చోట్ల అనుమానాస్పదంగా రెండుసార్లు ప్రయోజనాల చెల్లింపులకు దారితీసింది (***పేరా 2.5***).

సిఫార్సులు

- బీఓసీడబ్ల్యూ చట్టాన్ని, బీఓసీ కార్మికుల సంక్షేమ చర్యలను సమర్థవంతంగా అమలు చేసేలా చూడడం కోసం ప్రభుత్వం అవసరమైన సభ్యులతో కూడిన బోర్డును ఏర్పాటు చేయాలి.
- తక్కువ నమోదును పరిష్కరించడానికి బోర్డు సమగ్ర రిజిస్ట్రేషన్ డ్రైవ్‌ని అమలు చేయాలి, నమోదు ప్రయోజనం, వివిధ పథకాల కింద ప్రయోజనాలకు సంబంధించి వారి హక్కుల గురించి యాజమాన్యాలు, కార్మికులకు అవగాహన కల్పించడం కోసం కార్యక్రమాలను చేపట్టాలి.
- బీఓసీడబ్ల్యూ చట్ట నిబంధనల ప్రకారం సంస్థల సమర్థవంతమైన నమోదు కోసం భౌగోళిక సమాచార వ్యవస్థ (జీఐఎస్) మ్యాపింగ్/సాంకేతిక పరిజ్ఞాన వినియోగానికి ప్రభుత్వ శాఖ ప్రాధాన్యతను ఇవ్వాలి.

అధ్యాయం 3: సెస్సు అంచనా, వసూలు, జమ

బోర్డు వద్ద పట్టణ స్థానిక సంస్థలు (యూఎల్‌బీ)/చెల్లింపులు-ఖాతాల అధికారి (పీఏఓ) వారీగా రావలసిన సెస్సు, బకాయిల వివరాలు లేవు (**పేరా *3.1***). సెస్సు చట్టం నిబంధనల ప్రకారం, యూఎల్‌బీలు ప్రణాళికల ఆమోదం సమయంలో కార్మిక సెస్సుని వసూలు చేసి, చెల్లించాలి. నమూనాగా తనిఖీ చేసిన ఏడు యూఎల్‌బీలు, ఒక పట్టణాభివృద్ధి సంస్థ (యూడీఏ) 2017-18 నుండి 2021-22 మధ్య కాలంలో వసూలు చేసిన ₹164.25 కోట్లకు గానూ, ₹59.86 కోట్లను మాత్రమే బోర్డు ఖాతాలో జమ చేసాయి. మిగిలిన ₹104.39 కోట్ల (64 శాతం) మొత్తం యూఎల్‌బీలు/యూడీఏ వద్దే ఉండిపోయింది (**పేరా *3.2.1***). చట్టబద్ధమైన నిబంధనలకు విరుద్ధంగా, స్వీయ-మదింపులను అనుమతిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది (2010 ఆగస్టు). ఇంతేకాక, ఫిర్యాదుల వంటి విషయాలలో మినహా, ₹ఒక కోటి వరకు మదింపులకు ధ్రువీకరణను తప్పనిసరి చేయలేదు. శిక్షలు విధించే నిబంధనలు లేకపోవడం వల్ల, మదింపు అధికారులకు సంస్థల నుండి స్వీయ-మదింపులు అందలేదు (**పేరా *3.3.1***). మచ్చుకు తనిఖీ చేసిన జిల్లాలలో, 452 సంస్థలు ఎగవేసిన ₹410.99 కోట్ల సెస్సుకు సంబంధించి సాధారణ పరిపాలన శాఖ (జీఏడీ) నుండి నిధూహెచ్చరిక నివేదికలు (వీఏఎన్‌లు) ప్రభుత్వ శాఖకు అందాయి (2009-22). ఇందులో ప్రభుత్వ శాఖ ₹99.67 కోట్లను మాత్రమే రాబట్టుకుంది, ₹311.32 కోట్లు (76 శాతం) ఇంకా రాబట్టుకోవలసి ఉంది (**పేరా *3.3.2***).

సిఫార్సు

- సంబంధిత అధికారులందరి నుండి పొందిన డేటాను సరిగా ఏకీకృతం చేయడం ద్వారా రావలసిన, వసూలైన, బాకీ ఉన్న సెస్సు మొత్తాలను గుర్తించేందుకు బోర్డు కేంద్రీకృత డేటా బేస్‌ను ఏర్పాటు చేయాలి.

అధ్యాయం 4: భద్రత, ఆరోగ్య ప్రమాణాలు

తనిఖీ అధికారులు సమర్పించిన తనిఖీ నివేదిక నమూనాలో అగ్ని ప్రమాదాల నుండి రక్షణ, కంటి రక్షణ, మోటారు చుట్టూ వేసే కంచెకు సంబంధించి ఉన్న భద్రతా చర్యలను నిర్ధారించే నిబంధన మాత్రమే ఉన్నందున బీఓసీడబ్ల్యూ నిబంధనల ప్రకారం భద్రతా విధానం, అత్యవసర కార్యాచరణ ప్రణాళిక, భద్రతా కమిటీల ఏర్పాటు ఇంకా ప్రత్యేక వైద్య సేవలకు సంబంధించి అవసరమైన సమాచారాన్ని సంస్థలు అందించే విధంగా ప్రభుత్వ శాఖ చూసుకోలేదు.

సిఫార్సు

- బీఓసీడబ్ల్యూ చట్టంలోని నిబంధనల ప్రకారం నిర్మాణ ప్రదేశాలలో భద్రత, ఆరోగ్య సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చూసేందుకు ప్రభుత్వ శాఖ ఒక యంత్రాంగాన్ని రూపొందించాలి.

అధ్యాయం 5: ఆర్థిక నిర్వహణ

బోర్డు 2019-20, 2020-21 సంవత్సరాలకు సంబంధించి బడ్జెటును రూపొందించలేదు. సంక్షేమ పథకాలపై ఖర్చు చేయడం కోసం కేటాయించిన నిధులు, అంచనా రాబడులలో 26 శాతం (2017-18) నుంచి 53 శాతం (2021-22) మధ్య ఉన్నాయి (***పేరా 5.2***). బ్యాంకులతో సకాలంలో సమన్వయం చేయకపోవడం, పర్యవేక్షణ యంత్రాంగం లేకపోవడం వల్ల 2023 ఫిబ్రవరి నాటికి నిరాకరించిన చెక్కులు/డిమాండు డ్రాఫ్టులను వసూలు చేయని కారణంగా బోర్డు ₹51.47 కోట్ల ఆదాయాన్ని నష్టపోయింది (***పేరా 5.3***).సెస్సు నిధుల నుండి ప్రకటనల ఖర్చులు చేయకూడదని గౌరవ సుప్రీం కోర్టు (2015 ఆగస్టు), భారత ప్రభుత్వ ఆదేశాలు (2016 జూన్) ఉన్నప్పటికీ, 2017-18 నుండి 2018-19 మధ్య కాలంలో బోర్డు ప్రకటనలపై ₹32.43 కోట్లు వెచ్చించింది (***పేరా 5.4***). రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం (2020 ఏప్రిల్), బీఓసీ కార్మికులతో సహా కార్మికులకు కోవిడ్-19 సహాయ చర్యల కోసం బోర్డు ₹1004.82 కోట్ల మొత్తాన్ని అడ్వాన్సుగా చెల్లించింది. ఇందులో బీఓసీ కార్మికుల కోసం ₹258.04 కోట్లను (2021 మార్చి) మాత్రమే ఖర్చు చేయడమైంది (***పేరా 5.5***). రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన (2016 ఆగస్టు) సూచనల ప్రకారం, బోర్డు ₹40.07 కోట్లను రాష్ట్ర ప్రాయోజిత సామాజిక భద్రతా పథకానికి దారి మళ్లించింది. ఇందులో ₹15.50 కోట్లు వాపసు రాగా, 2023 మార్చి నాటికి ₹24.57 కోట్ల బకాయి ఉంది (***పేరా 5.6***). 2014 జూన్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన తరువాత, తెలంగాణ భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డుకి (టీబీఓసీడబ్ల్యూడబ్ల్యూబీ) ₹191.11 కోట్లు కేటాయించడం జరిగింది. ఆ మొత్తాన్ని టీబీఓసీడబ్ల్యూడబ్ల్యూబీకి చెందిన పీడీ ఖాతాలో డిపాజిటు చేసారు. 2019 మే నాటికి బోర్డు ₹71.72 కోట్ల మొత్తాన్ని తీసుకోగా, ఇంకా ₹119.39 కోట్ల మొత్తం మిగిలి ఉంది. ఈ మొత్తం 2024 జనవరి నాటికి బోర్డుకు విడుదల కాలేదు (***పేరా 5.8***). ఆంధ్రప్రదేశ్ భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు (ఏపీబీఓసీడబ్ల్యూబీ) నుండి టీబీఓసీడబ్ల్యూడబ్ల్యూబీకు ₹431.94 కోట్ల మొత్తం రావలసి ఉంది. అయితే, తొమ్మిదేళ్లు గడిచినప్పటికీ ఈ మొత్తాన్ని వసూలు చేయలేదు (2024 జనవరి) (***పేరా 5.9***). బీఓసీడబ్ల్యూ చట్టం నిబంధనలకు విరుద్ధంగా, బోర్డు 2018-22 మధ్యకాలంలో 27 మంది నమోదుకాని లబ్ధిదారులకు ₹ 18.95 లక్షల మొత్తాన్ని పంపిణీ చేసింది (***పేరా 5.10***).

సిఫార్సులు

- బడ్జెటును వాస్తవ ప్రాతిపదికన తయారుచేయడం కోసం నిర్దేశించిన సమయంలో వార్షిక పద్దులను ఖరారు చేసేలా బోర్డు చర్యలు తీసుకోవాలి.
- నిర్ణీత గడువులోపు చెక్కులు/డీడీల వసూలుకూ, నిరాకరించిన చెక్కుల విషయంలో తగిన చర్యలకూ సమర్థవంతమైన పర్యవేక్షణ యంత్రాంగం ఉండేలా బోర్డు తక్షణ చర్యలు చేపట్టాలి.

అధ్యాయం 6: సంక్షేమ పథకాలు

మొత్తం 1,38,908 క్లెయిములకుగానూ 83,736 క్లెయిములను పరిష్కరించారు, 10,125 క్లెయిములను తిరస్కరించారు. మిగిలిన 45,047 క్లెయిములు వివిధ స్థాయిలలో పెండింగ్‌లో ఉన్నాయి. అయితే, క్లెయిముల తిరస్కరణకు సంబంధించిన సమాచారం దరఖాస్తుదారులకు తెలియజేసిన విషయం రికార్డులలో లేదు (పేరాలు 6.2, 6.3). ధ్రువీకరణ ప్రక్రియలో వైఫల్యం వల్ల మచ్చుకు తనిఖీ చేసిన జిల్లాల్లో 15 మంది లబ్ధిదారులకు ₹16.54 లక్షలు తప్పుగా పంపిణీ చేసారు. అవసరమైన విచారణ నివేదికలను పొందకుండానే లేదా దరఖాస్తు తేదీకి ముందు జారీ చేసిన నివేదికల వల్ల ఇది జరిగింది (*పేరా 6.4*). బోర్డు తన సమావేశాలలో, జీవితకాల వైకల్య పెన్షను, కార్మికుల పిల్లలకు ప్రొఫెసర్ జయశంకర్ విద్యా ఆర్థిక సహాయం, నమోదైన బీఓసీ కార్మికుల కోసం సమగ్ర ఆరోగ్య పథకం వంటి కొత్త సంక్షేమ పథకాలను ఆమోదించింది. అయితే కొత్త పథకాలేవీ అమలు చేయలేదు (*పేరా 6.7*).

సిఫార్సులు

- జారీ చేసిన గుర్తింపు కార్డులకు సంబంధించి ఒక డేటాబేసును బోర్డు ఏర్పాటు చేసి, విశిష్ట గుర్తింపు సంఖ్యతో అనుసంధానించడం ద్వారా నకిలీ క్లెయిములను నివారించాలి.
- నిర్ణీత వ్యవధిలోపు క్లెయిములను పరిష్కరించేందుకు బోర్డు సరైన యంత్రాంగాన్ని కలిగి ఉండాలి. లబ్ధిదారులకు వారి క్లెయిములను తిరస్కరించడానికి గల కారణాలను కూడా తెలియజేయాలి.

అధ్యాయం 7: పర్యవేక్షణ యంత్రాంగం, అంతర్గత నియంత్రణలు

2014 జూన్‌లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత, 2023 మే నాటికి అంటే, తొమ్మిది సంవత్సరాలు గడిచినా రాష్ట్ర సలహా సంఘం (ఎస్ఏసీ) ఏర్పాటు కాలేదు (*పేరా 7.1.1*). మచ్చుకు తనిఖీ చేసిన జిల్లాలకు గానూ మూడు జిల్లాల్లో మాత్రమే (కరీంనగర్, ఖమ్మం, రంగారెడ్డి) జిల్లా స్థాయిలో సమన్వయ సంఘాలను ఏర్పాటు చేశారు. హైదరాబాదు, హన్మకొండ జిల్లాల్లో సంఘాలు ఏర్పాటు చేయలేదు (*పేరా 7.1.2*). బీఓసీడబ్ల్యూడబ్ల్యూ నిబంధనలలో అనుకున్న విధంగా ప్రభుత్వ శాఖ సంస్థల తనిఖీలు నిర్వహించలేదు. 2017-22 మధ్యకాలంలో తనిఖీల కోసం కేటాయించిన 14,530 సంస్థలకు గానూ కేవలం 432 (మూడు శాతం) సంస్థల తనిఖీలు మాత్రమే జరిగాయి (*పేరా 7.2*). బోర్డులో క్రియాశీల ఫిర్యాదుల పరిష్కార, పర్యవేక్షణ యంత్రాంగం లేకపోవడం వల్ల లబ్ధిదారులు తమ సమస్యలను తెలియజేయడానికి, వారి ఫిర్యాదుల పరిష్కారాన్ని కోరడానికి ముఖ్యమైన మార్గాన్ని కోల్పోయారు (*పేరా 7.3*).

సిఫార్సులు

- భవన, ఇతర నిర్మాణ కార్మికుల చట్టం అమలుకు సంబంధించిన విషయాలపై రాష్ట్ర ప్రభుత్వానికి సలహాలు ఇవ్వడం కోసం రాష్ట్ర సలహా సంఘాన్ని (ఎస్ఏసీ) ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.
- నిబంధనల ప్రకారం సంస్థల నమోదు, సెస్సు మొత్తాల వసూలు, భవన, ఇతర నిర్మాణ కార్మికుల భద్రత, సంక్షేమ చర్యలను పర్యవేక్షించం కోసం సంస్థలకు సంబంధించి అవసరమైన తనిఖీలు చేపట్టేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.
- సమగ్ర ఫిర్యాదుల పరిష్కార యంత్రాంగాన్ని ఏర్పాటు చేయడం ద్వారా ప్రయోజనాలను సజావుగా అందజేయడానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలి.

అధ్యాయం 8: లబ్ధిదారుల సర్వే, ఉమ్మడి ప్రత్యక్ష తనిఖీ

కార్మిక శాఖ నిర్వహించిన అవగాహన కార్యక్రమాల గురించి లబ్ధిదారులకు తెలియదనీ లేదా అవగాహన కార్యక్రమాలకు హాజరు కావాలని తెలియజేయలేదనీ, మచ్చుకు తనిఖీ చేసిన జిల్లాలలోని ఎంపిక చేసిన కార్యాలయాలలో 441 మంది లబ్ధిదారులతో 2023 మే/జూన్‌లో ఆడిట్ నిర్వహించిన టెలీ సర్వేలో వెల్లడైంది. నమోదుకాని సంస్థల పని ప్రదేశాలలో, కొనసాగుతున్న పనుల్లో పనిచేస్తున్న 154 మంది కార్మికులలో ఏ ఒక్కరూ చట్టం కింద లబ్ధిదారుగా నమోదు కాలేదని ఉమ్మడి ప్రత్యక్ష తనిఖీ సమయంలో ఆడిట్ నిర్వహించిన సర్వేలో గమనించడమైంది (*పేరా 8.2.2*).

సిఫార్సులు

- నమోదు ప్రక్రియ గురించి, తాము అమలు చేసిన పథకాల ప్రయోజనాల గురించి లబ్ధిదారులకు తెలియజేయడం కోసం ప్రభుత్వ శాఖ అవగాహనా కార్యక్రమాలను నిర్వహించాలి.
- భవన, ఇతర నిర్మాణ కార్మికుల చట్టం కింద అర్హులైన కార్మికులందరినీ గుర్తించి నమోదు చేసేందుకు ప్రభుత్వ శాఖ నిర్ణీతకాల వ్యవధుల్లో సర్వేను కూడా నిర్వహించాలి.

అధ్యాయం 1

పరిచయం

పేజీలు 1-6

అధ్యాయం 1

పరిచయం

భారత ప్రభుత్వం 1996 ఆగస్టులో భవన, ఇతర నిర్మాణ కార్మికుల (ఉపాధి, సేవా నిబంధనల నియంత్రణ) చట్టం, 1996 (బీఓసీడబ్ల్యూ చట్టం); ఇంకా, భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ సెస్సు చట్టం, 1996 (సెస్సు చట్టం) - అనే చట్టాలను చేసింది. కార్మిక సెస్సు (సెస్సు) విధించి, వసూలు చేయడం ద్వారా, నిర్మాణ కార్మికులకు భద్రత, ఆరోగ్యం కల్పించి వారి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాలనే లక్ష్యంతో భారత ప్రభుత్వం ఈ చట్టాలను చేసింది. భవన, ఇతర నిర్మాణ కార్మికుల (ఉపాధి, సేవా నిబంధనల నియంత్రణ) కేంద్ర నియమాలు, 1998 (నియమాలు) మరియు భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ సెస్సు నియమాలు, 1998లను (సెస్సు నియమాలు) కూడా భారత ప్రభుత్వం రూపొందించింది (1998 నవంబరు). చట్టం కింద ఉన్న అధికారాలను వినియోగించుకుని ప్రతి రాష్ట్ర ప్రభుత్వం ఒక భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి, దాని నిబంధనలను రూపొందించాలని ఈ చట్టం నిర్దేశించింది.

పైన పేర్కొన్న కేంద్ర చట్టం ఆధారంగా, ఆంధ్రప్రదేశ్ భవన, ఇతర నిర్మాణ కార్మికుల (ఉపాధి, సేవా నిబంధనల నియంత్రణ) నియమాలు, 1999 ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూపొందించింది. ఆంధ్రప్రదేశ్ భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు (బోర్డు)ను ఏర్పాటు చేసి (2007 ఏప్రిల్), చట్టం, నియమాల అమలుకు సంబంధించి సూచనలను కూడా అప్పటి ప్రభుత్వం జారీ చేసింది (2009 డిసెంబరు). తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత (2014 జూన్), తెలంగాణ భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును (టీబీఓసీడబ్ల్యూడబ్ల్యూబీ) ఏర్పాటు చేయడం జరిగింది (2014 సెప్టెంబరు). పూర్వపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రూపొందించిన నిబంధనలను తెలంగాణ ప్రభుత్వం స్వీకరించింది (2015 డిసెంబరు).

సెస్సు చట్టం నిబంధనల ప్రకారం, ఒక ప్రభుత్వ లేదా ప్రభుత్వ రంగ సంస్థ భవనం లేదా ఇతర నిర్మాణ పనులకు సంబంధించి నిర్మాణ వ్యయంలో (భూమి వ్యయం మినహాయించి) రెండు శాతానికి మించకుండా, ఒక శాతానికి తక్కువ కాకుండా కార్మిక శాఖ సెస్సు విధించి వసూలు చేస్తుంది. ఇతర భవనాలకు సంబంధించి, అట్టి భవనం లేదా ఇతర నిర్మాణ పనులకు స్థానిక సంస్థ ఆమోదం తప్పనిసరి అయిన చోట, స్థానిక సంస్థ ద్వారా ముందస్తు సెస్సు వసూలు చేసి బోర్డుకు జమ చేయాలి. బోర్డు అందుకున్న సెస్సుని వివిధ పథకాల ద్వారా నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం ఖర్చు చేయాల్సి ఉంటుంది.

1.1 సంస్థాగత నిర్మాణం

కార్మిక, ఉపాధి, శిక్షణ మరియు కర్మాగారాల శాఖ (ఎల్ఈటీఎఫ్) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఈ శాఖకి అధిపతిగా ఉంటారు. కార్మికశాఖ సంయుక్త కమీషనర్లు (జేసీఎల్), కార్మిక శాఖ ఉప కమీషనర్లు (డీసీఎల్), కార్మికశాఖ సహాయక కమీషనర్లు (ఏసీఎల్), సహాయక కార్మికశాఖ అధికారులు (ఏఎల్ఓ), ఇతర మంత్రివర్గ సిబ్బంది సహాయంతో కార్మికశాఖ కమీషనరు (సీఓఎల్) ఈ శాఖ విధులను నిర్వహిస్తారు. కార్యదర్శి మరియు ముఖ్య కార్యనిర్వాహణ అధికారి (సీఈఓ) భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డుకు అధిపతిగా ఉంటారు.

సెస్సు చట్టం నిబంధనల ప్రకారం, కార్మిక సెస్సు వసూలు చేయడానికి సంస్థల నమోదు కోసం రాష్ట్ర ప్రభుత్వం కార్మిక శాఖ అధికారులను రిజిస్ట్రేషన్ అధికారులుగా, మదింపు అధికారులుగా నియమించింది. బీఓసీడబ్ల్యూ చట్టం అమలు కోసం బోర్డుకు ప్రత్యేక అధికారులు లేరు. కార్మిక శాఖ అధికారులు బోర్డు విధులను నిర్వర్తిస్తారు.

బోర్డులో ఒక చైర్ పర్సన్, కేంద్ర ప్రభుత్వం నామినేట్ చేసిన ఒక వ్యక్తి, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నియమితులైన పదిహేను మందికి మించని ఇతర సభ్యులు ఉంటారు. బీఓసీడబ్ల్యూ చట్టంలోని సెక్షన్ 19 ప్రకారం, ఈ చట్టం కింద తన విధులను సమర్థవంతంగా నిర్వర్తించడానికి బోర్డు ఒక కార్యదర్శిని, ఉద్యోగులను నియమిస్తుంది.

చార్టు-1.1లో సంస్థాగత నిర్మాణాన్ని చూపించడం జరిగింది.

చార్టు-1.1: కార్మిక శాఖ మరియు బీఓసీడబ్ల్యూ బోర్డు సంస్థాగత నిర్మాణం



మూలం: కార్మికశాఖ అందించిన సమాచారం

1.2 కార్మికసెస్సు పరిపాలన, నిర్వహణ కోసం విధివిధానాలు

రాష్ట్రంలో కార్మిక సెస్సు పరిపాలన, నిర్వహణ కోసం విధివిధానాలను మూడు అంచెలుగా అనగా, కేంద్ర, రాష్ట్ర, జిల్లాలుగా విభజించడం జరిగింది. కీలక పాత్రలు పోషించే ఇతర వాటాదారులలో స్థానిక సంస్థలు, సంస్థలు, అభివృద్ధి సంస్థలు, చెల్లింపులు, ఖాతాల అధికారులు (పీఏఓ) మొదలైనవి ఉన్నాయి. బీఓసీడబ్ల్యూ చట్టం, సెస్సు చట్టం అమలుకు సంబంధించిన వాటాదారుల పాత్రలు, బాధ్యతలను **పట్టిక** -1.1లో ఇవ్వడమైంది.

పట్టిక -1.1: బీఓసీడబ్ల్యూ చట్టం అమలులో వాటాదారుల పాత్రలు, బాధ్యతల వివరణ

వాటాదారు	పాత్రలు, బాధ్యతలు
కేంద్ర ప్రభుత్వం	రాష్ట్ర బోర్డుకు సభ్యుడిని నామినేట్ చేస్తుంది.
రాష్ట్ర ప్రభుత్వం	బోర్డుకు చైర్మన్, సభ్యులను నియమిస్తుంది, బోర్డు రూపొందించిన విధానాన్ని ఆమోదిస్తుంది, చట్టం అమలును పర్యవేక్షిస్తుంది.
కార్మిక శాఖ	సంస్థల నమోదు, సంస్థల తనిఖీ, సెస్సు మదింపు, వసూలు కోసం బాధ్యత వహిస్తుంది.
భవన, ఇతర నిర్మాణ కార్మికుల బోర్డు	కార్యదర్శి నియామకం, నిధుల నిర్వహణ మరియు పెట్టుబడి, కార్మికులను లబ్ధిదారులుగా నమోదు చేయడం, గుర్తింపు కార్డుల జారీ, పథకాల రూపకల్పన, లబ్ధిదారులకు ప్రయోజనాలను అంతిమంగా పంపిణీ చేయడానికి బాధ్యత వహిస్తుంది.
స్థానిక సంస్థలు, పట్టణాభివృద్ధి సంస్థలు	భవన ప్రణాళికల ఆమోదం సమయంలో ముందస్తు సెస్సుని వసూలు చేయడం, పనుల బిల్లు చెల్లింపుల నుండి సెస్సుని మినహాయించి; వసూలు చేసిన సెస్సు మొత్తాన్ని బోర్డుకు బదిలీ చేయడానికి బాధ్యత వహిస్తాయి.
చెల్లింపులు, ఖాతాల అధికారి (పనులు)	గుత్తేదారులకు అంతిమ చెల్లింపులు చేయడానికి ముందు మూలం వద్ద ప్రభుత్వ పనుల బిల్లుల నుండి సెస్సుని మినహాయించి, బోర్డుకు జమ చేయడానికి బాధ్యత వహిస్తారు.

మూలం: బీఓసీడబ్ల్యూ చట్టం (ఆర్-సీ) 1996, బీఓసీడబ్ల్యూడబ్ల్యూ సెస్సు చట్టం, 1996 మరియు ప్రభుత్వ ఉత్తర్వులు (2009 డిసెంబరు)

1.3 ప్రయోజనాలను క్లెయిము చేసే విధానం

చార్టు-1.2లో ప్రయోజనాలను క్లెయిము చేసే విధానాన్ని చూపడమైంది

చార్టు -1.2: క్లెయిముల ప్రక్రియ



మూలం: బోర్డు జారీ చేసిన (2019 జూలై) సర్కులర్ సూచనలు

1.4 ఆడిట్ విధివిధానాలు

1.4.1 ఆడిట్ లక్ష్యాలు

కింది అంశాలను అంచనా వేసే లక్ష్యంతో ఆడిట్ సమీక్షను నిర్వహించడం జరిగింది:

- సంస్థలు, లబ్ధిదారుల నమోదు కోసం ప్రభావవంతమైన వ్యవస్థ ఉందా,
- సెస్సు మదింపు, వసూలు, వసూలు చేసిన సెస్సుని నిధికి బదిలీ చేయడం సమర్థవంతంగా ఉందా,
- ఆరోగ్య, భద్రత ప్రమాణాలను ప్రభుత్వం నిర్దేశించిందా, యజమానులు ఆ ప్రమాణాలను పాటించడాన్ని నిర్ధారించుకొందా,
- కార్మిక సెస్సు ఎగవేతను, యజమానుల ద్వారా ఆరోగ్య, భద్రత ప్రమాణాల పాటింపును తెలుసుకోడానికి, పారదర్శకమైన, ప్రభావవంతమైన తనిఖీ వ్యవస్థను ప్రభుత్వం అమలు చేసిందా,
- సంక్షేమ పథకాల అమలు కోసం బోర్డు ద్వారా సెస్సు పరిపాలన, వినియోగం సమర్థవంతంగాను, ప్రభావవంతంగాను మరియు రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన చట్టాలు, నియమాలకు అనుగుణంగా ఉందా

1.4.2 ఆడిట్ ప్రామాణికంగా తీసుకున్న అంశాలు

ఆడిట్ సమీక్ష కోసం ప్రమాణాలను ఈ కింది వనరుల నుండి తీసుకోవడం జరిగింది:

- ✓ భవన, ఇతర నిర్మాణ కార్మికుల (ఉపాధి, సేవా నిబంధనల నియంత్రణ) చట్టం, 1996
- ✓ రాష్ట్ర భవన, ఇతర నిర్మాణ కార్మికుల (ఉపాధి, సేవా నిబంధనల నియంత్రణ) నియమాలు, 1999
- ✓ భవన, ఇతర నిర్మాణ కార్మికుల సెస్సు చట్టం, 1996 మరియు సెస్సు నియమాలు, 1998
- ✓ రాష్ట్ర ఆర్థిక నియమావళి
- ✓ బోర్డు అమలు చేసిన వివిధ పథకాల మార్గదర్శకాలు.
- ✓ ఎప్పటికప్పుడు బోర్డు ఆమోదించిన తీర్మానాలు
- ✓ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన తనిఖీ విధానం

1.4.3 ఆడిట్ పరిధి, విధానం

2017 ఏప్రిల్ నుండి 2022 మార్చి వరకు గల కాలానికి భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమంపై ఆడిట్ సమీక్షను 2023 ఏప్రిల్ నుండి 2023 జూన్ వరకు నిర్వహించడం జరిగింది. ఆడిట్ నిర్వహణకు అనుసరించిన విధానంలో రికార్డుల పరిశీలన, అవసరమైన చోట ఉమ్మడి ప్రత్యక్ష తనిఖీ, లబ్ధిదారుల సర్వే ఉన్నాయి. కార్మిక, ఉపాధి శిక్షణ మరియు కర్మాగారాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి మరియు బోర్డు కార్యదర్శి - సీఈఓ, పనులు - ఖాతాల డైరెక్టరుతో 2023 జనవరి 17న ఒక సమీక్షారంభ సమావేశం జరిగింది. ఇందులో ఆడిట్ లక్ష్యాలు, ఆడిట్ ప్రామాణికంగా తీసుకున్న అంశాలు, ఆడిట్ పరిధి, విధానం, ఆడిట్ నిర్వహణాకాలం వంటి అంశాలను వివరించడం జరిగింది.

(i) తెలంగాణ భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు (టీబీఓసీడబ్ల్యూడబ్ల్యూ) (ii) కార్మిక శాఖ కార్యాలయాలు, (iii) హైదరాబాదు మహానగర అభివృద్ధి సంస్థ (హెచ్ఎమ్డీఏ)తో పాటు పట్టణ స్థానిక సంస్థలు (యూఎల్బీలు), (iv) పనులు-ప్రాజెక్టులకు సంబంధించిన చెల్లింపులు-ఖాతాల కార్యాలయాల్లో ఆడిట్

నిర్వహించడమైంది. అత్యధిక రాష్ట్ర స్థూల గృహోత్పత్తి (జీఎస్‌డీపీ) ప్రాతిపదికగా తీసుకుని రాష్ట్రంలోని 33 జిల్లాల నుండి ఐదు[1] జిల్లాలను ఆడిట్‌లో ఎంపిక చేయడమైంది. ప్రతి జిల్లాలో కార్మిక శాఖ నుండి రెండు కార్యాలయాలు, రెండు యూఎల్‌బీలు[2], పీఏఓ కార్యాలయాన్ని రికార్డుల మచ్చుకు తనిఖీ కోసం **పట్టిక-1.2** లో చూపిన విధంగా ఎంపిక చేయడం జరిగింది.

పట్టిక-1.2: నమూనా కార్యలయాల జాబితా

జిల్లా	ఆడిట్ చేసిన యూనిట్	యూఎల్‌బీలు	పీఏఓ (డబ్ల్యూ అండ్ పీ)
హైదరాబాదు	కార్మిక శాఖ సంయుక్త కమీషనరు, హైదరాబాదు	హైదరాబాదు మహానగర పాలక సంస్థ	పీఏఓ హైదరాబాదు
	కార్మిక శాఖ ఉప కమీషనరు-II, హైదరాబాదు	హైదరాబాదు మహానగర అభివృద్ధి సంస్థ	
కరీంనగర్	కార్మిక శాఖ ఉప కమీషనరు, కరీంనగర్	కరీంనగర్ నగర పాలక సంస్థ	పీఏఓ కరీంనగర్
	కార్మిక శాఖ సహాయక కమీషనరు, కరీంనగర్	చొప్పదండి పురపాలిక	
ఖమ్మం	కార్మిక శాఖ ఉప కమీషనరు, ఖమ్మం	ఖమ్మం నగర పాలక సంస్థ	పీఏఓ ఖమ్మం
	కార్మిక శాఖ సహాయక కమీషనరు, ఖమ్మం	వైరా పురపాలిక	
రంగారెడ్డి	కార్మిక శాఖ సంయుక్త కమీషనరు, రంగారెడ్డి	బండ్లగూడ జాగీరు నగర పాలక సంస్థ	పీఏఓ రంగారెడ్డి
	కార్మిక శాఖ ఉప కమీషనరు, రంగారెడ్డి	తుర్కయాంజల్ పురపాలిక	
హన్మకొండ	కార్మిక శాఖ సంయుక్త కమీషనరు, వరంగల్	వరంగల్ మహానగర పాలక సంస్థ	పీఏఓ హన్మకొండ
	కార్మిక శాఖ ఉప కమీషనరు, హన్మకొండ	పరకాల పురపాలిక	

ఉమ్మడి ప్రత్యక్ష తనిఖీ కోసం, ప్రతి జిల్లా నుండి ఎనిమిది సంస్థలను[3] ఎంపిక చేయడమైంది. లబ్ధిదారుల సర్వే కోసం, ఐదు నమూనా జిల్లాలలో 441[4] మంది లబ్ధిదారులను ఎంపిక[5] చేసి, ఆ లబ్ధిదారులతో టెలి-సర్వే నిర్వహించడం జరిగింది. అంతేకాకుండా, కార్మికుల నమోదు, కార్మికులకు అందించిన సంక్షేమ చర్యల వివరాలను నిర్ధారించడానికి ఎంపిక చేసిన నమోదుకాని సంస్థల పని ప్రదేశాలలో ఉమ్మడి ప్రత్యక్ష తనిఖీ సమయంలో 154[6] మంది కార్మికులను కూడా సర్వే చేయడం జరిగింది.

[1] హైదరాబాదు, కరీంనగర్, ఖమ్మం, రంగారెడ్డి, హన్మకొండ (పూర్వపు వరంగల్ పట్టణ)

[2] నాలుగు జిల్లాలలో ఒక నగరపాలక సంస్థ, ఒక పురపాలిక; హైదరాబాదులో ఒక నగరపాలక సంస్థ, ఒక పట్టణాభివృద్ధి సంస్థ

[3] అందుబాటులో ఉన్న పురపాలికల భవన ప్రణాళికల అనుమతుల డేటా నుండి వర్గీకృత యాదృచ్ఛిక నమూనా పద్ధతిలో నాలుగు నమోదైన సంస్థలను, యాదృచ్ఛిక నమూనా పద్ధతిలో నాలుగు నమోదుకాని సంస్థలను ఎంపిక చేయడం జరిగింది

[4] హైదరాబాదు (90); కరీంనగర్ (90); ఖమ్మం (90); రంగారెడ్డి (80), హన్మకొండ (91)

[5] సంక్షేమ పథకాలను సంబంధించి వర్గీకృత నమూనా పద్ధతి ద్వారా @ ప్రతి సంక్షేమ పథకం కోసం గరిష్ఠంగా 15 దరఖాస్తులు

[6] హైదరాబాదు (07), కరీంనగర్ (41), ఖమ్మం (17), రంగారెడ్డి (21), హన్మకొండ (68)

1.5 ధన్యవాదాలు - ఇబ్బందులు

ఆడిట్ సమీక్ష నిర్వహణలో కార్మిక శాఖ, బోర్డు, మచ్చుకు తనిఖీ చేసిన యూఎల్‌బీలు/యూడీఏ, పీఏఓలు (పనులు మరియు ప్రాజెక్టులు) అందించిన సహాయ, సహకారాలకు ఆడి ధన్యవాదాలు తెలుపుతుంది.

అయితే, ఖమ్మం, కరీంనగర్, బండ్లగూడ జాగీరు నగర పాలక సంస్థలు; తుర్కయాంజల్, వైరా, చొప్పదండి పురపాలికలు డీపీఎమ్ఎస్[7]లో నిర్వహించిన భవన నిర్మాణ ప్రణాళికల తాలూకు అనుమతుల డేటాకు సంబంధించి, ఆడిటుకు అందజేయవలసిన మేరకు సహకారం అందలేదు.

[7] అభివృద్ధి అనుమతుల నిర్వహణ వ్యవస్థ

అధ్యాయం 2

ప్రణాళిక

అధ్యాయం 2

ప్రణాళిక

సమర్థవంతమైన ప్రణాళిక అనేది ఏదైనా పథకం లేదా కార్యక్రమం విజయవంతం కావడానికి పునాదిగా పనిచేస్తుంది. ప్రభుత్వంలోని వివిధ స్థాయిల మధ్య సహకారం, వాటాదారులు, లబ్ధిదారుల భాగస్వామ్యం, పథకాలు, కార్యక్రమాల విజయానికి కీలకం. అంతిమంగా, ఉద్దేశించిన లక్ష్యాలను సాకారం చేయడానికి, సేవలు అందుకునే ప్రజల జీవితాలను మెరుగుపరచడానికి సరైన ప్రణాళిక, సమగ్ర విధానం దోహదం చేస్తాయి.

2.1 బోర్డు ఏర్పాటు, దాని కార్యకలాపాలు

బీఓసీడబ్ల్యూ చట్టంలోని సెక్షన్ 18, సెస్సు నియమావళిలోని నియమం 33 (సి) ప్రకారం, ప్రతి రాష్ట్ర ప్రభుత్వం ఒక చైర్ పర్సన్; కేంద్ర ప్రభుత్వం నామినేట్ చేసిన ఒక వ్యక్తి; రాష్ట్ర ప్రభుత్వానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఇద్దరు[8] వ్యక్తులు; కార్మికులు, యజమానులకి ఇద్దరు చొప్పున ప్రాతినిధ్యం వహిస్తున్న సభ్యులతో కూడిన బోర్డును ఏర్పాటు చేయాలి. బోర్డులో కనీసం ఒక మహిళ సభ్యురాలిగా ఉండాలి. అందువల్ల, చైర్ పర్సన్‌తో సహా కనీసం ఎనిమిది మంది సభ్యులు ఉండాలి. బోర్డు పదవీకాలం మూడు సంవత్సరాలు ఉంటుంది. టీ ఓసీడబ్ల్యూడబ్ల్యూ సెస్సు నియమాలు, 1998లోని నియమం 33-సి (3) ప్రకారం, బోర్డు కనీసం ప్రతి మూడు నెలలకు ఒకసారి సమావేశమవుతుంది.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత, కార్మిక మంత్రి ఎక్స్-అఫిషియో ఛైర్మన్‌గా, కార్మిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి/ముఖ్య కార్యదర్శి ఎక్స్-అఫిషియో సభ్యుడిగా, కార్మిక శాఖ కమీషనరు సభ్య కన్వీనరుగా 2014 సెప్టెంబరులో ఒక ప్రత్యేక బోర్డును ఏర్పాటు చేసారు. తరువాత 2015 మార్చిలో, కార్మికులు, యజమానుల సమూహానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఇద్దరు సభ్యులను నామినేట్ చేసారు. 2019 మార్చిలో భారత ప్రభుత్వానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఒక సభ్యుడిని నామినేట్ చేసారు.

నియమం 33 ప్రకారం, అందుకున్న సెస్సు పద్దులు తయారుచేయడం, సంక్షేమ పథకాలను రూపొందించడం, బడ్జెట్ అంచనాల తయారు చేయడం, ఈ నిధుల ద్వారా సంక్షేమ పథకాలను అమలు చేయడం, వార్షిక పద్దులను సిద్ధం చేయడానికి బోర్డు బాధ్యత వహిస్తుంది.

రికార్డుల పరిశీలనలో కింది అంశాలు వెల్లడయ్యాయి:

- 2017 అక్టోబరులో బోర్డు పదవీకాలం ముగిసిన తరువాత, 2018 మార్చిలో కార్మికశాఖ కమీషనరు చేసిన అభ్యర్థన ఆధారంగా, బోర్డు పదవీకాలాన్ని 2018 అక్టోబరు 31 వరకు పొడిగించగా, ఆ తేదీన గడువు ముగిసింది. ఆ తరువాత 2020 మార్చి 30 వరకు బోర్డు ఉనికిలో లేదు.
- రాష్ట్ర ప్రభుత్వం 2020 మార్చి 31న బోర్డుని ఏర్పాటు చేసింది. ఎల్ఈటీఎఫ్ శాఖ ప్రభుత్వ కార్యదర్శి ఎక్స్-అఫిషియో సభ్యుడిగా; కార్మికశాఖ కమీషనరు సభ్య కన్వీనరుగా; భారత ప్రభుత్వ కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ సంక్షేమ కమీషనరు, కార్మిక సంక్షేమ సంస్థ, హైదరాబాదు, భారత ప్రభుత్వం నుండి సభ్యుడిగా ఉన్నారు.

[8] 1. ప్రభుత్వ కార్యదర్శి, కార్మిక శాఖ ఎక్స్-అఫిషియో సభ్యుడు; 2. సభ్య కన్వీనరుగా కార్మిక శాఖ కమీషనరు

అందువల్ల, చైర్మన్‌తో సహా కనీసం ఎనిమిది మంది సభ్యులతో పనిచేయాలన్న నిబంధనకి విరుద్ధంగా ఇది కేవలం ముగ్గురు సభ్యులతో మాత్రమే పనిచేస్తోంది.

- 2018 సెప్టెంబరు వరకు కార్మిక శాఖ మంత్రి ఎక్స్-అఫిషియో చైర్మన్‌గా వ్యవహరించారు. ఆ తరువాత 2023 మార్చి నాటికి బోర్డుకు చైర్మన్‌ని నియమించలేదు. అంతేకాక, 2018 అక్టోబరు తరువాత యజమాన్యాలు, ఉద్యోగుల సంస్థలకు నుండి సభ్యులను నియమించలేదని కూడా గమనించడమైంది.

చైర్ పర్సన్, ఇతర సభ్యుల నియామకం చట్టంలోని సెక్షన్ 18 (1) ప్రకారం ప్రభుత్వం వద్ద పెండింగులో ఉందని, కార్మిక శాఖ ఇన్‌ఛార్జీ కార్యదర్శి చైర్ పర్సన్‌గా వ్యవహరిస్తున్నారని, బోర్డును ఏర్పాటు చేయకపోవడం వల్ల సెస్సు వసూలు, బడ్జెటు తయారీ, కొత్త పథకాలు ప్రవేశపెట్టడంపై ప్రభావం చూపలేదని బోర్డు తెలిపింది.

2018 జనవరి నుండి సెస్సు వసూలు చేయకపోవడం, అనుకున్న కొత్త పథకాలలో దేనినీ ప్రవేశపెట్టకపోవడం వంటి కేసులను ఆడిట్ గమనించినందున సమాధానం ఆమోదయోగ్యంగా లేదు. అవసరమైన సంఖ్యలో సభ్యులతో కూడిన బోర్డును ఏర్పాటు చేయకపోవడం కూడా చట్టం, నియమాలలోని నిబంధనలకు విరుద్ధంగా ఉంది.

టీబీఓసీడబ్ల్యూడబ్ల్యూసెస్సు నియమాలలోని నిబంధన 33 కి విరుద్ధంగా, 2017-18 నుండి 2021-22 వరకు ఐదేళ్ల కాలంలో బోర్డు నిర్వహించాల్సిన 20 సమావేశాలకు గానూ కేవలం ఎనిమిది సమావేశాలను మాత్రమే నిర్వహించింది. నిర్వహించిన బోర్డు సమావేశాల వివరాలను **చార్టు-2.1** లో చూపడమైంది:

చార్టు-2.1: నిర్వహించాల్సిన, నిర్వహించిన బోర్డు సమావేశాలు, వాటి కొరత



మూలం: బోర్డు అందించిన సమాచారం

అనేక కార్యకలాపాల వల్ల, బోర్డు అవసరానికి అనుగుణంగా సమావేశమైందని, అవసరమైన సంఖ్యలో సమావేశాలు నిర్వహించకపోయినప్పటికీ, సేవల అందజేతలో లోపం లేదని 2024 జనవరిలో బోర్డు తెలిపింది. బోర్డు సమావేశాలలో తీసుకున్న నిర్ణయాలను సక్రమంగా అనుసరించనందున కొత్త పథకాలను అమలు చేయలేకపోవడంతో ఈ సమాధానం ఆమోదయోగ్యంగా లేదు.

- చట్టంలోని సెక్షన్ 27లోని నిబంధనల ప్రకారం, ప్రతి సంవత్సరం బోర్డు వార్షిక పద్దులను సిద్ధం చేసి, ప్రభుత్వానికి సమర్పించాల్సి ఉంటుంది. అయితే, బోర్డు 2018-19 వరకు మాత్రమే వార్షిక పద్దులను తయారు చేసింది, ఆ తరువాత పద్దులను తయారు చేయలేదు. ఫలితంగా, మూడు సంవత్సరాల (2019-22) వార్షిక పద్దుల తయారీ పెండింగులో ఉంది (2024 జనవరి నాటికి).

ఈ విషయాన్ని బోర్డు దృష్టికి తీసుకువచ్చినప్పుడు, రాష్ట్ర విభజన, సిబ్బంది బదిలీ, చార్టర్డ్ అకౌంటెంట్ మార్పు, రికార్డుల క్రమబద్ధీకరణ కారణంగా వార్షిక పద్దుల తయారీ ఆలస్యమైందని 2024 జనవరిలో తెలిపారు. ఖాతాలను ఖరారు చేసే పని పురోగతిలో ఉందని కూడా తెలిపారు.

వార్షిక పద్దులను సిద్ధం చేయకపోవడం, రాష్ట్ర ప్రభుత్వానికి పంపకపోవడం, రాష్ట్ర శాసనసభకు సమర్పించకపోవడం వల్ల బోర్డు వ్యవహారాలపై శాసనసభ పర్యవేక్షణ లేకుండాపోయింది.

2.2 సంస్థల నమోదు

2.2.1 రాష్ట్రంలో సంస్థల నమోదు

బీఓసీడబ్ల్యూ చట్టంలోని సెక్షన్ 7, నియమం 24లోని నిబంధనల ప్రకారం, నిర్మాణ పని చేపట్టే ప్రతి యజమాని, పని ప్రారంభమైన 60 రోజులలోపు సంస్థ నమోదు కోసం రిజిస్ట్రేషన్ అధికారికి ఒక దరఖాస్తును సమర్పించడం తప్పనిసరి. ఆర్ఓ దరఖాస్తు అందుకున్న తేదీ నుండి 15 రోజులలోపు నమోదు ధ్రువపత్రాన్ని జారీ చేయాలి. నమోదు ప్రక్రియ కోసం 2015 డిసెంబరులో ప్రభుత్వం సింగిల్ విండో వ్యవస్థను ప్రవేశపెట్టింది.

2009 డిసెంబరులో జారీచేసిన ప్రభుత్వ ఆదేశాల ప్రకారం, జిల్లా సమన్వయ కమిటీ సభ్య-కన్వీనరుగా, కార్మికశాఖ ఉప కమీషనరు (డీసీఎల్) తదుపరి నెల 10వ తేదీలోగా నెలవారీ పురోగతి నివేదికను సమర్పించాలి. సెస్సు వసూలు చేసే విభాగాలు/స్థానిక సంస్థలు/అధికారులు బోర్డుకు తదుపరి సంవత్సరంలో మే 15వ తేదీకల్లా, ఆమోదించిన ప్రణాళికలు, వసూలు చేసిన సెస్సు మొత్తం, ప్రభుత్వ ప్రాజెక్టులు/ప్రైవేటు వ్యక్తులు/సంస్థల ప్రాజెక్టులకు సంబంధించి జమ చేసిన సెస్సు వివరాలను కూడా సమర్పించాలి. చట్టం ప్రకారం ఈ సంస్థల నమోదుకు అవసరమైన చర్యలను కార్మికశాఖ తీసుకోవాలి.

గౌరవనీయ సుప్రీంకోర్టు 2018 మార్చిలో జారీచేసిన ఆదేశాల మేరకు 2018 సెప్టెంబరులో రూపొందించిన కార్యాచరణ ప్రణాళిక, నమూనా సంక్షేమ పథకం ప్రకారం, జీఐఎస్ మ్యాపింగ్ వంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి రాష్ట్రాలలో నిర్మాణ కార్యకలాపాలను క్రమం తప్పకుండా పర్యవేక్షించే యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలి.

2017-22 కాలానికి రాష్ట్రంలో అందుకున్న దరఖాస్తులు, సంస్థల నమోదుకు సంబంధించిన వివరాలను **పట్టిక-2.1**లో ఇవ్వడమైంది.

పట్టిక-2.1: 2017-22 కాలానికి రాష్ట్రంలో అందుకున్న దరఖాస్తులు, సంస్థల నమోదుకు సంబంధించిన వివరాలు

సంవత్సరం	అందుకున్న దరఖాస్తుల సంఖ్య	చేసిన రిజిస్ట్రేషనుల సంఖ్య
2017-18	1122	1047
2018-19	2240	2293
2019-20	446	453
2020-21	388	380
2021-22	529	536

మూలం: కార్మికశాఖ కమీషనరు అందించిన సమాచారం

రికార్డుల పరిశీలనలో కింది విషయాలు వెల్లడయ్యాయి:

- బీఓసీడబ్ల్యూ చట్టం కింద సంస్థల నమోదు కోసం అందుకున్న 4,725 దరఖాస్తులకు గానూ 4,709 సంస్థలను నమోదు చేసారు. వీటిలో 3,714 సంస్థలను (79 శాతం) 10 జిల్లాల్లో నమోదు చేసారు. మిగిలిన జిల్లాల్లో 995 సంస్థలను (21 శాతం) నమోదు చేసారు *(అనుబంధం 2.1)*.
- 2009 డిసెంబరులో జారీచేసిన ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రణాళికను ఆమోదించే ప్రాధికార సంస్థ, ప్రభుత్వ శాఖలు, ఇతరులు చేపట్టిన నిర్మాణ కార్యకలాపాల ప్రణాళిక ఆమోదం వివరాలను సమర్పించాలి; బోర్డుకు వార్షిక రిటర్నును సమర్పించాలి. అయితే, ఆమోదించే సంస్థలు ఏ సంవత్సరంలోనూ బోర్డుకు రిటర్నులను సమర్పించలేదు. ఆమోదించిన ప్రణాళికల వివరాలు లేనందున, సంస్థల గుర్తింపు ఇంకా వాటి నమోదు కోసం అందుకున్న దరఖాస్తులపై మాత్రమే ప్రభుత్వ శాఖ ఆధారపడవలసి వచ్చింది. దీని ఫలితంగా, *పేరా 2.2.2* లో వివరించిన విధంగా మచ్చుకు తనిఖీ చేసిన జిల్లాల్లో సంస్థల నమోదు జరుగలేదు.
- 2018 మార్చి,సెప్టెంబరు నెలల్లోప్రత్యేక చొరవ ద్వారా గుర్తించిన 5,392 సంస్థలకు గానూ కేవలం 2,199 (41 శాతం) సంస్థలు మాత్రమే నమోదు కాగా, గణనీయమైన సంఖ్యలో 3,193 సంస్థలు (59 శాతం) నమోదు కాలేదు.

గౌరవనీయ సుప్రీంకోర్టు ఆదేశాల ఆధారంగా భారత ప్రభుత్వం జారీచేసిన ఆదేశాల (2018 మే) ప్రకారం, సంస్థల నమోదు జరిగేలా చూడడానికి భౌగోళిక సమాచార వ్యవస్థ (జీఐఎస్) సాంకేతికత /మ్యాపింగ్ చేయాల్సిన అవసరం ఉన్నప్పటికీ, ఐదేళ్ల తర్వాత కూడా అది జరగలేదు. అంతేకాక, జీఐఎస్ మ్యాపింగ్ అమలు స్థితిని అందించలేదు. పైన పేర్కొన్న వాటికి ప్రభుత్వం, బోర్డుల నుండి సమాధానం అందవలసి ఉంది (2024 ఏప్రిల్).

2.2.2 మచ్చుకు తనిఖీ చేసిన జిల్లాలలో సంస్థల నమోదు

పేరా 2.2.1 లో వివరించిన విధంగా ప్రణాళికను ఆమోదించే అధికారుల నుండి వార్షిక రిటర్నులు అందకపోతే, బీఓసీడబ్ల్యూ చట్టం కింద తమ దరఖాస్తును సమర్పించిన సంస్థలను మాత్రమే ప్రభుత్వ శాఖ నమోదు చేయగలదు.

ఎ. మచ్చుకు తనిఖీ చేసిన యూఎల్‌బీలు ఆమోదించిన వాటిలో ₹10 లక్షల కన్నా ఎక్కువ అంచనా వ్యయం ఉన్న భవన ప్రణాళికల డేటాను ఆడిట్ గ్రహించింది. **పట్టిక-2.2** లో చూపిన విధంగా 2017-18 నుండి 2021-22 వరకు బీఓసీడబ్ల్యూ చట్టం కింద నమోదు చేసిన సంస్థల వివరాలతో పోల్చడం జరిగింది.

పట్టిక-2.2: 2017-18 నుండి 2021-22 మధ్యకాలంలో మచ్చుకు తనిఖీ చేసిన యూఎల్‌బీలు ఆమోదించిన ప్రణాళికలు, మచ్చుకు తనిఖీ చేసిన జిల్లాలలో నమోదు చేసిన సంస్థలు

జిల్లా	ఆమోదించిన భవన ప్రణాళికల సంఖ్య	నమోదు చేసిన సంస్థల సంఖ్య (%)		నమోదు చేయని సంస్థల సంఖ్య (%)	
హన్మకొండ	10,259	280	3%	9,979	97%
హైదరాబాదు	76,861	1,065	1%	75,796	99%
కరీంనగర్[9]	64	45	70%	19	30%
ఖమ్మం[10]	1,331	138	10%	1,193	90%
రంగారెడ్డి	974	866	89%	108	11%
మొత్తం	89,489	2,394	3%	87,095	97%

మూలం: యూఎల్‌బీలు, కార్మికశాఖ అందించిన సమాచారం

[9] కరీంనగర్: - 2021 అక్టోబరు నుండి టీఎస్-బీపాస్ ప్రవేశపెట్టినందున కేవలం 2021-22కు సంబంధించిన సమాచారాన్ని అందించడం జరిగింది

[10] ఖమ్మం: - 2020-21, 2021-22 లకు సంబంధించి కేవలం టీఎస్-బీపాస్ సమాచారాన్ని అందించడం జరిగింది

పై డేటా పరిశీలన నుండి కింది విషయాలు వెల్లడయ్యాయి:

- మచ్చుకు తనిఖీ చేసిన జిల్లాలలోని ఎంపిక చేసిన కార్యాలయాలలో మంజూరు చేసిన, సంస్థలుగా నమోదు చేయాల్సిన అవసరం ఉన్న మొత్తం 89,489 భవన ప్రణాళిక ఆమోదాలలో[11], కేవలం 2,394 (మూడు శాతం) సంస్థలను మాత్రమే నమోదు చేయడమైంది.
- మచ్చుకు తనిఖీ చేసిన జిల్లాల్లో నమోదు చేయని సంస్థల శాతం 11 (రంగారెడ్డి) నుండి 99 శాతం (హైదరాబాదు) వరకు ఉంది.

బి. ఆలస్యంగా జారీ చేసిన నమోదు ధ్రువపత్రాల వివరాలను **పట్టిక-2.3**లో చూపడమైంది.

పట్టిక-2.3: జిల్లాల వారీగా సంస్థల నమోదులో జరిగిన జాప్యం వివరాలు

క్రమ సంఖ్య.	నమూనాగా తీసుకున్న జిల్లాల పేర్లు	2017-22 మధ్యకాలంలో నమోదు చేసిన సంస్థల సంఖ్య	ఆలస్యంగా నమోదు చేసిన సంస్థల సంఖ్య	ఆలస్యమైన రోజుల సంఖ్య
1	హైదరాబాదు	1,065	180	1-29
2	రంగారెడ్డి	866	332	1-29
3	కరీంనగర్	45	8	1-4
4	ఖమ్మం	138	10	1-13
5	హన్మకొండ	280	17	1-27
	మొత్తం	**2,394**	**547**	

మూలం: బోర్డు అందించిన సమాచారం

- చట్టం, నియమాలలోని నిబంధనల ప్రకారం, దరఖాస్తు అందిన తేదీ నుండి 15 రోజులలోపు నమోదు ధ్రువపత్రాన్ని జారీ చేయాలి. ఐతే, ఎంపిక చేసిన జిల్లాల్లో 547 (23 శాతం) సంస్థలకు 1 నుండి 29 రోజులు ఆలస్యంగా ధ్రువపత్రాలను జారీ చేయడం జరిగింది.

మచ్చుకు తనిఖీ చేసిన జిల్లాల్లో భవన నిర్మాణ ప్రణాళికలను ఆమోదించిన సంబంధిత యూఎల్‌బీలకు సంబంధించి, 97 శాతం సంస్థలను నమోదు చేయకపోవడం వల్ల ఈ చట్టంలోని నిబంధనల ప్రకారం సంస్థల నమోదుకు ప్రభుత్వ శాఖ పెద్దగా ప్రాధాన్యత ఇవ్వలేదని స్పష్టమవుతోంది.

అన్ని సంస్థలను నమోదు చేయని అంశాన్ని కార్మిక శాఖ దృష్టికి తీసుకొనివచ్చినప్పుడు, సమాధానం ఇంకా రావాల్సి ఉంది (2024 ఏప్రిల్).

ఆ విధంగా, ప్రణాళికను ఆమోదించే అధికారుల నుండి అవసరమైన సమాచారాన్ని పొందడంలో ప్రభుత్వ శాఖ వైఫల్యం ఫలితంగా బీఓసీడబ్ల్యూ చట్టం కింద సంస్థల నమోదు జరుగలేదు. చట్టం కింద సంస్థలను నమోదు చేయకపోవడం సెస్సు వసూలుకు, కార్మికులకు సంక్షేమ చర్యల నిబంధనల అమలుకు సంబంధించిన పర్యవేక్షణ యంత్రాంగాన్ని ప్రభావితం చేసింది.

2.3 లబ్ధిదారుల నమోదు

చట్టంలోని సెక్షను 12 ప్రకారం, 18 సంవత్సరాల వయస్సు పూర్తయి, 60 సంవత్సరాల వయస్సు పూర్తికాని, ముసుపటి పన్నెండు నెలల్లో 90 రోజులకు తక్కువ కాకుండా ఏదైనా భవనం లేదా ఇతర నిర్మాణ పనిలో నిమగ్నమైన ప్రతి భవన కార్మికుడు చట్టం ప్రకారం లబ్ధిదారుగా నమోదు చేసుకోవడానికి అర్హుడు. భారత ప్రభుత్వం తెలియజేసిన

[11] బీఓసీడబ్ల్యూ చట్టంలోని సెక్షన్ 2 (జె)ని సెక్షన్ (7) తో చదివిన ప్రకారం, ప్రతి యజమాని/కాంట్రాక్టరు ప్రతి పనికి సంబంధించి సంబంధిత అధికారులతో సంస్థగా నమోదు చేసుకోవాలి

కార్యాచరణ ప్రణాళిక, నమూనా సంక్షేమ పథకం (2018 సెప్టెంబరులో), గౌరవనీయ సుప్రీంకోర్టు 2018 మార్చి, మే లలో జారీచేసిన ఆదేశాలకు అనుగుణంగా, కార్మికుల నమోదు కోసం యంత్రాంగాన్ని బలోపేతం చేయడానికి అన్ని రాష్ట్రాల్లో క్రమం తప్పకుండా కార్మికుల అంచనా/సర్వే చేయవలసిన అవసరం ఉంది.

అంతేకాక, 'లబ్ధిదారుల నమోదు' కోసం అందుకున్న దరఖాస్తులను సంతృప్తికరంగా పరిశీలించిన తరువాత, బోర్డు ప్రతి లబ్ధిదారునికి అతని/ఆమె ఫోటోను అతికించిన గుర్తింపు (ఐడి) కార్డును జారీ చేయాలని, లబ్ధిదారుడు చేసిన భవనం లేదా ఇతర నిర్మాణ పనుల వివరాలను నమోదు చేయడానికి తగినంత స్థలం ఉండాలని చట్టంలోని సెక్షన్ 13 నిర్దేశిస్తుంది.

నిర్మాణ కార్మికుడు ప్రారంభ నమోదు రుసుము ₹ 50, ఒక సంవత్సరానికి వార్షిక సభ్యత్వ రుసుము ₹ 12 లేదా ఐదు సంవత్సరాలకు ₹ 60 లను సంబంధిత ఏఎల్ఓకు (నమోదు అధికారి) చెల్లించడం ద్వారా లబ్ధిదారుగా నమోదు అవుతారు. ఆ తరువాత అతను/ఆమె ఎప్పటికప్పుడు వారి నమోదును పునరుద్ధరించుకోవాలి.

తాను 90 రోజులకు పైగా పనిచేశానని కార్మికులు స్వయంగా లేదా వారి గ్రూప్ ప్రకటించిన దాని ఆధారంగా నమోదు చేసుకోవచ్చని 2012 ఫిబ్రవరిలో ప్రభుత్వం ఆదేశాలు[12] జారీ చేసింది. బీఓసీ కార్మికులు మీ-సేవా కేంద్రాల ద్వారా నమోదు కోసం దరఖాస్తులను సమర్పించాలని 2019 జూలైలో బోర్డు సర్క్యులర్ సూచనలు జారీ చేసింది.

2017-22 మధ్య కాలంలో బోర్డు రాష్ట్రంలో నమోదు చేసిన లబ్ధిదారుల వివరాలను **పట్టిక-2.4** లో ఇవ్వడమైంది.

పట్టిక-2.4 రాష్ట్రంలో నమోదైన లబ్ధిదారుల వివరాలు

సంవత్సరం	నమోదుల సంఖ్య	చెల్లుబాటైన కార్మికుల సంఖ్య	పునరుద్ధరించవలసినవి
2014 జూన్ నుండి 2017 మార్చి వరకు	2,99,234	1,01,984	1,97,250
2017-18	1,48,097	43,167	1,04,930
2018-19	2,22,701	1,95,985	26,716
2019-20	2,04,836	2,01,785	3,051
2020-21	3,53,605	3,52,008	1,597
2021-22	2,54,634	2,53,969	665
మొత్తం	**14,83,107**	**11,48,898**	**3,34,209**

మూలం: బోర్డు అందించిన సమాచారం

రికార్డుల పరిశీలనలో కింది విషయాలు వెల్లడయ్యాయి:

- నమోదు కోసం లబ్ధిదారులను గుర్తించడానికి భారత ప్రభుత్వ సూచనల (2018 సెప్టెంబరు) ప్రకారం ఎటువంటి నియమిత సర్వే నిర్వహించలేదు. ఇది గౌరవనీయ సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలకు కూడా విరుద్ధంగా ఉంది.
- ఆడిట్ కాలంలో (2017-22) 11,83,873 మంది కార్మికులు చట్టంలోని సెక్షను 12 లో నిర్దేశించిన విధంగా వారి ఉపాధి వివరాలను సూచించకుండా స్వీయ ధ్రువీకరణపై బీఓసీ కార్మికులుగా నమోదు చేసుకున్నారని ఆడిట్ గమనించింది. కార్మికుడు చేసిన నిర్మాణ పనులను ధ్రువీకరించడానికి అవసరమైన ఉపాధి వివరాలు లేకపోవడం వల్ల, ఆవసరమైన నిబంధనను నెరవేర్చిన బీఓసీ కార్మికుడి యథార్థతను నిర్ధారించలేకపోయింది.

[12] ఎల్ఈటీఎఫ్ శాఖ జీ.ఓ.ఎమ్ఎస్.సంఖ్య.33 తేది 28 ఫిబ్రవరి 2012

ఈ అంశాన్ని ఆడిటులో లేవనెత్తగా, కేవలం బోర్డులో నమోదు చేసుకోవడం అనేది క్లెయిమ్ ప్రయోజనాలను పొందే హక్కును కలిగి ఉండదని, క్లెయిమును ఆమోదించే ముందు ఏఎల్ఓ వాస్తవాలను ధ్రువీకరిస్తారని బోర్డు తెలిపింది. అయితే, ఏఎల్ఓ ధ్రువీకరణ క్లెయిముల పత్రాలకు మాత్రమే పరిమితం కానీ కార్మికుల స్థితికి కాదు, ఎందుకంటే ఇది చట్టంలోని నిబంధనలకు సంబంధించి ధ్రువీకరణ చేయలేరు. కావున సమాధానం ఆమోదయోగ్యంగా లేదు.

- లబ్ధిదారుల నమోదు కోసం బోర్డు 2018 మార్చి, సెప్టెంబరు నెలల్లో రెండు ప్రత్యేక డ్రైవ్‌లను నిర్వహించినప్పటికీ, డ్రైవ్ సమయంలో గుర్తించిన 92,754 బీఓసీ కార్మికులకు గానూ 59,564 (64 శాతం) మంది మాత్రమే నమోదు చేసుకున్నారు.
- ప్రభుత్వ సూచనల ప్రకారం, చట్టం కింద నమోదు చేసుకున్న కార్మికులు ఒక సంవత్సరం లేదా ఐదేళ్ల తర్వాత వారి నమోదులను పునరుద్ధరించుకోవాలి. ఐతే, 14,83,107 మంది కార్మికులకు గానూ 3,34,209 మంది (22 శాతం) 2023 జూన్ నాటికి కూడా తమ నమోదును పునరుద్ధరించలేదని గమనించడమైంది.

గుర్తించిన, ఇతర లబ్ధిదారుల నమోదు కోసం తీసుకున్న చర్యకు సంబంధించిన అంశాన్ని బోర్డు దృష్టికి తీసుకువచ్చినప్పుడు, లబ్ధిదారుడి పునరుద్ధరణ అనేది ఆ వ్యక్తి బీఓసీగా కొనసాగడం, ఇతర ప్రదేశాలకు వలస పోవడం వంటి అనేక అంశాలపై ఆధారపడి ఉంటుందని పేర్కొన్నారు. నమోదు పునరుద్ధరణ అనేది బోర్డు సంక్షేమ పథకాల అమలుపై ఎటువంటి ఆర్థిక ప్రభావం చూపదని కూడా తెలిపింది.

నమోదు చేయకపోవడం/నమోదు పునరుద్ధరణ చేయకపోవడం వల్ల, అర్హులైన బీఓసీ కార్మికులందరికీ సంక్షేమ చర్యల ప్రయోజనాలను అందించ లేరు. కావున సమాధానం ఆమోదయోగ్యం కాదు.

2.4 గుర్తింపు కార్డుల జారీ

చట్టంలోని సెక్షను 13, 2018 అక్టోబరులో బోర్డు జారీ చేసిన సూచనల ప్రకారం, దరఖాస్తు స్వీకరించిన తొమ్మిది రోజులలోపు బోర్డు ప్రతి లబ్ధిదారునికి లబ్ధిదారుడు చేసిన భవన, ఇతర నిర్మాణ పనుల వివరాలను నమోదు చేయడానికి అవసరమైన స్థలంతో, అతని/ఆమె ఫోటోని అతికించిన గుర్తింపు కార్డులను (ఐడీ) జారీ చేయాలి. బోర్డు అమలు చేసిన వివిధ సంక్షేమ పథకాల కింద ప్రయోజనాలను క్లెయిము చేయడానికి ఇది తప్పనిసరిగా ఉండాలి.

2017-22 మధ్య కాలంలో రాష్ట్రంలో నమోదైన, ఆమోదించిన, ఐడీ కార్డులు జారీ చేసిన లబ్ధిదారుల వివరాలు పట్టిక-2.5 లో ఇవ్వడమైంది.

పట్టిక-2.5: రాష్ట్రంలో జారీ చేసిన ఐడీ కార్డుల వివరాలు

సంవత్సరం	నమోదు కోసం దరఖాస్తు చేసినవి	ఆమోదించినవి	జారీ చేసిన ఐడీ కార్డులు	పెండింగులో ఉన్నవి
2017	1,42,283	1,35,219	1,29,858	5,361
2018	2,05,106	2,02,356	2,00,203	2,153
2019	2,15,275	2,11,156	2,03,606	7,550
2020	3,28,088	3,18,629	3,07,248	11,381
2021	2,99,750	2,86,229	2,75,842	10,387
2022	2,57,474	2,31,585	2,19,523	12,062
మొత్తం	**14,47,976**	**13,85,174**	**13,36,280**	**48,894**

మూలం: బోర్డు అందించిన సమాచారం

రికార్డుల పరిశీలనలో కింది అంశాలు వెల్లడయ్యాయి:

- బోర్డు జారీ చేసిన ఐడీ కార్డులలో వారు అందించిన వివరాల ఖచ్చితత్వాన్ని ధ్రువీకరించడానికి మునుపటి 12 నెలల్లో కార్మికుడు చేసిన భవన, ఇతర నిర్మాణ పనుల వివరాలకు సంబంధించి యజమాని నమోదు చేయడానికి నిర్దేశించిన స్థలం/నిలువు వరుసలను బోర్డు అందించలేదని ఆడిట్ గమనించింది.

  లబ్ధిదారునికి ఐడి కార్డుతో పాటు ప్రత్యేక పాసు పుస్తకం జారీ చేస్తున్నట్లు, ఇందులో బీఓసీ కార్మికుడు చేసిన పనులను నమోదు చేయడానికి యజమానికి తగిన సదుపాయం ఉందని 2024 జనవరిలో బోర్డు తెలిపింది. ఆడిట్‌కు అందించిన పాసు పుస్తకం ప్రతి, మునుపటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించినది, బీఓసీ కార్మికుడికి జారీ చేసిన గుర్తింపు కార్డు ఆడిటుకు అందించిన పాసు పుస్తకం ఆకృతికి భిన్నంగా ఉన్నందున ఇది ప్రస్తుత తెలంగాణ రాష్ట్రంలో ఇది వాడుకలో లేదు. అందువల్ల బోర్డు ఇచ్చిన సమాధానం ఆమోదయోగ్యంగా లేదు.

- 2017-22 లలో ఆమోదించిన రిజిస్ట్రేషన్లలో 48,894 మంది లబ్ధిదారులకు బోర్డు గుర్తింపు కార్డులను జారీ చేయలేదు. అందుకున్న దరఖాస్తులకు ప్రతిగా 62,802 రిజిస్ట్రేషన్లు ఆమోదం కోసం పెండింగులో ఉన్నాయి.

ఆమోదం కోసం పెండింగులో ఉన్న రిజిస్ట్రేషన్ల అంశాన్ని బోర్డు దృష్టికి తీసుకునివచ్చినప్పుడు, బోర్డు నిర్దిష్ట సమాధానం ఇవ్వలేదు. ఈ విషయాన్ని నోడల్ అధికారులతో సంప్రదిస్తామని తెలిపింది (2023 జూన్).

బోర్డు ద్వారా గుర్తింపు కార్డులను జారీ చేయకపోవడం వల్ల లబ్ధిదారులు వివిధ సంక్షేమ పథకాల కింద ప్రయోజనాలను పొందే అవకాశాన్ని కోల్పోయినందున సమాధానం ఆమోదయోగ్యంగా లేదు.

2.5 లబ్ధిదారులను ఒకసారి కన్నా ఎక్కువ సార్లు నమోదు చేయడం

నమోదు చేసే సమయంలో, జారీ అధికారి, జిల్లా, నమోదు సంవత్సరం, నమోదు సంఖ్య వివరాలను కలిగి ఉన్న నమోదు సంఖ్యను కార్మికుడికి ప్రభుత్వ శాఖ అందిస్తుంది. ఉదాహరణకు, నమోదు సంఖ్య ఏఎల్ఓజీఏజెడ్ఎల్/2019/01344 లో మొదటి మూడు అక్షరాలు నమోదు అధికారిని (ఏఎల్ఓ) సూచిస్తాయి, తదుపరి అక్షరాలు ఆ జిల్లాలోని సర్కిల్‌పేరును సూచిస్తాయి (జీఏజెడ్ఎల్-గజ్వేల్) 2019 నమోదు సంవత్సరాన్ని సూచిస్తుంది; 01344 అనేది ఆ సర్కిల్లో లబ్ధిదారుడి నమోదు ఐడీ. ఈ సంఖ్య తప్ప నకిలీ లబ్ధిదారుని గుర్తించడానికి ప్రత్యేకమైన ఫీల్డ్ లేదు.

ఐడీ సంఖ్య ప్రత్యేకమైనప్పటికీ, అదే కార్మికుడు మరొక సర్కిల్ లేదా జిల్లాలో నమోదు చేసుకుంటే, అతనికి ప్రస్తుత రిజిస్ట్రేషన్ కార్యాలయం/సర్కిల్‌కు సంబంధించిన వివరాలతో మరొక ఐడీ కార్డు జారీ చేయడం జరుగుతుంది. ఈ ఐడీ కార్డు నమోదు సంఖ్య మునుపటి నమోదు సంఖ్య నుండి భిన్నంగా ఉంటుంది.
ఒక లబ్ధిదారుడి నకిలీ ఐడీ కార్డుకు సచిత్ర ఉదాహరణ **పటం-2.1** లో చూపడమైంది.

పటం-2.1: నకిలీ ఐడీ కార్డు



ఆధార్ లేదా ఇతర విశిష్ట ఐడీని లబ్ధిదారుల నమోదులకు అనుసంధానించకుండా స్వీయ ప్రకటన ఆధారంగా లబ్ధిదారులను నమోదు చేయడం, లబ్ధిదారుల నకిలీ నమోదులకు దారితీసింది, ఫలితంగా కొన్ని సందర్భాల్లో ఒకే లబ్ధిదారులకు వేర్వేరు ప్రదేశాలలో రెండు సార్లు ప్రయోజనం అనుమానాస్పద చెల్లింపులు జరిగాయి (*పేరా 6.6*).

ఈ అంశంపై ప్రభుత్వ శాఖ ఎలాంటి నిర్దిష్టమైన సమాధానం ఇవ్వలేదు. ఐతే, బోర్డు అమలు చేసిన పథకాల కింద ప్రయోజనాలను పొందడానికి ఈ-కేవైసీ, ఆధార్ ప్రామాణీకరణ సేవలను 2022 ఆగస్టులో ప్రవేశపెట్టినట్లు, ఈ తేది నాటికి బహుళ నమోదుకు అవకాశం లేదని 2024 జనవరిలో బోర్డు తెలిపింది. ఐతే, ఆడిట్‌కు అందించిన సమాచారం 2022 మార్చి వరకు మాత్రమే ఉన్నందున ఐడీ కార్డుల జారీకి కొత్త యంత్రాంగాన్ని ఆడిట్ పరిశీలించ లేకపోయింది. అంతేకాక, ఇప్పటికే జారీ చేసిన గుర్తింపు కార్డులలో ఉన్న నకిలీ కార్డులను తొలగించడానికి తీసుకున్న చర్యలను కూడా ఆడిట్‌కు సమర్పించలేదు.

2.6 సారాంశం

భవన నిర్మాణ ప్రణాళికలను ఆమోదించే ప్రభుత్వ సంస్థలు ఇచ్చిన ఆమోదాల వివరాలను పొందకుండా, వచ్చిన దరఖాస్తుల ఆధారంగా మాత్రమే సంస్థలను నమోదు చేయడం వల్ల, ముచ్చుకు తనిఖీ చేసిన యూఎల్‌బీలలో నిర్మాణ కార్యకలాపాలు చేస్తున్న 87,095 సంస్థలు నమోదు కాలేదు. సంస్థలను సమర్థవంతంగా నమోదు చేయడం కోసం జీఐఎస్ సాంకేతికతను ఉపయోగించాలి. అయితే, ప్రభుత్వ శాఖ ఈ సాంకేతికతను ఉపయోగించలేదు. ఇది గౌరవనీయ సుప్రీంకోర్టు మార్గదర్శకాలను ఉల్లంఘించడమే. చట్టం కింద సంస్థలను నమోదు చేయకపోవడం వల్ల సెస్సు వసూలు, కార్మికులకు సంక్షేమ చర్యలను కల్పించడంలో పర్యవేక్షణ యంత్రాంగం పై ప్రభావం చూపింది. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం, నమోదు చేసుకున్న కార్మికులు ఒక సంవత్సరం/ఐదేళ్ల తర్వాత తమ నమోదులను పునరుద్ధరించుకోవాలి. అయితే, నమోదైన 14.83 లక్షల మంది కార్మికులకుగాను, 3.34 లక్షల మంది (22 శాతం) కార్మికులు 2023 జూన్ నాటికి తమ నమోదును పునరుద్ధరించుకోలేదు. లబ్ధిదారులను నమోదు చేయకపోవడం/పునరుద్ధరణ చేయకపోవడం వల్ల లబ్ధిదారులు వివిధ సంక్షేమ పథకాల కింద ప్రయోజనాలను పొందటానికి అర్హులు కాకుండాపోయారు. వివిధ సంక్షేమ పథకాల ప్రయోజనాలను క్లెయిము చేయడానికి గుర్తింపు కార్డు తప్పనిసరి అయినప్పటికీ, బోర్డు 48,894 మంది లబ్ధిదారులకు గుర్తింపు కార్డులను జారీ చేయలేదు. ఇంకా 62,802 దరఖాస్తులు నమోదు కోసం పెండింగులో ఉన్నాయి. ఆధార్ లేదా ఇతర విశిష్ట ఐడీ లబ్ధిదారుల నమోదులకు అనుసంధానించక పోవడం వల్ల నకిలీ నమోదులు జరిగాయి. బీఓసీడబ్ల్యూ చట్టం కింద నమోదు కొరకు కార్మికులను గుర్తించడానికి ప్రభుత్వ శాఖ ఎటువంటి సర్వే నిర్వహించలేదు.

2.7 సిఫార్సులు

- బీఓసీడబ్ల్యూ చట్టాన్ని, బీఓసీ కార్మికుల సంక్షేమ చర్యలను సమర్థవంతంగా అమలు చేసేలా చూడడం కోసం ప్రభుత్వం అవసరమైన సభ్యులతో కూడిన బోర్డును ఏర్పాటు చేయాలి.
- తక్కువ నమోదును పరిష్కరించడానికి బోర్డు సమగ్ర రిజిస్ట్రేషన్ డ్రైవ్‌ని అమలు చేయాలి, నమోదు ప్రయోజనం, వివిధ పథకాల కింద ప్రయోజనాలకు సంబంధించి వారి హక్కుల గురించి యజమాన్యాలు, కార్మికులకు అవగాహన కల్పించడం కోసం కార్యక్రమాలను చేపట్టాలి.
- బీఓసీడబ్ల్యూ చట్టం నిబంధనల ప్రకారం సంస్థల సమర్థవంతమైన నమోదు కోసం జీఐఎస్ మ్యాపింగ్/సాంకేతిక పరిజ్ఞాన వినియోగానికి ప్రభుత్వ శాఖ ప్రాధాన్యతను ఇవ్వాలి.

అధ్యాయం 3

సెస్సు మదింపు, వసూలు, జమ

అధ్యాయం 3

సెస్సు మదింపు, వసూలు, జమ

సెస్సు చట్టంలోని సెక్షన్ 3 ప్రకారం, భవన, ఇతర నిర్మాణ కార్మికుల కోసం కార్మిక సెస్సును, యజమాని వెచ్చించే భూమి ఖర్చును మినహాయించి నిర్మాణ వ్యయంలో ఒక శాతం కన్నా తక్కువ కాకుండా రెండు శాతానికి మించకుండా విధించి, వసూలు చేయాలి.

సెస్సు నిబంధనలలోని నియమాలు 3, 4 ప్రకారం, ప్రభుత్వ శాఖ లేదా ప్రభుత్వ రంగ సంస్థ (పీఎస్‌యూ)లకు చెందిన భవనాలు, ఇతర నిర్మాణ పనులకు సంబంధించి సెస్సు విధించ వలసిఉన్నప్పుడు, అటువంటి ప్రభుత్వ శాఖ లేదా పీఎస్‌యూ పనులకు బిల్లులు చెల్లించేప్పుడు సెస్సును మినహాయించవలసి ఉంటుంది. ఒకవేళ యూఎల్‌బీ/యూడీఏ నుండి నిర్మాణ పనికి ఆమోదం అవసరమైతే, అటువంటి యూఎల్‌బీ/యూడీఏ భవన ప్రణాళిక ఆమోదం జారీ చేసే సమయంలో సెస్సును వసూలు చేయాలి. చట్టంలోని నిబంధనలకు అనుగుణంగా, పనుల పద్దుల సంచాలకులు/పీఏఓ, యూఎల్‌బీ/యూడీఏ ఇంజనీరింగ్ విభాగాలను పనుల బిల్లుల నుండి సెస్సును మినహాయించమని, యూఎల్‌బీ/యూడీఏ పట్టణ ప్రణాళిక విభాగాన్ని ముందస్తుగా వసూలు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది (2009 డిసెంబరు). స్థానిక సంస్థ నుండి ఏదైనా భవనం (ప్రైవేటుతో సహా) లేదా ఇతర నిర్మాణ పనులకు ఆమోదం అవసరమైతే, నిర్దేశించిన విధంగా స్థానిక సంస్థ ద్వారా విధించిన సెస్సును కూడా ముందస్తుగా వసూలు చేయాలి.

3.1 డిమాండు, వసూళ్ళు, బాకీల వివరాలు అందుబాటులో లేకపోవడం

చట్టంలోని నిబంధనల ప్రకారం, వసూలు చేసిన సెస్సు, బోర్డు నిధులకు ప్రధాన వనరుగా నిలుస్తుంది. ప్రభుత్వం లేదా ప్రభుత్వ రంగ సంస్థ లేదా ప్రైవేటు వ్యక్తులకు చెందిన భవనం లేదా ఇతర నిర్మాణ పనులకు సంబంధించి విధించిన సెస్సును ప్రతి యజమాని నుండి వసూలు చేయాలి[13].

రికార్డుల పరిశీలనలో ఈ కింది విషయాలు తెలిశాయి:

- బోర్డు వద్ద యూఎల్‌బీ/పీఏఓల వారీగా విధించాల్సిన, విధించిన, వసూలైన, వసూలుకావల్సిన సెస్సు వివరాలేవీ లేవు.
- ఈ వివరాలు లేనందున, అవసరమైన నిధులను కేటాయించకపోవడం/విడుదల చేయకపోవడం, కొన్ని కొత్తగా అనుకున్న పథకాలను (*పేరా 6.7*) అమలు చేయకపోవడాన్ని ఆడిట్ గమనించినందున, బోర్డు తయారు చేసిన బడ్జెటు వాస్తవికంగా లేదు.

ఈ విషయాన్ని ప్రస్తావించినపుడు, బీఓసీ కార్మికుల సంక్షేమం కోసం విధానాలను రూపొందించడం, పథకాలను అమలు చేయడం తమ ప్రాథమిక లక్ష్యం అని బోర్డు తెలిపింది. ఇంతేకాక, సెస్సును వివిధ ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థల నుండి వసూలు చేయవలసి ఉంటుందని, అందువల్ల అటువంటి కేంద్రీకృత డేటాబేసును నిర్వహించడం

[13] మూలం వద్ద వసూలైన మొత్తంతో కలిపి

చాలా కష్టమైన పని అని బోర్డు తెలిపింది. ఎన్ఐసీ ద్వారా సంబంధిత విభాగాలతో డేటాబేసును పంచుకొనే ప్రక్రియలో ఉన్నట్లు కూడా బోర్డు తెలిపింది.

సెస్సు బకాయి, వసూలైన, వసూలుకావల్సిన సెస్సు మొత్తాన్ని పర్యవేక్షించేందుకు బోర్డుకు స్పష్టమైన యంత్రాంగం లేదని సమాధానాన్ని బట్టి తెలుస్తుంది.

జిల్లా సమన్వయ సంఘాల ద్వారా సమన్వయం లేకపోవడం

ప్రభుత్వ ఉత్తర్వుల (2009సెప్టెంబరు) ప్రకారం, కార్మిక శాఖ ఉప కమీషనరు (డీసీఎల్) జిల్లా సమన్వయ సంఘానికి (డీసీసీ) సభ్య-కన్వీనరుగా ఉంటారు. ఈ కింద తెలిపిన వారి నుండి వివరాలను పొందవలసిందిగా కమీషనరు డీసీఎల్‌లకు ఆదేశాలు జారీచేసారు (2011 మార్చి):

ఎ. **స్థానిక సంస్థ అధికారులు:** ప్రైవేటు వ్యక్తులకు/సంస్థలకు జారీ చేసిన ప్రణాళిక ఆమోదాల వివరాలు, స్థానిక సంస్థలు చేపట్టిన పనుల వివరాలు.

బి. **రాష్ట్ర ప్రభుత్వ అధికారులు:** ప్రభుత్వ ప్రాజెక్టుల ప్రణాళిక ఆమోదాల వివరాలు.

సి. **కేంద్ర ప్రభుత్వ అధికారులు:** కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన పనులు / ప్రాజెక్టులు.

సెస్సు అంచనా కోసం అవసరమైన చర్యలు తీసుకునే నిమిత్తం పైన తెలిపిన సమాచార అవసరం ఉంటుంది; భవన, ఇతర నిర్మాణ కార్యకలాపాల కింద విలువ ఆధారిత పన్ను (వ్యాట్) చెల్లించిన గుత్తేదారుల జాబితాను నిర్ధారించడానికి, సెస్సు చట్టం ప్రకారం తదుపరి చర్యను తీసుకోవడానికి, కమిటీ/డీసీఎల్ ముందు ఉంచడానికి.

మచ్చుకు తనిఖీ చేసిన ఐదు జిల్లాలకు గానూ రెండు జిల్లాలు హైదరాబాదు, హన్మకొండ (వరంగల్ పట్టణ)లలో డీసీసీలు ఏర్పాటు కాలేదని మచ్చుకు తనిఖీ చేసిన డీసీఎల్ కార్యాలయాల రికార్డుల పరిశీలనలో తెలిసింది.

కరీంనగర్, ఖమ్మం, రంగారెడ్డి జిల్లాల్లో కమిటీలు ఏర్పాటు చేసినప్పటికీ, స్థానిక సంస్థలు/రాష్ట్ర ప్రభుత్వం/కేంద్ర ప్రభుత్వ అధికారుల నుంచి ప్రణాళిక ఆమోదాలకు సంబంధించి అవసరమైన సమాచారాన్ని పొందలేదు.

ఐటీ అభివృద్ధి చెందక ముందు కాలంలో నిర్దేశించిన జిల్లా సమన్వయ సంఘాల విధులను ఐటీ ప్లాట్ ఫారమ్‌ని ఉపయోగించడం ద్వారా నిర్వహిస్తున్నామని బోర్డు తెలిపింది (2024 జనవరి). జిల్లా కమిటీ విధులు కేవలం సెస్సు వసూళ్లకే పరిమితం కాకుండా సంస్థల నమోదు, భవన, ఇతర నిర్మాణ కార్మికుల నమోదు/పునరుద్ధరణలను పర్యవేక్షించడం కోసం వివిధ వాటాదారు సంస్థలతో సమన్వయాన్ని కలిగి ఉంది. డీసీసీ సక్రమంగా పనిచేయకపోవడంతో ఇది జరగలేదు. అందువల్ల సమాధానం ఆమోదయోగ్యంగా లేదు.

3.2 సెస్సు వసూలు

సెస్సు చట్టంలోని సెక్షన్ 3, సెస్సు నియమావళి (1996) లోని నియమం 4(3) ప్రకారం, భవనం, ఇతర నిర్మాణ పనులపై[14] సెస్సు[15] విధించి, వసూలు చేయడానికి బోర్డుకు అధికారం ఉంది. సెస్సు నియమావళిలోని నియమం 4(4) ప్రకారం, స్థానిక సంస్థ ద్వారా నిర్మాణ పనులకు ఆమోదం అవసరమైనప్పుడు, అటువంటి ఆమోదం కోసం సమర్పించే

---

[14] భూమి ధర, కార్మికుల నష్ట పరిహార చట్టము, 1923 కింద కార్మికుడు లేదా అతని బంధువులకు చెల్లించే నష్టపరిహారం మినహాయించి మొత్తం నిర్మాణ వ్యయంలో నోటిఫైడ్ రేటు ఒక శాతం

[15] ఒక యజమాని తన స్వంత నివాసానికి సంబంధించి నిర్మాణ పని కాకుండా ఇతర నిర్మాణ వ్యయంలో ఒక శాతం కంటే తక్కువ కాకుండా, రెండు శాతానికి మించకుండా, అటువంటి నిర్మాణానికి అయ్యే మొత్తం ఖర్చు పది లక్షల రూపాయలు మించకూడదు

ప్రతి దరఖాస్తుకు మొత్తం ప్రాజెక్టు లేదా ఒక సంవత్సరంకి అయ్యే అంచనా నిర్మాణ వ్యయంపై సెస్సు మొత్తానికి బోర్డు పేరు మీద క్రాస్ చేసిన డిమాండ్ డ్రాఫ్ట్‌ను జత చేయాలి.

3.2.1 ప్రణాళికను ఆమోదించే సమయంలో యూఎల్‌బీలు సెస్సు వసూలు చేయడం

ప్రభుత్వ ఉత్తర్వుల (2009 డిసెంబరు) ప్రకారం, రిజిస్టర్‌ను నిర్వహించడం, తదుపరి నెల 10వ తేదీకి ముందు నెలవారీ నివేదికలను బోర్డుకు సమర్పించడం కోసం శాఖల అధిపతులు, స్థానిక సంస్థలు/అధికారులకు సూచనలను జారీ చేయాలని బీఓసీ పనుల ప్రణాళికలను ఆమోదించే అధికారమున్న స్థానిక సంస్థలు/అధికారులను నియంత్రించే విభాగాలు అభ్యర్థించాయి.

కమీషనర్, పురపాలక పరిపాలన సంచాలకులు (సీడీఎమ్ఏ), హైదరాబాదు అన్ని స్థానిక సంస్థల అధికారులకు వారు వసూలు చేసిన సెస్సు మొత్తాన్ని బోర్డుకు జమ చేయాలని, ప్రణాళికలను ఆమోదించిన భవనాల జాబితాను, చట్ట ప్రకారం వసూలు చేసిన సెస్సు మొత్తం వివరాలను సమర్పించాలని సర్క్యులర్ జారీ చేశారు (2018 అక్టోబరు).

- అయితే యూఎల్‌బీలు ఆమోదించిన భవన ప్రణాళికల సమాచారం, వసూలు చేసిన సెస్సు మొత్తం, బోర్డుకు జమ చేసిన మొత్తం సమాచారాన్ని యూఎల్‌బీలు బోర్డుకు పంపడం లేదని బోర్డు రికార్డుల నుండి గమనించడమైంది. బోర్డు వద్ద పై వివరాలు లేనందున, మచ్చుకు తనిఖీ చేసిన యూఎల్‌బీలు/యూడీఏ వసూలు చేసిన సెస్సు మొత్తాన్ని, సెస్సు బకాయిలను ఆడిట్ పరిశీలించ లేకపోయింది.
- ఇంతేకాక యూఎల్‌బీలు/యూడీఏ అభివృద్ధి అనుమతి నిర్వహణ వ్యవస్థ (డీపీఎమ్ఎస్) ద్వారా 2020 సెప్టెంబరు వరకు ప్రణాళికలను ఆమోదించాయి. ఆ తర్వాత ప్రణాళికలను తెలంగాణ రాష్ట్ర లేఅవుట్, భవన అనుమతి ఆమోదం, స్వీయదృవీకరణ వ్యవస్థ (టీఎస్-బీపాస్) ద్వారా ఆమోదించారు.
- ప్రణాళికల ఆమోద సమయంలో మచ్చుకు తనిఖీ చేసిన యూఎల్‌బీలు/యూడీఏ వసూలు చేసిన సెస్సు (2017-22), బోర్డుకు జమ చేసిన వివరాలు **పట్టిక-3.1**లో చూపడమైంది.

పట్టిక-3.1: ప్రణాళికల ఆమోద సమయంలో మచ్చుకు తనిఖీ చేసిన యూఎల్‌బీలు/యూడీఏ వసూలు చేసిన (2017-22) సెస్సు వివరాలు

(₹ కోట్లలో)

జిల్లా పేరు	యూఎల్‌బీ/యూడీఏ పేరు	యూఎల్‌బీ రకం	వసూళ్ళు	జమ చేసినది	ఇంకా జమ చేయవలసినది	వివరాలు
హన్మకొండ	జీడబ్ల్యూఎమ్‌సీ	కార్పొరేషన్	24.75	15.51	9.24	
	పరకాల	మున్సిపాలిటీ	0.40	0.28	0.12	
హైదరాబాదు	జీహెచ్ఎమ్‌సీ	కార్పొరేషన్	123.89	35.07	88.82	2020-22[16]
	హెచ్ఎమ్‌డీఏ	యూడీఏ	5.08	5.08	0	2021-22[17]
కరీంనగర్	ఎమ్‌సీకే	కార్పొరేషన్	5.21	0.00	5.21	
	చొప్పదండి	మున్సిపాలిటీ	---	---	---	సమర్పించలేదు
ఖమ్మం	కేఎమ్‌సీ	కార్పొరేషన్	3.87	3.87	---	
	వైరా	మున్సిపాలిటీ	0.05	0.05	0	2020-22[18]
రంగారెడ్డి	బండ్లగూడ జాగీర్	కార్పొరేషన్	1.00	---	1.00	
	తుర్కయాంజల్	మున్సిపాలిటీ	---	---	---	సమర్పించలేదు
మొత్తం			**164.25**	**59.86**	**104.39**	

మూలం: *సంబంధిత యూఎల్‌బీలు/యూడీఏ సమర్పించిన సమాచారం*

[16] 2020 ఆగష్టులో చేసిన స్థాయీసంఘ తీర్మానం తర్వాత జీహెచ్ఎమ్‌సీ యజమానుల నుండి సెస్సు వసూలు చేసింది.

[17] 2020-21 వరకు హెచ్ఎమ్‌డీఏ ప్రణాళికలను ఆమోదించగా, సంబంధిత మున్సిపాలిటీలు ఛార్జీలను వసూలు చేశాయి, తర్వాత 2021-22లో హెచ్ఎమ్‌డీఏ యజమానుల నుండి సెస్సును వసూలు చేసింది.

[18] 2018 మార్చిలో మున్సిపాలిటీ ఏర్పడింది

మచ్చుకు తనిఖీ చేసిన యూఎల్‌బీలు/యూడీఏ సమర్పించిన రికార్డులు, సమాచార పరిశీలనలో ఈ కింద విషయాలు తెలిశాయి:

- హైదరాబాదు మహానగర పాలక సంస్థ (జీహెచ్ఎమ్‌సీ) ప్రభుత్వం 2009 డిసెంబరులో జారీ చేసిన సూచనలకు విరుద్ధంగా 2020 సెప్టెంబరు నుండి మాత్రమే సెస్సు వసూలును ప్రారంభించింది.
- మచ్చుకు తనిఖీ చేసిన పది యూఎల్‌బీలు/యూడీఏలకు గానూ ఆరు[19] యూఎల్‌బీలు/యూడీఏలు ఆమోదించిన భవన ప్రణాళికల వివరాలు, డీపీఎమ్ఎస్ ద్వారా వసూలు చేసిన సెస్సు వివరాలను అందించలేదు.
- ఎనిమిది యూఎల్‌బీలు/యూడీఏలు వసూలు చేసిన ₹164.25 కోట్లకు గానూ కేవలం ₹59.86 కోట్లు (36 శాతం) మాత్రమే జమ చేసినట్లు ఆడిట్ గమనించింది. 2022 మార్చి చివరి నాటికి ₹104.39 కోట్లు (64 శాతం) జమ చేయవలసి ఉంది. అందులో జీహెచ్ఎమ్‌సీకి సంబంధించి ₹88.82 కోట్లు (85 శాతం) ఉన్నాయి.

ఈ విషయాన్ని బోర్డు దృష్టికి తీసుకురాగా, సెస్సును నేరుగా జమ చేయడం కోసం టీఎస్-బీపాస్‌తో బ్యాంక్ ఖాతాలను ఏకీకృతం చేయడానికి ముందు యూఎల్‌బీలు/యూడీఏల వద్ద ఉన్న సెస్సు మొత్తాన్ని వసూలు చేస్తామని బోర్డు తెలిపింది (2024 జనవరి).

ఈ విధంగా, యూఎల్‌బీలు/యూడీఏ వసూలు చేసిన సెస్సును చట్టంలోని నిబంధనలు, సీడీఎమ్ఏ జారీ చేసిన ఉత్తర్వులకు విరుద్ధంగా బోర్డుకు జమ చేయడంలో విఫలమయ్యాయి. ఇంతేకాక, యూఎల్‌బీలు నెలవారీ నివేదికలను సమర్పించకపోవడం వల్ల, యూఎల్‌బీలు వసూలు చేసిన సెస్సు జమ చేయడాన్ని పర్యవేక్షించడంలో కూడా బోర్డు విఫలమైంది.

3.2.2 మచ్చుకు తనిఖీ చేసిన యూఎల్‌బీలు/యూడీఏ మరియు వర్క్స్ డివిజన్‌ల పీఏఓల ద్వారా పనుల బిల్లుల నుండి సెస్సును మినహాయించడం

చట్టంలోని నిబంధనలకు అనుగుణంగా, వర్క్స్ అకౌంట్స్ సంచాలకులు/పీఏఓ, యూఎల్‌బీలు/యూడీఏ ఇంజనీరింగ్ విభాగాలను పనుల బిల్లుల నుండి సెస్సును మినహాయించమని, యూఎల్‌బీలు/యూడీఏల పట్టణ ప్రణాళిక విభాగంను సెస్సును ముందస్తుగా వసూలు చేయాలని, మినహాయించిన తేదీ నుండి 30 రోజులలోపు బోర్డుకు జమ చేయాలని ప్రభుత్వం ఆదేశించింది (2009 డిసెంబరు). 2017-22 మధ్య కాలంలో మచ్చుకు తనిఖీ చేసిన యూఎల్‌బీలు/యూడీఏ మినహాయించి, జమ చేసిన సెస్సు వివరాలు పట్టిక-3.2లో ఇవ్వడమైంది.

పట్టిక-3.2: 2017-22 మధ్య కాలంలో మచ్చుకు తనిఖీ చేసిన యూఎల్‌బీలు/యూడీఏ మినహాయించి, జమ చేసిన సెస్సు వివరాలు

(₹ కోట్లలో)

జిల్లా	యూఎల్‌బీ/యూడీఏ పేరు	యూఎల్‌బీలు/యూడీఏ	వసూలు చేసిన సెస్సు	జమ చేసినది	ఇంకా జమ చేయవలసినది
హన్మకొండ	జీడబ్ల్యూఎమ్‌సీ	కార్పొరేషన్	5.28	4.81	0.47
	పరకాల	మున్సిపాలిటీ	0.19	0.19	0.00
హైదరాబాదు	జీహెచ్ఎమ్‌సీ	కార్పొరేషన్	126.86	127.11	-(0.25)

[19] (1)చొప్పదండి పురపాలిక (కరీంనగర్ జిల్లా) (2) కరీంనగర్ నగర పాలక సంస్థ, (3)ఖమ్మం నగర పాలక సంస్థ, (4)వైరా పురపాలిక (ఖమ్మం జిల్లా), (5)బండ్లగూడ జాగీర్ నగర పాలక సంస్థ, (6) తుర్కయాంజల్ పురపాలిక (రంగారెడ్డి జిల్లా)

జిల్లా	యూఎల్‌బీ/యూడీఏ పేరు	యూఎల్‌బీలు/యూడీఏ	వసూలు చేసిన సెస్సు	జమ చేసినది	ఇంకా జమ చేయవలసినది
	హెచ్‌ఎమ్‌డీఏ	యూడీఏ	6.31	6.31	0.00
కరీంనగర్	ఎమ్‌సీకే	కార్పొరేషన్	డేటా సమర్పించలేదు		
	చొప్పదండి	మున్సిపాలిటీ	0.02	0.02	0.00
ఖమ్మం	కేఎమ్‌సీ	కార్పొరేషన్	2.16	2.16	0.00
	వైరా	మున్సిపాలిటీ	0.06	0.06	0.00
రంగారెడ్డి	బండ్లగూడ జాగీర్	కార్పొరేషన్	0.22	0.22	0.00
	తుర్కయాంజల్	మున్సిపాలిటీ	0.25	0.25	0.00
మొత్తం			141.35	141.13	0.22

మూలం: యూఎల్‌బీలు/యూడీఏ సమర్పించిన సమాచారం

సమాచార పరిశీలనలో ఈ కింది విషయాలు తెలిశాయి:

- జీహెచ్‌ఎమ్‌సీ, హెచ్‌ఎమ్‌డీఏ; ఖమ్మం, బండ్లగూడ జాగీర్, పరకాల, చొప్పదండి, వైరా, తుర్కయాంజల్ యూఎల్‌బీలు/యూడీఏ వసూలు చేసిన మొత్తం సెస్సును జమ చేసినట్లుగా ఆడిట్ గమనించింది.
- నిబంధనల ప్రకారం, వసూలు చేసిన సెస్సును 30 రోజుల్లోగా జమ చేయవలసి ఉండగా, వరంగల్ మహా నగర పాలక సంస్థ (జీడబ్ల్యూఎమ్‌సీ) వసూలు చేసిన సెస్సు ₹5.28 కోట్లకు గానూ ₹4.81 కోట్లను జమ చేసింది, మిగిలిన ₹0.47 కోట్లు 2017-18 నుండి జమ చేయకుండా ఉంది. జమ చేయకపోవడానికి గల కారణాలు రికార్డుల నుండి తెలియరాలేదు, నగర పాలకసంస్థ నుంచి సమాధానం అందలేదు.

ఇంతేకాక మచ్చుకు తనిఖీ చేసిన జిల్లాల్లోని పీఏఓల (పనులు-ప్రాజెక్టులు) రికార్డుల పరిశీలనలో, 2017-22 మధ్య కాలంలో వసూలు చేసిన ₹96.82[20] కోట్ల సెస్సు మొత్తాన్ని (100 శాతం) జమ చేసినట్లుగా గమనించడమైంది. ఐతే మచ్చుకు తనిఖీ చేసిన జిల్లాల్లోని పీఏఓలు (పనులు-ప్రాజెక్టులు) సెస్సును జమ చేయడంలో జాప్యం చేసినట్లుగా గమనించడమైంది.

3.2.3 పనుల అంచనాలలో కార్మిక సెస్సుకు సంబంధించిన నిబంధనను నియమ విరుద్ధంగా ఏర్పాటు చేయడం

ప్రభుత్వ ఉత్తర్వుల (2009 డిసెంబర్) ప్రకారం, పనుల అంచనా వ్యయంలో ఒక శాతం కార్మిక సెస్సు మొత్తాన్ని మినహాయించి, దానిని నేరుగా గుత్తేదారుని నుండి వసూలు చేయాలి. ఇంతేకాక, సీడీఎమ్‌ఏ కూడా పని అంచనాలలో కార్మిక సెస్సుని చేర్చవద్దని 2017 డిసెంబర్, 2018 ఫిబ్రవరిలో ఆదేశించింది.

ఖమ్మం పురపాలక సంస్థ 2017-22 మధ్యకాలంలో చేసిన 414 పనులలో, మచ్చుకు తనిఖీ చేసిన 50 (12 శాతం) పనులకు గానూ, గుత్తేదారు బిల్లుల నుండి సెస్సును మినహాయించడానికి బదులు ఆరు పనుల అంచనాలో కార్మిక సెస్సు కోసం ₹5.11 లక్షల మొత్తాన్ని కేటాయించినట్లుగా గమనించడమైంది. ఫలితంగా గుత్తేదారునికి అదనపు చెల్లింపులు జరిగాయి. వివరాలు ***అనుబంధం-3.1***లో చూపడమైంది.

[20] పీఏఓ హన్మకొండ: ₹18.97 కోట్లు; హైదరాబాదు: ₹13.51 కోట్లు; కరీంనగర్: ₹32.40 కోట్లు; ఖమ్మం: ₹15.01 కోట్లు; రంగారెడ్డి: ₹16.93 కోట్లు

పనుల అంచనాలో కార్మిక సెస్సు అంశం కేటాయింపు విషయాన్ని అధికారుల దృష్టికి తేగా, పై పనులకు సంబంధించి సెస్సును సంబంధిత ఏజెన్సీల నుండి తుది బిల్లులో వసూలు చేస్తామని ఖమ్మం పురపాలక సంస్థ కార్యనిర్వాహక ఇంజనీరు తెలిపారు (2023 జూన్).

3.2.4 సెల్లార్లు, స్టిల్టుల నిర్మాణాలపై సెస్సును తక్కువగా విధించడం

ప్రభుత్వ ఉత్తర్వుల (2009 డిసెంబర్) ప్రకారం భవన నిర్మాణ పనుల అంచనా వ్యయంపై ఒక శాతం చొప్పున కార్మిక సెస్సును విధించాలి. రిజిస్ట్రేషన్ శాఖ ప్రొసీడింగ్స్ (2007 జూలై), తదుపరి సవరణల ద్వారా ఎప్పటికప్పుడు నిర్దేశించిన విధంగా ఒక చదరపు అడుగు (చ.అ.) రేట్ల ఆధారంగా మినహాయించిన మొత్తాన్ని లెక్కించాలి.

బండ్లగూడ జాగీర్ పురపాలక సంస్థ 2017-18 నుంచి 2021-22 మధ్య కాలంలో ఆమోదించిన 974 భవన ప్రణాళికలకు గాను 25 భవనాల అనుమతులకు సంబంధించి సమగ్ర పరిశీలన నిర్వహించడమైంది. 14 అనుమతులకు సంబంధించి (56 శాతం) భవన నిర్మాణ పనుల మొత్తం అంచనా వ్యయంలో సెల్లార్లు/స్టిల్టుల వ్యయాన్ని చేర్చకుండానే పనులు/ప్రాజెక్టుల అంచనా వ్యయాలను లెక్కించినట్లుగా తెలిసింది. ఫలితంగా ₹12.84 లక్షల సెస్సు తక్కువగా విధించడం జరిగింది (*అనుబంధం-3.2*).

2019-20 సంవత్సరంలో కార్మిక సెస్సు లెక్కింపు కోసం కొన్ని సందర్భాల్లో స్టిల్టు, సెల్లార్ల ఖర్చును నిర్మాణ వ్యయంలో సరిగ్గానే చేర్చడం జరిగిందని ఆడిట్ గమనించింది. ఇది సంబంధిత అధికారులకు నియమ నిబంధనలు స్పష్టంగా తెలియడాన్ని సూచిస్తుంది.

తదుపరి చర్య కోసం అన్ని కేసులను పరిశీలిస్తామని యూఎల్‌బీ తెలిపింది.

3.3 సెస్సు మదింపు

3.3.1 కార్మిక సెస్సును ప్రభుత్వ శాఖ మదింపు చేయకపోవడం

సెస్సు నియమాలలోని నియమం 6(1) ప్రకారం, ప్రతి యజమాని ఫారం-Iలో ఉన్న వివరాలను పని ప్రారంభించిన 30 రోజులలోపు మదింపు అధికారికి[21] సమర్పించాలి. సమాచారం అందుకున్న తర్వాత, నియమావళిలోని నియమం 7 ప్రకారం ఆరు నెలలు మించకుండా మదింపు ఉత్తర్వు జారీ చేయాలి. ఇంతేకాక మదింపు అధికారులు యూఎల్‌బీలు/యూడీఏల నుండి ప్రైవేటు నిర్మాణ యజమానులు/బిల్డర్లు మొదలైన వారి డేటాను సేకరించి, వారికి సెస్సు మదింపు నోటీసులు జారీ చేయాలి.

పైన పేర్కొన్న చట్టబద్ధమైన నిబంధనలకు విరుద్ధంగా, స్వీయ-మదింపులకు అనుమతినిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ (2010 ఆగష్టు) చేసింది. ఇంతేకాక, ఇంతేకాక, ఫిర్యాదుల వంటి విషయాలలో మినహా, ₹ఒక కోటి వరకు మదింపులకు ధ్రువీకరణను తప్పనిసరి చేయలేదు. తమకు అప్పగించిన బాధ్యతల్లో భాగంగా మదింపు అధికారులు యాదృచ్ఛిక నమూనా విధానం ఆధారంగా ఐదు శాతం స్వీయ-మదింపులను సరిచూడాలని ఉత్తర్వుల్లో సూచించింది.

మచ్చుకు తనిఖీ చేసిన జిల్లాల్లోని ప్రభుత్వ శాఖ రికార్డుల పరిశీలనలో ఈ కింది విషయాలు తెలిశాయి:

- యజమానులు ఫారం-Iతో పాటు స్వీయ-మదింపులను సమర్పించడం కోసం జారీ చేసిన ఉత్తర్వులలో నిబంధనలను పాటించని యజమానులపై ఎలాంటి శిక్షా నిబంధనను ప్రభుత్వం నిర్దేశించలేదు.
- మచ్చుకు తనిఖీ చేసిన జిల్లాలలో సంస్థల నుండి స్వీయ-మదింపులు అందలేదు.

---

[21] జీ.ఓ.ఎమ్ఎస్.సంఖ్య.3 కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగారాల శాఖ, తేదీ 2009 జనవరి 20 లో జారీ చేసిన నిబంధనల ప్రకారం కార్మిక శాఖ కమిషనర్, డిప్యూటీ కమిషనర్, సహాయక కమిషనర్లు మదింపు అధికారులుగా ఉంటారు.

- యజమానుల నుండి అవసరమైన ఫారమ్-I అందని కారణంగా, మదింపు అధికారులు ఎటువంటి మదింపు ఉత్తర్వులను జారీ చేయలేకపోయారు.

స్వీయ-మదింపులకు సంబంధించి, అవసరమైన ఫారమ్‌లు, స్వీయ-మదింపులు యజమానుల నుండి అందలేదని మచ్చుకు తనిఖీ చేసిన జిల్లాల్లోని మదింపు అధికారులు తెలిపారు (2023 మే). మదింపుదారుల కష్టాలను తగ్గించేందుకు స్వీయ-మదింపు ఉత్తర్వును జారీ చేసినట్లు కూడా తెలిపారు.

మదింపు అధికారుల సమాధానం సెస్సు నియమావళిలోని నియమం 7లోని నిబంధనలకు విరుద్ధంగా ఉంది. ఇది యజమాని నుండి ఫారమ్ Iలో సమాచారాన్ని స్వీకరించిన తర్వాత, మదింపు అధికారి అటువంటి సమాచారాన్ని పరిశీలించి, మదింపు ఉత్తర్వును రూపొందించాలని తెలుపుతుంది. స్వీయ-మదింపులను పొందడం కోసం ప్రభుత్వ శాఖ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల, మదింపు అధికారులు మదింపులు చేయలేకపోయారు.

3.3.2 నిధూ హెచ్చరిక నివేదికల (వీఏఎన్‌లు) ఆధారంగా సెస్సు మదింపు

సాధారణ పరిపాలన విభాగంలోని నిధూ, అమలు విభాగం కార్మిక సెస్సును చెల్లించనప్పుడు కార్మిక శాఖకు హెచ్చరిక నివేదికలను జారీ చేస్తుంది. ఈ హెచ్చరిక నివేదికలను, నిబంధనల పాటింపును పర్యవేక్షించడానికి, ఏదైనా ఎగవేసిన మొత్తాల చెల్లించేలా చూడడానికి ఉపయోగిస్తారు. వ్యత్యాశాలు ఉన్నప్పుడు, భవనాల నిర్మాణం కోసం ప్రణాళికను ఆమోదించిన అధికారులు జారీ చేసిన అనుమతులకు సంబంధించిన సమాచారాన్ని పొందుతారు. ఆ తర్వాత, ప్రభుత్వ ఉత్తర్వులకు అనుగుణంగా లెక్కించి, తదనుగుణంగా హెచ్చరిక నివేదికలను జారీ చేస్తారు. ఈ హెచ్చరిక నివేదికల ఆధారంగా, సెస్సు మొత్తాల వసూలు, చెల్లింపు కోసం కార్మిక శాఖ సంబంధిత అధికారులకు నోటీసులు జారీ చేస్తుంది.

చట్టంలోని సెక్షన్ 5, సెస్సు నియమావళిలోని నియమం 7 ప్రకారం, సమాచారం అందిన తేదీ నుండి ఆరు నెలలలోపు మదింపు అధికారి మదింపు ఉత్తర్వులను జారీ చేయాలి.

నిధూ హెచ్చరిక నివేదికలు, అంటే అందుకున్న హెచ్చరిక నివేదికలు, వసూలు చేసిన సెస్సు వంటి సమాచారాన్ని ప్రభుత్వ శాఖ సమర్పించలేదు. ఆడిట్ ఈ అంశాన్ని కార్మిక ఉపాధి శిక్షణ, కర్మాగారాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శికి తెలిపింది (2023 మార్చి). అయితే పరిపాలన శాఖ నుండి సమాచారం అందవలసి ఉంది (2024 ఏప్రిల్).

మొత్తం రాష్ట్రానికి సంబంధించిన సమాచారం లేకపోవడం వల్ల, మచ్చుకు తనిఖీ చేసిన జిల్లాల్లోని మదింపు అధికారుల నుండి పొందిన సమాచారాన్ని మాత్రమే విశ్లేషించడానికి ఆడిట్ పరిమితమైంది. మచ్చుకు తనిఖీ చేసిన జిల్లాలలో ఎంపిక చేసిన కార్యాలయాలలో 2009-10 నుండి 2021-22 వరకు సంవత్సరాల వారీగా జారీ చేసిన వీఏఎన్‌ల వివరాలు **పట్టిక-3.3**లో ఇవ్వడమైంది:

పట్టిక-3.3: మచ్చుకు తనిఖీ చేసిన జిల్లాలలో ఎంపిక చేసిన కార్యాలయాలకు జారీ చేసిన వీఏఎన్‌ల ప్రకారం సంస్థలు ఎగవేసిన సెస్సు వివరాలు

(₹ కోట్లలో)

సంవత్సరం	సంస్థల సంఖ్య	వసూలు చేయవలసిన సెస్సు మొత్తం	వసూలు చేసిన సెస్సు మొత్తం	వసూలులో కొరత	వసూలులో కొరత శాతం
2017-18కు ముందు	165	289.97	43.84	246.13	85%
2017-18	65	27.01	20.40	06.61	24%
2018-19	95	28.60	12.07	16.53	58%
2019-20	71	38.88	14.57	24.31	62%

2020-21	23	5.64	0.73	04.91	87%
2021-22	33	20.89	8.06	12.83	61%
మొత్తం	**452**	**410.99**	**99.67**	**311.32**	**76%**

మూలం: కార్మిక శాఖ అందించిన సమాచారం

సాధారణ పరిపాలన విభాగం జారీ చేసిన వీఏఎన్‌లపై కార్మిక శాఖ తీసుకున్న చర్యలు కింది విధంగా ఉన్నాయి:

- 452 సంస్థలకు గానూ 117 సంస్థల (26 శాతం) నుండి ₹69.09 కోట్ల (17 శాతం)సెస్సు మొత్తాన్ని పూర్తిగా వసూలు చేశారు (***అనుబంధం-3.3***).
- విధించిన సెస్సు ₹66.75 కోట్లకు గానూ 55 సంస్థల నుండి ₹30.58 కోట్ల సెస్సును పాక్షికంగా వసూలు చేసారు, ఈ సంస్థల నుండి ఇంకా ₹36.17 కోట్ల మొత్తం వసూలు చేయాల్సి ఉంది (***అనుబంధం-3.4***). ₹36.17 కోట్లసెస్సు వసూలు కావాల్సి ఉండగా,హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల నుండి ₹34.57 కోట్ల (96 శాతం)సెస్సు వసూలు కావాల్సి ఉంది (***అనుబంధం-3.5***).
- విధించిన మొత్తం ₹275.16 కోట్ల సెస్సుకు గానూ 280 సంస్థల నుండి ఎటువంటి సెస్సు వసూలు కాలేదు, మొత్తం సెస్సు బకాయిలో ఉంది (***అనుబంధం-3.6***). ఇందులో హన్మకొండ జిల్లాలోని 12 సంస్థల నుండి ₹229.94 కోట్లు (84 శాతం) రావాల్సి ఉంది (***అనుబంధం-3.7***).
- ₹4.91 కోట్లకు డిమాండు నోటీసులను సిద్ధం చేసినప్పటికీ, రంగారెడ్డి జిల్లాలో చిరునామా దొరకకపోవడంతో 34 సంస్థలకు వీటిని జారీ చేయలేదు (***అనుబంధం-3.8***).

3.3.3 రెవెన్యూ రికవరీ చట్టం, 1864 (ఆర్ఆర్ చట్టం, 1864) ను అమలు చేయకపోవడం

బీఓసీడబ్ల్యూడబ్ల్యూ సెస్సు చట్టంలోని సెక్షన్ 10, బీఓసీడబ్ల్యూడబ్ల్యూ సెస్సు నియమావళిలోని నియమం 13 ప్రకారం, మదింపు అధికారులు బాకీ ఉన్న మొత్తం, వసూలు చేయలేకపోయిన మొత్తాన్ని పేర్కొంటూ ఒక ధ్రువపత్రాన్ని సిద్ధం చేసి జిల్లా కలెక్టర్‌కు పంపాలి. జిల్లా కలెక్టర్ భూ రెవెన్యూ బకాయి ఉన్నట్లుగా యజమాని నుండి రికవరీ చేయవలసి ఉంటుంది.

ఆడిట్ ఈ కింది వాటిని గమనించింది:

- వీఏఎన్‌లలో గుర్తించి చెల్లింపు కోసం మదింపు ఉత్తర్వులను జారీ చేసిన 127 కేసులకు గానూ (సెస్సు మొత్తం: ₹50.52 కోట్లు), 44 కేసులలో (సెస్సు మొత్తం: ₹23.36 కోట్లు) సెస్సు మొత్తాన్ని వసూలు చేయవలసి ఉన్నా ఆర్ఆర్ చట్టం కింద సెస్సు వసూలు కోసం పంపలేదు (***అనుబంధం-3.9***).
- ఆర్ఆర్ చట్టం కింద ప్రతిపాదించిన మిగిలిన 83 కేసులకు గానూ (సెస్సు మొత్తం: ₹27.16 కోట్లు), ఒక సంస్థ పూర్తి సెస్సు మొత్తాన్ని ₹0.34 కోట్లు చెల్లించింది, రెండు సంస్థలు మొత్తం ₹0.41 కోట్ల వరకు పాక్షికంగా చెల్లింపు చేశాయి. ఆర్ఆర్ చట్టం కింద మిగిలిన ₹26.41 కోట్లను ఇప్పటికీ రాబట్టలేదు.

ఆర్ఆర్ చట్టం కింద సెస్సు రాబట్టుకొనేందుకు ప్రతిపాదించకపోవడం, ఆర్ఆర్ చట్టం కింద సెస్సు మొత్తాలను రాబట్టుకపోవడం వంటి అంశాలను ప్రభుత్వ శాఖ దృష్టికి తీసుకెళ్లినప్పుడు,సెస్సు మొత్తాలను రాబట్టడానికి చర్యలు తీసుకుంటామని, ఈ విషయాన్ని జిల్లా కలెక్టరు దృష్టికి తీసుకెళతామని తెలిపారు (2023 మే/ఆగస్టు).

ఈ విధంగా, 452 సంస్థల ద్వారా ₹410.99 కోట్ల సెస్సు ఎగవేతను గుర్తించినప్పటికీ, తగిన చర్యలు తీసుకోక పోవడం వల్ల కేవలం ₹99.67 కోట్లు పాక్షికంగా రాబట్టడం జరిగింది. మదింపు ఉత్తర్వులు జారీ చేసిన తర్వాత కూడా ₹311.32 కోట్ల మేర సెస్సు చెల్లింపులను ఎగవేసిన సంస్థలకు సంబంధించి రెవెన్యూ రికవరీ చట్టంను అమలు చేయకపోవడం దీనికి అదనంగా తోడైంది. ఇది భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ చర్యలపై ప్రభావం చూపింది.

3.4 సారాంశం

బోర్డు వద్ద పట్టణ స్థానిక సంస్థలు (యూఎల్‌బీ)/చెల్లింపులు-ఖాతాల అధికారి (పీఏఓ) వారీగా రావలసిన సెస్సు, వాస్తవంగా వసూలైన సెస్సు, బకాయిల వివరాలు లేవు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం జిల్లా సమన్వయ సంఘాల (డీసీసీలు) ద్వారా సమన్వయం జరగాలి. కానీ, అట్టి సమన్వయం లేకపోవడం వల్ల సెస్సు చట్టాన్ని అమలు చేయడంలో గణనీయమైన లోపాలు ఉన్నాయి. నమూనాగా తనిఖీ చేసిన ఏడు యూఎల్‌బీలు, ఒక పట్టణాభివృద్ధి సంస్థ (యూడీఏ) 2017-22 కాలంలో వసూలు చేసిన ₹164.25 కోట్లకు గానూ, ₹59.86 కోట్లను మాత్రమే బోర్డు ఖాతాలో జమ చేసారు. మిగిలిన ₹104.39 కోట్ల (64 శాతం) మొత్తం యూఎల్‌బీలు/యూడీఏ వద్దే ఉండిపోయింది. చట్టంలోని నిబంధనలకు విరుద్ధంగా, స్వీయ-మదింపులను అనుమతిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది (2010 ఆగస్టు). ఇంతేకాక, ఫిర్యాదుల వంటి విషయాలలో మినహా, ₹ఒక కోటి వరకు మదింపులకు ధ్రువీకరణను తప్పనిసరి చేయలేదు. శిక్షలు విధించే నిబంధనలు లేకపోవడం వల్ల, మదింపు అధికారులకు సంస్థల నుండి స్వీయ-మదింపులు అందలేదు. మచ్చుకు తనిఖీ చేసిన జిల్లాలలో, 452 సంస్థలు ఎగవేసిన ₹410.99 కోట్ల సెస్సుకు సంబంధించి సాధారణ పరిపాలన శాఖ (జీఏడీ) నుండి నిధూ హెచ్చరిక నివేదికలు (వీఏఎన్‌లు) ప్రభుత్వ శాఖకు అందాయి (2009-22). ఇందులో ప్రభుత్వ శాఖ ₹99.67 కోట్లను మాత్రమే రాబట్టుకుంది, ₹311.32 కోట్లు (76 శాతం) ఇంకా రాబట్టుకోవలసి ఉంది.

3.5 సిఫార్సు

- సంబంధిత అధికారులందరి నుండి పొందిన డేటాను సరిగా ఏకీకృతం చేయడం ద్వారా రావలసిన, వసూలైన, బాకీ ఉన్న సెస్సు మొత్తాలను గుర్తించేందుకు బోర్డు కేంద్రీకృత డేటా బేసును ఏర్పాటు చేయాలి.

భద్రత, ఆరోగ్య నిబంధనలు

అధ్యాయం 4

భద్రత, ఆరోగ్య నిబంధనలు

బీఓసీడబ్ల్యూ నియమావళి ప్రకారం, బీఓసీడబ్ల్యూ చట్టం కింద నమోదైన సంస్థలు, ఆ సంస్థల పని ప్రదేశంలో పనిచేసే బీఓసీ కార్మికుల భద్రత, ఆరోగ్యం కోసం వివిధ సౌకర్యాలను కల్పించాలి. ప్రమాదానికి గల కారణాలను గుర్తించడం మొదలైన వాటి కోసం భద్రతా సంఘాన్ని ఏర్పాటు చేసి సరైన వ్యక్తిగత రక్షణ పరికరాలను ఉపయోగించడంతోపాటు నిర్మాణ ప్రదేశాలలో సంక్షేమం, భద్రత, ఆరోగ్య సదుపాయాలను మెరుగుపరిచే చర్యలను సూచించాలి. సంస్థలు, బీఓసీడబ్ల్యూ నియమాల పాటింపు వివరాలను **పట్టిక-4.1**లో చర్చించడమైంది.

పట్టిక-4.1: సంస్థలు, బీఓసీడబ్ల్యూ నియమాల పాటింపు వివరాలు

సంస్థ	నియమం	ప్రయోజనం
యాభై (50) లేదా అంతకంటే ఎక్కువ మంది భవన నిర్మాణ కార్మికులను నియమించడం	నియమం 39	ప్రతి సంస్థ భవన కార్మికుల భద్రత, ఆరోగ్యానికి సంబంధించిన వ్రాతపూర్వక విధాన ప్రకటనను తయారు చేయాలి. దానిని భారత ప్రభుత్వ కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ డైరెక్టర్ జనరల్‌కి సమర్పించాలి. ఆ సంస్థ భద్రత, ఆరోగ్య విధానాన్ని అవసరమైన మేర తరచుగా సవరించాలి.
ఐదు వందల కన్నా ఎక్కువ మంది భవన నిర్మాణ కార్మికులను నియమించడం	నియమం 36	ప్రతి సంస్థ అత్యవసర కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసి డైరెక్టర్ జనరల్‌కు సమర్పించాలి. అగ్నిప్రమాదం, పేలుడు, కొండచరియలు విరిగిపడడం వల్ల భవన కార్మికుడు సమాధి కావడం, వరదలు, తుఫానులు, అగ్నిమాపక భద్రత, ఇతర ప్రకృతి వైపరీత్యాలు వంటి అత్యవసర పరిస్థితులను నిర్వహించడానికి ప్రణాళిక సిద్ధంగా ఉండాలి.
	నియమం 208	ప్రతి సంస్థ ప్రమాదం, సురక్షితంకాని పద్ధతులు, ఆరోగ్య వివత్తులకు గల కారణాలను గుర్తించడం, సరైన వ్యక్తిగత రక్షణ పరికరాలను ఉపయోగించడంతో సహా నిర్మాణ స్థలంలో సంక్షేమం, భద్రత, ఆరోగ్య సౌకర్యాలను మెరుగుపరచే చర్యలను సూచించేందుకు భద్రతా సంఘాన్ని[22] ఏర్పాటు చేయాలి. .
	నియమం 229	నిర్మాణ స్థలంలో అన్ని సమయాల్లో ప్రత్యేక వైద్య సేవ లేదా వృత్తిపరమైన ఆరోగ్య సేవ అందుబాటులో ఉండేలా ప్రతి సంస్థ చూడాలి. భవన కార్మికుల ఆరోగ్య స్థితి, వృత్తిపరమైన గాయాలు లేదా వ్యాధుల స్వభావం, కారణాల గురించి మూడు నెలలకు ఒకసారి డైరెక్టర్ జనరల్‌కు నివేదిక సమర్పించాలి, అలాంటి గాయం లేదా వ్యాధి పునరావృతం కాకుండా నిరోధించడానికి తీసుకున్న చర్యలను సమర్పించాలి.

మూలం: బీఓసీడబ్ల్యూ నియమాలు

పైన పేర్కొన్న భద్రత, ఆరోగ్య సౌకర్యాల లభ్యత, నిర్మాణ ప్రదేశాలలో సంభవించిన ప్రమాదాలు (ప్రాణాంతకం/ప్రాణాంతకం కానివి), బీఓసీ కార్మికుల మరణాలకు సంబంధించిన సమాచారం ప్రభుత్వ శాఖ అందించలేదు. మచ్చుకు తనిఖీ చేసిన జిల్లాల్లో, తనిఖీ మాడ్యూల్‌లో నిర్దిష్టమైన నిబంధన లేకపోవడం వల్ల, అధికారుల వద్ద సమాచారం అందుబాటులో లేదని, ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.

అయితే, తనిఖీ అధికారులు సమర్పించిన తనిఖీ నివేదిక నమూనాలో అగ్ని ప్రమాదం నుండి రక్షణ, కంటికి రక్షణ, మోటారు చుట్టూ వేసే కంచెకు సంబంధించి మాత్రమే భద్రతా చర్యల డేటాను నిర్ధారించే వెసులుబాటు ఉంది. తనిఖీ నివేదికలో ఇతర తనిఖీ సూచీలు లేనందున, చట్టంలోని నిబంధనల ప్రకారం కార్మికులకు ప్రత్యేక వైద్య సేవలను అందించడం, ప్రకృతి వైపరీత్యాలను నిర్వహించడానికి ప్రణాళిక మొదలైన సౌకర్యాల వివరాలను తనిఖీ అధికారులు నమోదు చేయడం లేదు.

---

22 సమాన సంఖ్యలో యజమానులు ఇంకా భవన కార్మికులతో యజమాని ఏర్పాటు చేయాలి

పని ప్రదేశాలలో బీఓసీ కార్మికుల ప్రయోజనం కోసం అవసరమైన అన్ని భద్రత, ఆరోగ్య ఏర్పాట్లు లభించేలా చూసే సరైన యంత్రాంగం ప్రభుత్వ శాఖ వద్ద లేకపోవడాన్ని ఇది సూచిస్తుంది.

4.1 సారాంశం

బీఓసీడబ్ల్యూ నియమాల ప్రకారం భద్రతా విధానం, అత్యవసర చర్యల ప్రణాళిక, భద్రత సంఘాల ఏర్పాటు, ప్రత్యేకవైద్య సేవల అవసరాలను ప్రభుత్వ శాఖ నిర్ధారించుకోలేదు. తనిఖీ అధికారులు సమర్పించిన తనిఖీ నివేదికలలో అగ్ని ప్రమాదాల నుండి రక్షణ, కంటి రక్షణ, మోటారు చుట్టూ వేసే కంచెకు సంబంధించి ఉన్న భద్రతా చర్యల డేటాను మాత్రమే నిర్ధారించుకునే వెసులుబాటు ఉంది.

4.2 సిఫార్సు

- బీఓసీడబ్ల్యూ చట్టంలోని నిబంధనల ప్రకారం నిర్మాణ ప్రదేశాలలో భద్రత, ఆరోగ్య సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చూసేందుకు ప్రభుత్వ శాఖ ఒక యంత్రాంగాన్ని రూపొందించాలి.

ఆర్థిక నిర్వహణ

అధ్యాయం 5

ఆర్థిక నిర్వహణ

5.1 నిధుల వనరులు

బీఓసీడబ్ల్యూ చట్టం, 1996లోని సెక్షన్ 24 ప్రకారం, భవన, ఇతర నిర్మాణ కార్మికుల 'సంక్షేమ నిధి (నిధి)'ని బోర్డు ఏర్పాటు చేయాలి. ఆ నిధిలో (i) కేంద్ర ప్రభుత్వం బోర్డుకు ఇచ్చిన ఏవైనా గ్రాంట్లు, ఋణాలు, (ii) లబ్ధిదారులు చేసిన అన్ని చందాలు, (iii) కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన ఇతర వనరుల నుండి బోర్డు అందుకున్న అన్ని మొత్తాలను జమ చేయాలి.

బీఓసీడబ్ల్యూ సెస్సు చట్టంలోని నిబంధనల ప్రకారం, వివిధ అధికారులు అనగా పీఏఓలు, స్థానిక సంస్థలు, అభివృద్ధి అధికారుల ద్వారా కార్మిక శాఖ సెస్సును విధించి[23], వసూలు చేయాలి. స్థానిక సంస్థ ద్వారా భవనం లేదా ఇతర నిర్మాణ పనులకు ఆమోదం పొందిన చోట, స్థానిక సంస్థ తప్పనిసరిగా ముందస్తుగా సెస్సును వసూలు చేయాలి. భవనాల ప్రణాళికలను ఆమోదించే సమయంలో స్థానిక సంస్థలు/అధికారులు నిర్మాణ అంచనా వ్యయంపై ఒక శాతం సెస్సుని, ప్రభుత్వ పనులకు సంబంధించి గుత్తేదారులకు చెల్లించిన బిల్లుల నుండి నిర్మాణ వ్యయంపై ఒక శాతం సెస్సును డ్రాయింగ్, డిస్బర్సింగ్ అధికారులందరు (డీడీఓలు) వసూలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది (2009 డిసెంబరు). సంబంధిత అధికారులు వసూలు చేసిన సెస్సును, వసూలు చేసిన 30 రోజులలోపు బోర్డుకు జమ చేయాలి. సెస్సు బోర్డుకు ప్రాథమిక వనరుగా ఉంటుంది. 2017-22 మధ్య కాలంలో చేసిన సెస్సు వసూళ్లు, ఇతర రాబడుల వివరాలు **పట్టిక-5.1** లో ఇవ్వడమైంది.

పట్టిక-5.1: 2017-22 కాలానికి సంబంధించిన సెస్సు వసూళ్లు, ఇతర రాబడుల వివరాలు

(₹ కోట్లలో)

సంవత్సరం	మొత్తం రాబడులు	వసూలు చేసిన సెస్సు	ఇతర రాబడులు[24]	మొత్తం రాబడులలో వసూలైన సెస్సు శాతం
2017-18	444.32	422.75	21.57	95%
2018-19	703.84	556.04	147.80	79%
2019-20	660.42	537.61	122.81	81%
2020-21	468.57	396.52	72.05	85%
2021-22	667.35	571.73	95.62	86%
మొత్తం	2944.5	2484.65	459.85	84%

మూలం: బోర్డు సమర్పించిన సమాచారం

[23] యజమాని వెచ్చించే నిర్మాణ వ్యయంలో రెండు శాతానికి మించకుండా ఒక శాతం కంటే తక్కువ కాని రేటుతో

[24] ఇతర రాబడులలో రిజిస్ట్రేషన్, పునరుద్ధరణ రుసుము, పొదుపు ఖాతాలపై వడ్డీ, ఫిక్సెడు డిపాజిట్లులపై వడ్డీ ఉంటాయి

5.2 బడ్జెటు తయారీ, నిధుల వినియోగం

బీఓసీడబ్ల్యూ సెస్సు చట్టంలోని సెక్షన్ 25 ప్రకారం, బోర్డు, అంచనా వేసిన రాబడులను, వ్యయాలను చూపుతూ, నిర్దేశించిన నమూనాలో ప్రతి ఆర్థిక సంవత్సరానికి బడ్జెటును తయారు చేసి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు పంపాలి.

ఈ నిధిని (i) బోర్డు తన విధులను నిర్వర్తించడానికి అయ్యే ఖర్చులు, (ii) బోర్డు సభ్యులు, అధికారులు, ఇతర ఉద్యోగుల జీతాలు, భత్యాలు, ఇతర వేతనాలు, (iii) బీఓసీడబ్ల్యూ చట్టంలోని లక్ష్యాలు, ప్రయోజనాల కోసం చేసే ఖర్చుల కోసం వినియోగించాలి. 2017-22 మధ్య కాలంలో సంవత్సరాల వారీగా బడ్జెటు అంచనాలు, ఖర్చుల వివరాలు పట్టిక-5.2లో ఇవ్వడమైంది.

పట్టిక-5.2: బోర్డు బడ్జెటు

(₹ కోట్లలో)

సంవత్సరం	ప్రారంభ నిల్వ	బడ్జెటు		వాస్తవం		అంచనా వ్యయం, వాస్తవ వ్యయంతో చూసినపుడు పొదుపు (కేటాయింపులకు గానూ శాతం)
		అంచనా వేసిన రాబడులు	కేటాయించిన వ్యయం (రాబడులలో శాతం)	రాబడులు (అంచనా వేసిన రాబడులలో శాతం)	వ్యయం (కేటాయించిన వ్యయంలో శాతం)	
		ఎ	బి	సి	డి	(బి-డి) *100/బి
2017-18	699.36	431.16	110.10 (26)	444.32 (103)	80.53 (73)	29.57 (27)
2018-19	1003.57	541.76	230.34 (43)	703.84 (130)	136.00 (59)	94.34 (41)
2019-20	----	బడ్జెట్ అంచనాలు లేవు	194.62*	660.42	150.48 (77)	44.14 (23)
2020-21	----		188.76*	468.57	127.32 (67)	61.46 (33)
2021-22	2365.70	619.06	330.20 (53)	667.35 (108)	200.70 (61)	129.50 (39)

మూలం: బోర్డు అందించిన సమాచారం

** కార్మిక శాఖ కమీషనరు కార్యాలయం చేసిన తాత్కాలిక కేటాయింపుల ప్రకారం బోర్డు అందించిన సమాచారం*

ఆడిట్ ఈ కింది వాటిని గమనించింది:

- ప్రతి సంవత్సరం బడ్జెట్‌ను రూపొందించాల్సి ఉన్నప్పటికీ, 2019-20, 2020-21 సంవత్సరాలకు బోర్డు బడ్జెటును తయారు చేయలేదు.
- పైన పేర్కొన్న సమాచారం ప్రకారం, సంక్షేమ పథకాలు, పరిపాలనా వ్యయాల కోసం కేటాయించిన నిధులు అంచనా వేసిన రాబడులలో 26 శాతం (2017-18), 53 శాతం (2021-22) మధ్య ఉన్నాయి.
- బడ్జెటులో వ్యయ కేటాయింపులకు సంబంధించి, సంక్షేమ పథకాలు, పరిపాలనా వ్యయాల వాస్తవ వ్యయం బడ్జెటు కేటాయింపులతో పోల్చితే 59 శాతం (2018-19), 73 శాతం (2017-18) మధ్య ఉన్నాయి.
- బడ్జెటు వ్యయంలో పొదుపు చేసింది 2019-20 లో 23 శాతం, 2018-19 లో 41 శాతం మధ్య ఉన్నాయి.

2017-18, 2018-19, 2021-22 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించిన బోర్డు వార్షిక బడ్జెట్‌లను సంబంధిత బోర్డు సమావేశాల్లో ఆమోదించినట్లుగా ప్రత్యేక ప్రధాన కార్యదర్శి తెలిపారు (2023 మార్చి). బోర్డు పాలకమండలి లేకపోవడం వల్ల 2019-20 లో, కోవిడ్-19 లాక్‌డౌన్ కారణంగా 2020-21 లో బడ్జెటును తయారు చేయలేదని బోర్డు తెలిపింది. ఆయా సంవత్సరాల్లో ఖర్చును కార్మిక శాఖ కమీషనరు ఆమోదంతోనే వెచ్చించినట్లుగా తెలిపారు.

కమీషనరు ఆమోదించిన తాత్కాలిక బడ్జెటును, బోర్డు ఏర్పాటు చేసిన తర్వాత ఆమోదిస్తామని కూడా బోర్డు హామీ ఇచ్చింది.

బడ్జెటు కేటాయింపులకు ప్రతిగా ఖర్చులో లోటుపై బోర్డు ఎటువంటి నిర్దిష్ట సమాధానం సమర్పించలేదు.

5.3 వసూలుకాని చెక్కులు - ₹51.47 కోట్లు

ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం (2009 డిసెంబరు), సెస్సు మొత్తాన్ని నిర్మాణ సంస్థలు, యూఎల్‌బీలు, ఇతర శాఖల నుండి ఆన్‌లైన్ ద్వారా లేదా చెక్కు/డిమాండు డ్రాఫ్టు ద్వారా బోర్డు అందుకోవాలి. కొన్ని సందర్భాల్లో, చెల్లింపులు సంబంధిత సెస్సు మదింపు, వసూలు చేసే అధికారుల ద్వారా జరుగుతాయి. చట్టంలోని నిబంధనల ప్రకారం, డీడీఓలు తాము అందుకున్న చెక్కులు లేదా డీడీల జాబితాను నమోదు చేయడానికి విలువైన వస్తువుల రిజిస్టర్‌ను నిర్వహించాలి. అంతేకాక గణాంక నిబంధనల ప్రకారం, చెక్కులు/ డ్రాఫ్టుల రూపంలో అందుకున్న సెస్సును భారతీయ రిజర్వు బ్యాంకు నిర్దేశించిన సమయం[25] లోపు బ్యాంకు ఖాతాలో జమ చేయాలి. మూడు నెలలలోపు వాటిని వసూలు కోసం సమర్పించకపోతే, అవి చెల్లక పోవడం/కాలం చెల్లినవిగా అయిపోతాయి. అటువంటి సందర్భాలలో వాటిని తిరిగి చెల్లుబాటులోకి తెచ్చుకోవాలి లేదా చెక్కును జారీ చేసిన సంబంధిత వ్యక్తి నుండి కొత్త చెక్కును తీసుకోవాలి. రికార్డుల పరిశీలనలో ఈ కింది విషయాలు వెల్లడయ్యాయి:

- **విలువైన వస్తువుల రిజిస్టరు లేకపోవడం:** బోర్డు అందుకున్న చెక్కులు, డిమాండు డ్రాఫ్టుల వివరాలను నమోదు చేయడంలో కీలకమైన విలువైన వస్తువుల రిజిస్టరును బోర్డు నిర్వహించలేదు.
- **సమన్వయ యంత్రాంగం లేకపోవడం:** వసూలు చేసిన సెస్సును సమన్వయం చేయడం, బకాయి ఉన్న మొత్తాలను గుర్తించడం, బోర్డు అందుకున్న నిరాకరించిన చెక్కులు/కాలం చెల్లిన డ్రాఫ్టులను తిరిగి పొందడం కోసం ఎగవేతదారులతో సంప్రదించడానికి బోర్డు వద్ద ఎటువంటి యంత్రాంగం లేదు.
- **నిరాకరించిన చెక్కులు / కాలం చెల్లిన డీడీలు:** బోర్డుకు సంబంధించిన 2023 ఫిబ్రవరి నాటి బ్యాంకు పట్టిక ప్రకారం మొత్తం ₹51.47 కోట్ల విలువైన 339 నిరాకరించిన చెక్కులు/కాలం చెల్లిన డీడీలు ఉన్నట్లు గమనించడమైంది. వాటిని పద్దులలో రాబడులుగా లెక్కించడం జరిగింది.

సంవత్సరాల వారీగా నిరాకరించిన చెక్కులు/కాలం చెల్లిన డీడీల వివరాలను **పట్టిక-5.3** ఇవ్వడమైనది.

పట్టిక-5.3: 2017-22 మధ్య కాలంలో బ్యాంకులు వాపసు చేసిన చెక్కులు/డీడీల వివరాలు

(₹ కోట్లలో)

సంవత్సరం	చెక్కులు/డీడీల సంఖ్య	మొత్తం
2017-18 కి ముందు	11	0.40
2017-18	89	1.26
2018-19	4	3.25
2019-20	94	43.32
2020-21	102	1.84
2021-22	39	1.40
మొత్తం	**339**	**51.47**

మూలం: బోర్డు సమర్పించిన సమాచారం

[25] 2012 ఏప్రిల్ నుండి బ్యాంకు పత్రం జారీ చేసిన తేదీ నుండి మూడు నెలలు (ఇది వరకు ఆరు నెలలకు బదులుగా)

పట్టిక-5.2లో చూపిన విధంగా, ₹51.47 కోట్ల విలువైన నిరాకరించిన చెక్కులు, కాలం చెల్లిన డిమాండు డ్రాఫ్టులకు గానూ ₹43.32 కోట్లు (84 శాతం) ఒక్క 2019-20 సంవత్సరానికి చెందినవి. కాగా ₹4.91 కోట్లు (10 శాతం) మునుపటి సంవత్సరాలు (2019 మార్చి వరకు) అంటే నాలుగు సంవత్సరాల కన్నా పాతవి. నిరాకరించిన చెక్కులను తిరిగి చెల్లుబాటులోకి తెచ్చుకోవడం కోసం బోర్డు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడాన్ని ఇది సూచిస్తుంది.

నిరాకరించిన చెక్కులకు చెందిన సమన్వయ ప్రక్రియ ఇంకా జరుగుతున్నదని బోర్డు తెలిపింది (2024 జనవరి).

నిర్దేశించిన గడువులోపు చెక్కులు/డిమాండు డ్రాఫ్టులను బోర్డు వసూలు చేయలేదని తెలుస్తోంది. దీని ఫలితంగా ₹51.47 కోట్ల ఆదాయ నష్టం జరిగింది.

5.4 నియమ విరుద్ధంగా ప్రకటనలపై ఖర్చు చేయడం

గౌరవనీయ సుప్రీంకోర్టు ఉత్తర్వు (2015 ఆగష్టు) ప్రకారం, భారత ప్రభుత్వ కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ, ప్రకటనల కోసం వసూలైన సెస్సు మొత్తం నుండి చేసిన ఖర్చు సరికాదని, ఖర్చు చేసిన మొత్తాన్ని తిరిగి సంక్షేమ నిధికి చెల్లించమని ఆదేశించింది (2016 జూన్). "సెస్సు నిధులు, కార్మికుల సంక్షేమం కోసం వాటి వినియోగం" కి సంబంధించిన మూడ్పై ఎనిమిదవ నివేదిక (2018 జూలై) లో కార్మిక స్థాయీ సంఘం, బీఓసీడబ్ల్యూ సెస్సు నిధి నుండి రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలు ప్రకటనల కోసం చేసిన ఖర్చును గుర్తించి, ప్రకటనలపై వెచ్చించిన మొత్తాలను ధ్రువీకరించి, సంబంధిత రాష్ట్ర సంక్షేమ బోర్డులలో జమ చేయాలని ఆదేశాలు జారీచేసింది.

2017-19 మధ్య కాలంలో ప్రకటనల కోసం బోర్డు ₹32.43 కోట్ల[26] మొత్తాన్ని వెచ్చించినట్లుగా పరిశీలనలో వెల్లడైంది. 2019-22 సంవత్సరాలకు సంబంధించిన వార్షిక పద్దులను సిద్ధం చేయకపోవడం, అవసరమైన సమాచారాన్ని అందించకపోవడం వల్ల, గౌరవనీయమైన సుప్రీం కోర్టు తీర్పుకు విరుద్ధంగా ప్రకటనల కోసం చేసిన ఖర్చును ధ్రువీకరించలేక పోవడం జరిగింది. నిధికి తిరిగి జమకు సంబంధించిన సమాచారం కూడా అందించలేదు.

కార్మికుల నమోదు, సంక్షేమ పథకాల గురించి అవగాహన కార్యక్రమాలను రూపొందించేందుకు అయ్యే పరిపాలనా ఖర్చుల కోసం భారతదేశ/రాష్ట్ర సంచిత నిధి నుండి తమకు వేరే ఆదాయ వనరు లేదని బోర్డు తెలిపింది (2024 జనవరి). బీఓసీ కార్మికులకు సంక్షేమ పథకాల గురించి అవగాహన కల్పించడం కోసం పత్రికలలో, ఎలక్ట్రానిక్ ప్రసార మాధ్యమాలలో ప్రకటనలు ఇవ్వడం తప్పనిసరి అని తెలిపింది.

గౌరవనీయ సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం బీఓసీ కార్మికుల సంక్షేమం కోసం ఉద్దేశించిన నిధుల నుండి అవగాహన కల్పించడానికి అయ్యే ఖర్చును చేయరాదని రాష్ట్ర ప్రభుత్వం అందించే నిధుల నుండి చేయాలనేది ఆడిట్ అభిప్రాయం.

5.5 కోవిడ్ సమయంలో బీఓసీడబ్ల్యూ నిధుల దారి మళ్లింపు

చట్టంలోని సెక్షన్ 22 ప్రకారం, బీఓసీ కార్మికుల సంక్షేమానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన ఏదైనా పథకానికి సాయంగా బోర్డు, స్థానిక సంస్థ లేదా ఎవరైనా యజమానికి రుణం లేదా రాయితీని మంజూరు చేయవచ్చు.

---

[26] 2017-18: ₹11.53 కోట్లు, 2018-19: ₹20.90 కోట్లు

అంతేకాక, భారత ప్రభుత్వ ఉత్తర్వులు (2016 జూన్), గౌరవనీయ సుప్రీంకోర్టు ఆదేశాల (2018 మార్చి) ప్రకారం, వసూలు చేసిన సెస్సును లబ్ధిదారుల సంక్షేమం కోసం మాత్రమే వినియోగించాలి.

నిబంధనలకు విరుద్ధంగా, ప్రభుత్వ ఆర్థిక శాఖ ఉత్తర్వుల (2020 ఏప్రిల్ 15, 2020 ఏప్రిల్ 20) ప్రకారం కోవిడ్-19 సమయంలో భవన, ఇతర నిర్మాణ కార్మికులతో సహా ప్రతి కార్మికుడికి ₹1500 (తెల్ల రేషన్ కార్డ్ కలిగినవారు) నగదు, 12 కిలోల బియ్యం పంపిణీ చేయడం కోసం, రెండు[27] విడతల్లో ₹1,004.82 కోట్ల అడ్వాన్సు మొత్తాన్ని పద్దు 8121-'సాధారణ, ఇతర రిజర్వు నిధి' కింద బోర్డు ప్రభుత్వానికి జమ చేసింది. ప్రభుత్వం అభ్యర్థించిన ఈ అడ్వాన్సు మొత్తాన్ని చెల్లించడం కోసం బోర్డు జాతీయ బ్యాంకుల నుండి ఆ బ్యాంకుల్లో తన ఫిక్స్‌డ్ డిపాజిట్ల హామీపై రుణాలను సేకరించింది. వివరాలు **పట్టిక-5.4** లో ఇవ్వడమైంది:

పట్టిక 5.4: నిధుల సేకరణ వివరాలు

(₹ కోట్లలో)

వివరాలు	మొత్తం
బ్యాంకు ఆఫ్ బరోడా, పంజాబ్ నేషనల్ బ్యాంకు, యూనియన్ బ్యాంకు నుండి పొందిన ఋణం	909.00
బ్యాంకు పొదుపు ఖాతా నుండి తీసుకున్న అంతర్గత వసరులు	95.82
మొత్తం	1004.82

మూలం: బోర్డు సమర్పించిన సమాచారం

రికార్డుల పరిశీలనలో ఈ కింది అంశాలు వెల్లడయ్యాయి:

- పౌరసరఫరాల శాఖ బోర్డుకు సమర్పించిన వ్యయ వివరాల ప్రకారం, నమోదైన బీఓసీ కార్మికుల కోసం 2021 మార్చి నాటికి ₹258.04 కోట్లు మాత్రమే వెచ్చించారు. అయితే, పౌరసరఫరాల శాఖ చేసిన ఖర్చులకు సంబంధించి అవసరమైన లబ్ధిదారుల డేటాతో పాటు వినియోగ ధ్రువపత్రాలను (యూసీలు) సమర్పించలేదు. ఇంతేకాక, వినియోగించని మొత్తం ₹746.78 కోట్లు 2023 జనవరి నాటికి బోర్డుకు వాపసు చేయలేదు.

- బీఓసీ కార్మికుల కోసం అడిగిన అడ్వాన్సు స్వభావం లేదా ఖచ్చితమైన అడ్వాన్సు మొత్తం గురించి ప్రభుత్వం నుండి వివరణ కోరకుండా బోర్డు ఫిక్స్‌డ్ డిపాజిట్లను తాకట్టు పెట్టి ₹909 కోట్ల ఋణాన్ని తీసుకుని, ఋణంపై 2022 మార్చి వరకు ₹8.18 కోట్ల వడ్డీని చెల్లించింది. ఫలితంగా దారి మళ్లించిన ₹746.78 కోట్ల మేరకు బోర్డు నిధులను రాష్ట్ర ప్రభుత్వం తిరిగి చెల్లించలేదు. బీఓసీ కార్మికుల కోసం నిధులను పూర్తిగా ఉపయోగించారా లేదా బీఓసీడబ్ల్యూ చట్టంలోని నిబంధనలకు విరుద్ధంగా మరేదైనా ప్రయోజనం కోసం ఉపయోగించారా అనే విషయాన్ని ఆడిట్ నిర్ధారించలేకపోయింది.

- రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు ఆ మొత్తాన్ని విడుదల చేసి ఖజానాలో జమ చేశామని బోర్డు సమాధానమిచ్చింది (2024 జనవరి), పౌరసరఫరాల శాఖతో సమన్వయం కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయని పేర్కొంది.

---

[27] 15.04.2020 నాటి మొదటి సూచన యూఓ నోట్ ఉత్తర్వులకు ప్రతిస్పందనగా - ₹334.94 కోట్లు, 20.04.2020 నాటి రెండవ సూచన యూఓ నోట్ ఉత్తర్వులకు ప్రతిస్పందనగా - ₹669.88 కోట్లు

ఈ విషయాన్ని ప్రభుత్వ కార్మిక శాఖ దృష్టికి తేగా, పారసరఫరాల శాఖతో వ్యయాన్ని సమన్వయం చేసి మిగిలిన నిధులను తిరిగి చెల్లిస్తామని తెలిపారు.

5.6 కార్మిక సెస్సు దారి మళ్లింపు

బీఓసీడబ్ల్యూ చట్టంలోని సెక్షన్ 11 ప్రకారం, బోర్డు నిధులను బీఓసీ కార్మికుల సంక్షేమం కోసం మాత్రమే వినియోగించాలి. తెలంగాణ రాష్ట్రంలోని రవాణా డ్రైవర్లు / హోంగార్డులు / పత్రికా రచయితల కోసం తెలంగాణ కార్మిక శాఖ సామాజిక భద్రతా పథకాన్ని అమలు చేస్తోంది. పథకం కింద, బీమా కంపెనీ ద్వారా లబ్ధిదారునికి ₹ ఐదు లక్షల ప్రమాద బీమాను అందించాలి. కేంద్ర ప్రభుత్వం తన సూచనలలో (2016 జూన్), సంక్షేమ బోర్డుల వద్ద అందుబాటులో ఉన్న నిధులను భవన నిర్మాణ కార్మికులు, వారి కుటుంబాల సంక్షేమం కోసం తప్ప మరే ఇతర ప్రయోజనాల కోసం రాష్ట్రం ఉపయోగించకూడదని ఆదేశించింది.

దీనికి సంబంధించి, తిరిగి చెల్లించే ప్రాతిపదికన బోర్డు నిధుల నుంచి బీమా ప్రీమియం మొత్తాన్ని విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది (2016 ఆగష్టు). దీని ప్రకారం, బోర్డు 2023 మార్చి వరకు ₹40.07 కోట్ల మొత్తాన్ని (2017 ఏప్రిల్‌కి ముందు కాలానికి సంబంధించి ₹11.13 కోట్ల బకాయితో సహా) కమీషనరుకు విడుదల చేసి, ₹15.50 కోట్ల మేర తిరిగి పొందింది. ఇంకా ₹24.57 కోట్ల బకాయి మిగిలి ఉంది.

తెలంగాణ కార్మిక శాఖ అడ్వాన్సు మొత్తాన్ని చెల్లించినట్లుగా బోర్డు తెలిపింది (2024 జనవరి). ₹24.57 కోట్ల మొత్తాన్ని ఇంకా వాపసు చేయవలసి ఉన్నందున బోర్డు సమాధానం ఆమోదయోగ్యంగా లేదు. అయితే, దీనికి నిదర్శనగా ఎటువంటి రుజువులను ఆడిట్‌కు సమర్పించలేదు. ఆ విధంగా, చట్టంలోని నిబంధనలకు విరుద్ధంగా బీఓసీ కార్మికులతో సంబంధం లేని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన పథకం కోసం, బోర్డు నిధులను దారి మళ్లించింది.

5.7 నోడల్ కార్యాలయాల పొదుపు ఖాతాలలో నిధులను ఉంచడం

2019 ఆగష్టుకి ముందు లబ్ధిదారులకు సహాయాన్ని అందజేయడం కోసం బోర్డు, నోడల్ అధికారులు అనగా డీసీఎల్‌లకు మొత్తాలను విడుదల చేసింది. కేంద్రీకృత చెల్లింపు వ్యవస్థను ప్రవేశపెట్టిన (2019 ఆగష్టు) తర్వాత, సంక్షేమ పథకాల కింద ఖర్చు చేయకుండా తమ బ్యాంకు ఖాతాల్లో ఉన్న మొత్తాలను వినియోగ ధ్రువీకరణ పత్రాలతో పాటు జమ చేయాలని బోర్డు నోడల్ అధికారులకు ఆదేశాలు జారీ చేసింది.
రికార్డుల పరిశీలనలో ఈ కింది అంశాలు వెల్లడయ్యాయి:

- ఖర్చు చేయని మొత్తాలను జమ చేయమని బోర్డు ఆదేశించినప్పటికీ (ఫిబ్రవరి 2022), అన్ని జిల్లాల్లోని నోడల్ అధికారుల పొదుపు ఖాతాలలో ₹6.41 కోట్ల మొత్తం (2023 మార్చి నాటికి) ఉండిపోయింది.

- మచ్చుకు తనిఖీ చేసిన మూడు జిల్లాలు, కరీంనగర్, హన్మకొండ, హైదరాబాదులలో, సూచనల జారీ చేసిన నాలుగు సంవత్సరాల తర్వాత కూడా అంటే 2023 మే/జూన్ తర్వాత కూడా బోర్డుకు వాపసు చేయని ₹80.80 లక్షల[28] మొత్తం నోడల్ అధికారుల వద్ద ఉంది.

ఖర్చు చేయని నిధుల వాపసు కోసం నోడల్ కార్యాలయాల ఖాతాలను సమన్వయం చేయడానికి చర్యలు చేపడతామని బోర్డు తెలిపింది (2024 జనవరి). ఆ విధంగా, బోర్డు నోడల్ అధికారుల వద్ద మిగిలి ఉన్న నిధులను పర్యవేక్షించక పోవడంతో, నిధులు బీఓసీడబ్ల్యూ సంక్షేమ నిధికి జమకాలేదు.

5.8 పీడీ ఖాతాలో నిధులు ఉండిపోవడం, వడ్డీ జమ చేయకపోవడం

2014 జూన్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన తర్వాత, ముసుపటి ఆంధ్ర ప్రదేశ్ భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు (ఏపీబీఓసీడబ్ల్యూడబ్ల్యూబీ) వద్ద వడ్డీ-నిచ్చే వ్యక్తిగత డిపాజిట్ (పీడీ) ఖాతాలో[29] మొత్తం ₹458.53 కోట్ల మేర ఉంది. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014 కింద తెలంగాణకు ఈ మొత్తంలో నుండి ₹191.11 కోట్లు కేటాయించారు. ఆ మొత్తాన్ని టీబీఓసీడబ్ల్యూడబ్ల్యూబీకి చెందిన పీడీ ఖాతాలో డిపాజిటు చేసారు. 2014 అక్టోబరులో తెలంగాణ ప్రభుత్వం తెలంగాణా వాటాలో 50 శాతం మేర ₹95.56 కోట్ల మొత్తాన్ని 2014 డిసెంబరు నుండి వినియోగించడానికి అనుమతించింది. 2019 మే నాటికి బోర్డు ₹71.72 కోట్లు తీసుకోగా ₹119.39 కోట్లు మిగిలి ఉంది. 2019 నుండి పీడీ ఖాతాను ఉపయోగించకపోవడంతో నిధులు నిరుపయోగంగా ఉన్నాయి. 2017 ఆగష్టులో, గౌరవనీయ సుప్రీం కోర్టు ధిక్కార పిటిషన్ (సి) సంఖ్య.52/2013 పై తీర్పునిస్తూ ముఖ్యంగా ఉత్తర్వులు వెలువడిన తేదీ నుండి రెండు వారాల్లోగా సంబంధిత సంక్షేమ బోర్డులకు మొత్తాలను బదిలీ చేయాలని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. సంక్షేమ బోర్డుల వద్ద ఉన్న నిధులను భవన నిర్మాణ కార్మికులు, వారి కుటుంబాల సంక్షేమం కోసం మినహా వేరే వాటి కోసం రాష్ట్రాలు వినియోగించకూడదని కూడా ప్రత్యేకంగా ఆదేశించింది (2016 జూన్).

గౌరవనీయ సుప్రీంకోర్టు నుండి స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ, ప్రభుత్వం ₹119.39 కోట్ల మొత్తాన్ని తన వద్దే ఉంచుకుంది, ఆ మొత్తాన్ని బోర్డుకు విడుదల చేయలేదు. అంతేకాక, ప్రభుత్వ ఉత్తర్వు (2012 జనవరి) ప్రకారం, పూర్తిగా చెల్లించే వరకు పీడీ ఖాతాలోని మొత్తాలపై తొమ్మిది శాతం వడ్డీని ప్రభుత్వం చెల్లించాల్సి ఉంటుంది.

బోర్డుకు నిధుల బదిలీపై సంబంధిత అధికారులతో చర్చిస్తామని బోర్డు తెలిపింది (2024 జనవరి).

5.9 ఏపీబీఓసీడబ్ల్యూడబ్ల్యూబీ నుండి రావలసిన బకాయిలు

రాష్ట్ర విభజన తర్వాత, ఆంధ్ర ప్రదేశ్ భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు (ఏపీబీఓసీడబ్ల్యూడబ్ల్యూబీ) నుండి ₹431.94 కోట్లు రావలసి ఉందని బోర్డు వార్షిక పద్దుల పరిశీలనలో వెల్లడైంది. బోర్డు ఈ మొత్తాన్ని 2024 జనవరి వరకు వసూలు చేయలేదు.

---

[28] డీసీఎల్ కరీంనగర్ ₹73.31 లక్షలు (2023 జూన్), డీసీఎల్ హన్మకొండ ₹3.51 లక్షలు (2023 మే), డీసీఎల్ హైదరాబాదు ₹3.98 లక్షలు (2023 మే)

[29] పద్దు 8342-ఇతర డిపాజిట్లు; 120-వివిధ డిపాజిట్లు; ఉప పద్దు (09) - భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు డిపాజిట్లు కింద పీడీ ఖాతా (నెం.309)

ఈ విషయాన్ని ఇప్పటికే రెండు రాష్ట్రాల మధ్య ప్రభుత్వ స్థాయిలో చేపట్టడం జరిగిందని, తీసుకున్న చర్యలను ఆడిట్‌కు తెలియజేస్తామని బోర్డు తెలిపింది (2024 జనవరి).

ఆ విధంగా, రాష్ట్ర విభజన జరిగి తొమ్మిదేళ్లు గడిచిన తర్వాత కూడా బోర్డు ₹431.94 కోట్లను బీఓసీ కార్మికుల సంక్షేమం కోసం వినియోగించలేకపోయింది.

ఏపీబీఓసీడబ్ల్యూడబ్ల్యూబీ నుండి అందని మొత్తం విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తేగా (2023 జూన్), ఎలాంటి సమాధానం సమర్పించలేదు (2024 ఏప్రిల్).

5.10 నమోదుకాని కార్మికుల కోసం నిధుల వినియోగం

బీఓసీడబ్ల్యూ చట్టం 1996లోని సెక్షన్ 2(బి) ప్రకారం, "లబ్ధిదారుడు" అంటే సెక్షన్ 12 కింద నమోదైన భవన నిర్మాణ కార్మికుడు అని అర్థం. అంతేకాక, చట్టంలోని సెక్షన్ 11 ప్రకారం ఈ చట్టం కింద లబ్ధిదారునిగా నమోదు చేసుకున్న ప్రతి భవన నిర్మాణ కార్మికుడు, ఈ చట్టం కింద బోర్డు తన నిధి నుండి అందించే ప్రయోజనాలకు అర్హులుగా ఉంటారు.

మునుపటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పైన పేర్కొన్న నిబంధనలకు విరుద్ధంగా, ఉద్యోగ సమయంలో పని ప్రదేశంలో ప్రమాదాలలో మరణించిన నమోదుకాని కార్మికుని కుటుంబానికి బోర్డు నిధుల నుండి ఆర్థిక సహాయం కోసం ఆదేశాలు జారీ చేసింది (2011 నవంబరు). తదనుసారం, బోర్డు 2018-22 మధ్యకాలంలో నమోదుకాని 27 మంది లబ్ధిదారులకు ₹18.95 లక్షల మొత్తాన్ని పంపిణీ చేసింది.

ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పని ప్రదేశంలో జరిగిన 'నమోదుకాని కార్మికుల' ప్రాణాంతక ప్రమాద కేసుల్లో చెల్లింపులు జరిగాయని బోర్డు తెలిపింది (2024 జనవరి). అటువంటి చెల్లింపులు చట్ట నిబంధనలకు విరుద్ధంగా ఉండడం వల్ల సమాధానం ఆమోదయోగ్యంగా లేదు.

ఆ విధంగా, బీఓసీ కార్మికులందరినీ నమోదు చేయడంలో అధికారులు వైఫల్యం చెందడం వల్ల ప్రమాదాల విషయంలో నమోదుకాని కార్మికులు వాస్తవ ప్రయోజనం (₹6,00,000) పొందలేకపోయారు, వారికి కేవలం ₹50,000 అల్ప సాయం మాత్రమే అందించడం జరిగింది.

5.11 అర్హులైన లబ్ధిదారులకు ప్రయోజనాలు అందించకపోవడం

డీసీఎల్, ఖమ్మం రికార్డుల పరిశీలనలో ఆడిట్ ఈ కింది వాటిని గమనించింది:

- 2018-19 సంవత్సరంలో, లబ్ధిదారులకు చెల్లించిన మొత్తాలలో విఫలమైన లావాదేవీలకు సంబంధించి ₹0.25 కోట్లు వివిధ కారణాల వల్ల డీసీఎల్, ఖమ్మం బ్యాంకు ఖాతాకు తిరిగి జమ అయ్యాయి.
- డీసీఎల్, ఖమ్మం లావాదేవీ విఫలమైన లబ్ధిదారుల నుండి అవసరమైన సమాచారాన్ని పొందేందుకు, వారి ఖాతాల్లో వారికి చెల్లించాల్సిన మొత్తాన్ని జమ చేయడానికి బదులు బోర్డు ఆమోదం లేకుండా ఇతర లబ్ధిదారుల క్లెయిములు చెల్లించడం కోసం బ్యాంకుకు తిరిగి జమ అయిన మొత్తాన్ని వినియోగించింది.

దీని ఫలితంగా, లావాదేవీలు విఫలమైన లబ్ధిదారులకు ప్రయోజనాలు అందకుండాపోయాయి.

ఆ లబ్ధిదారులను గుర్తించేందుకు కృషి చేస్తామని డీసీఎల్, ఖమ్మం తెలిపింది (2023 ఏప్రిల్). విఫలమైన లావాదేవీలకు సంబంధించి బోర్డు సమాధానం, అర్హులైన లబ్ధిదారులకు మొత్తాలను తిరిగి జమచేయడానికి తీసుకున్న చర్యల సమాచారం ఇంకా అందవలసి ఉంది (2024 ఏప్రిల్).

5.12 సారాంశం

బోర్డు 2019-21 సంవత్సరాలకు సంబంధించి బడ్జెటును రూపొందించలేదు. సంక్షేమ పథకాలపై ఖర్చు చేయడం కోసం కేటాయించిన నిధులు, అంచనా రాబడులలో 26 శాతం (2017-18), 53 శాతం (2021-22) మధ్య ఉన్నాయి. పర్యవేక్షణ యంత్రాంగం లేకపోవడం, బ్యాంకులతో సకాలంలో సమన్వయం చేయకపోవడం వల్ల నిరాకరించిన చెక్కులు/డిమాండు డ్రాఫ్టులను చెల్లుబాటులోకి తీసుకురావడం/ బ్యాంకులకు సమర్పించడం జరగని కారణంగా బోర్డు ₹51.47 కోట్ల ఆదాయాన్ని నష్టపోయింది. సెస్సు నిధుల నుండి ప్రకటనల ఖర్చులు చేయకూడదని గౌరవ సుప్రీం కోర్టు (2015 ఆగస్టు), భారత ప్రభుత్వ ఆదేశాలు (2016 జూన్) ఉన్నప్పటికీ, 2017-19 మధ్య కాలంలో బోర్డు ప్రకటనలపై ₹32.43 కోట్లు వెచ్చించింది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల (2020 ఏప్రిల్) ప్రకారం, బీఓసీ కార్మికులతో సహా కార్మికులకు కోవిడ్-19 సహాయ చర్యల కోసం బోర్డు ₹1,004.82 కోట్ల మొత్తాన్ని అడ్వాన్సుగా అందజేసింది. ఇందులో బీఓసీ కార్మికులపై ₹258.04 కోట్లు (2021 మార్చి) ఖర్చు చేయగా, 2023 జనవరి నాటికి మిగిలిన ₹746.78 కోట్లను బోర్డుకు వాపసు చేయలేదు. బోర్డు రాష్ట్ర ప్రాయోజిత సామాజిక భద్రతా పథకం కోసం ₹40.07 కోట్ల మొత్తాన్ని దారి మళ్లించింది. ఇందులో ₹15.50 కోట్లు వాపసు రాగా, 2023 మార్చి నాటికి ₹24.57 కోట్ల బకాయి ఉంది. 2014 జూన్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన తర్వాత, తెలంగాణ భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డుకు (టీబీఓసీడబ్ల్యూడబ్ల్యూబీ) ₹191.11 కోట్లు కేటాయించడం జరిగింది. 2019 మే నాటికి బోర్డు ₹71.72 కోట్ల మొత్తాన్ని తీసుకోగా, ఇంకా ₹119.39 కోట్ల మొత్తం మిగిలి ఉంది. ఈ మొత్తం బోర్డుకు విడుదల కాలేదు (2024 జనవరి). ఏపీబీఓసీడబ్ల్యూడబ్ల్యూబీ నుండి టీబీఓసీడబ్ల్యూడబ్ల్యూబీకు ₹431.94 కోట్ల మొత్తం రావలసి ఉంది. ఖర్చు చేయని మొత్తాలను జమ చేయమని బోర్డు ఆదేశించినప్పటికీ, నోడల్ అధికారుల పొదుపు ఖాతాలలో ₹6.41 కోట్ల మొత్తం (2023 మార్చి నాటికి) ఉండిపోయింది.

5.13 సిఫార్సులు

- బడ్జెటును వాస్తవ ప్రాతిపదికన తయారుచేయడం కోసం నిర్దేశించిన సమయంలో వార్షిక పద్దులను ఖరారు చేసేలా బోర్డు చర్యలు తీసుకోవాలి.
- నిర్ణీత గడువులోపు చెక్కులు/డీడీల వసూలుకూ, నిరాకరించిన చెక్కుల విషయంలో తగిన చర్యలకూ సమర్థవంతమైన పర్యవేక్షణ యంత్రాంగం ఉండేలా బోర్డు తక్షణ చర్యలు చేపట్టాలి.

అధ్యాయం 6

సంక్షేమ పథకాలు

పేజీలు 39-49

అధ్యాయం 6
సంక్షేమ పథకాలు

6.1 సంక్షేమ పథకాల అమలు

భవన, ఇతర నిర్మాణ కార్మికుల చట్టం, 1996లోని సెక్షన్ 22, భవన, ఇతర నిర్మాణ కార్మికులకు కొన్ని సంక్షేమ చర్యలు, సౌకర్యాలను అందించడానికి బోర్డుకు అధికారం ఇస్తుంది. తెలంగాణకు ప్రత్యేక బోర్డు ఏర్పడిన తర్వాత, బోర్డు తన సమావేశంలో (2015 మార్చి) రాష్ట్ర విభజనకు ముందు ఉన్న సంక్షేమ పథకాలను కొనసాగించాలని నిర్ణయించింది.

ఆడిట్ వ్యవధిలో (2017-22) బోర్డు ఇప్పటికే ఉన్న ఏడు పథకాలను కొనసాగించింది, అవి, ప్రాణాంతక ప్రమాద సహాయం, అంత్యక్రియల ఖర్చులు; ఆసుపత్రి సహాయం; వైకల్య సహాయం; వివాహ బహుమతి; ప్రసూతి ప్రయోజనం; సహజ మరణ సహాయం, అంత్యక్రియల ఖర్చులు; కృత్రిమ అవయవాలు. ప్రసూతి ప్రయోజనం పథకం కింద ప్రయోజనం, నమోదు పూర్తయిన 12 నెలల తర్వాత సభ్యులకు వర్తిస్తుంది, ఇతర పథకాలకు అలాంటి పరిమితి లేదు. నమోదైన కార్మికులకు అందుబాటులో ఉన్న సహాయం, అర్హతా షరతులు, పథకం-నిర్దిష్ట ప్రయోజనాల స్వభావం, వివరాలు తదుపరి పేరాల్లో వివరించడమైంది. ఇంతేకాక, సమయానుసారం ఆర్థిక సహాయాన్ని పెంచారు. 2017-22 మధ్య మొత్తం 14,83,107 మంది లబ్ధిదారులు నమోదైయ్యారు. పథకాల వివరాలు **పట్టిక -6.1**లో ఇవ్వడమైంది.

పట్టిక-6.1: అమలు చేసిన పథకాలు, అర్హత ప్రమాణాలు, ప్రయోజన మొత్తం వివరాలు

క్రమ సంఖ్య	పథకం పేరు	అర్హత	ప్రయోజన మొత్తం (₹)
1	ప్రాణాంతక ప్రమాద సహాయం, అంత్యక్రియల ఖర్చులు	నమోదైన భవన, ఇతర నిర్మాణ కార్మికుడు అక్కడికక్కడే చనిపోయినపుడు లేదా పని ప్రదేశంలో లేదా మరెక్కడైనా సంభవించిన ప్రమాదంలో తగిలిన గాయాల కారణంగా మరణించినపుడు వారి ప్రతినిధి/ఆధారపడినవారు/లీగల్ వారసులకు.	ప్రాణాంతక ప్రమాద సహాయం: ₹6.00 లక్షలు, అంత్యక్రియల ఖర్చులు: ₹0.30 లక్షలు.
2	ఆసుపత్రి (విపత్తు) సహాయం	ప్రమాదం లేదా మరణాంతక వ్యాధి కారణంగా ఆసుపత్రిలో చేరడం కోసం.	రోజుకు ₹300 (నెలకు ₹4,500, మూడు నెలల వరకు).
3	వైకల్య సహాయం	పని ప్రదేశంలో లేదా మరెక్కడైనా సంభవించే ప్రమాదం కారణంగా మొత్తం శాశ్వత వైకల్యం/పాక్షిక శాశ్వత వైకల్యానికి దారితీసే గాయాలను తట్టుకోవడం కోసం.	పాక్షిక వైకల్యం: ₹4.00 లక్షల వరకు, శాశ్వత వైకల్యం: ₹5.00 లక్షలు.
4	వివాహ బహుమతి	పెళ్లికాని మహిళా కార్మికులకు, నమోదైన భవన, ఇతర నిర్మాణ కార్మికుల ఇద్దరు కుమార్తెలకు ఆర్థిక సహాయం.	వివాహ బహుమతి: ₹30,000.
5	ప్రసూతి ప్రయోజనం	నమోదైన కార్మికురాలు, నమోదైన పురుష కార్మికుడి భార్య లేదా ఒక్కొక్కరికి రెండు ప్రసవాలకు లోబడి నమోదైన భవన, ఇతర నిర్మాణ పురుష లేదా ఆడ కార్మికుల ఇద్దరు కుమార్తెలకు.	ప్రసూతి ప్రయోజనం: ₹30,000.
6	సహజ మరణ సహాయం & అంత్యక్రియల ఖర్చులు	సహజ మరణం విషయంలో నమోదైన కార్మికుని ప్రతినిధి / ఆధారపడినవారు / చట్టపరమైన వారసుడు.	సహాయం: ₹1.00 లక్ష, అంత్యక్రియల ఖర్చులు: ₹30,000.

క్రమ సంఖ్య	పథకం పేరు	అర్హత	ప్రయోజన మొత్తం (₹)
7	కృత్రిమ అవయవాలు	పని ప్రదేశంలో లేదా మరెక్కడైనా జరిగిన ప్రమాదంలో నమోదైన నిర్మాణ కార్మికులు అవయవాలను కోల్పోవడం వల్ల వైకల్యం సంభవించడం.	వైకల్యం అవసరాన్ని బట్టి ఉపకరణం ధర.

మూలం: ప్రభుత్వ శాఖ వెబ్‌సైట్, ప్రభుత్వ ఉత్తర్వులు

6.2 క్లెయిముల ప్రాసెసింగ్ విధానం, కాలవ్యవధులు

పైనపేర్కొన్న సంక్షేమ పథకాల కింద ప్రయోజనం పొందేందుకు, నమోదైన కార్మికులు అవసరమైన పత్రాలతో[30] పాటు దరఖాస్తు ఫారమ్‌ను సంబంధిత సహాయ కార్మిక అధికారి (ఏఎల్ఓ)కి సమర్పించాలి. దరఖాస్తు స్వీకరించిన తర్వాత, ఏఎల్ఓ ఒక విచారణను నిర్వహించి సంబంధిత నోడల్ అధికారి (డీసీఎల్/ఏసీఎల్)కి నివేదిక సమర్పించాక వారు దానిని సమీక్ష కోసం జిల్లా పరిశీలన కమిటీ (డీఎన్‌సీ)కి సమర్పిస్తారు.

పరిశీలన తర్వాత, దరఖాస్తుదారుడు అర్హుడని గుర్తించినట్లయితే, ఆమోదించిన మొత్తాన్ని డీసీఎల్ లబ్ధిదారుని బ్యాంక్ ఖాతాకు విడుదల చేస్తుంది (2019 జూలై వరకు). ఆ తర్వాత కేంద్రీకృత చెల్లింపు వ్యవస్థను ప్రవేశపెట్టారు (2019 ఆగష్టు). దీనిలో డీసీఎల్ మంజూరు ఆధారంగా బోర్డు నేరుగా లబ్ధిదారుల ఖాతాకు మొత్తాన్ని విడుదల చేస్తుంది. బోర్డు జారీ చేసిన సూచనల (2019 జూలై) ప్రకారం, దరఖాస్తుదారులు తమ క్లెయిములను మీ-సేవా కేంద్రాల ద్వారా అవసరమైన పత్రాలతో సమర్పించాలి. ఈ కేంద్రాలు డేటాను బోర్డ్ పోర్టల్‌కు అప్‌లోడ్ చేస్తాయి. వాటిని ధృవీకరించడానికి, నోడల్ అధికారి మంజూరు చేయడానికి, సంబంధిత ఏఎల్ఓలకు యాక్సెస్ ఇస్తాయి.

బోర్డు సర్క్యులర్ (2019 జూలై) ప్రకారం, లబ్ధిదారుడు మీ-సేవ నుండి రసీదు అందుకున్న తర్వాత, వారు అసలు దరఖాస్తు, పత్రాల భౌతిక ప్రతిని తప్పనిసరిగా సంబంధిత ఏఎల్ఓకి సమర్పించాలి. అసలు దరఖాస్తును స్వీకరించి, పోర్టల్ ద్వారా యాక్సెస్ పొందిన తర్వాత, ఏఎల్ఓ విచారణను నిర్వహించి ఆమోదం కోసం సంబంధిత డీసీఎల్‌కి క్లెయిమును పంపుతారు. ఆమోదం పొందిన తర్వాత, లబ్ధిదారునికి చెల్లింపు విడుదల కోసం క్లెయిమును ఆన్‌లైన్‌లో బోర్డుకు పంపుతారు.

పట్టిక-6.2 లో చూపిన విధంగా లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాలకు ప్రయోజనాలను ఆన్‌లైన్‌లో విడుదల చేయడం కోసం దశల వారీగా సమయ పరిమితులను వివరిస్తూ, సహాయ కార్మిక అధికారులు, నోడల్ అధికారుల కోసం బోర్డు 2018 అక్టోబరులో నిర్దిష్ట కాలవ్యవధులను ఏర్పాటు చేసింది.

పట్టిక -6.2: క్లెయిములను ప్రాసెస్ చేయడానికి కాలవ్యవధులు

క్రమ సంఖ్య	చేయవలసిన ప్రాసెస్	కాలవ్యవధి
1	దరఖాస్తును స్వీకరించిన తేదీ నుండి ఏఎల్ఓ ద్వారా పోర్టల్‌లో ధృవీకరణ / విచారణ / అప్‌లోడ్ కోసం	7 రోజులు
2	ఆ తర్వాత నోడల్ అధికారి పరిశీలన, ఆమోదం కోసం	3 రోజులు
3	ఆ తర్వాత లబ్ధిదారుల జాబితాతో పాటు సంబంధిత బ్యాంకుకు క్లెయిమ్ మొత్తాన్ని ఆన్‌లైన్‌లో బదిలీ చేయడానికి	3 రోజులు
4	ఆ తర్వాత నోడల్ అధికారి పంపిన లబ్ధిదారుల జాబితా ప్రకారం బ్యాంకు ద్వారా లబ్ధిదారుల ఖాతాకు మొత్తాన్ని జమ చేయడం కోసం	1 రోజు

మూలం: బోర్డు అందించిన సమాచారం

30 నమోదైన కార్మికుని ఆధార్ కార్డ్ , రేషన్ కార్డ్, గుర్తింపు కార్డు జిరాక్స్ కాపీలు, అవసరమైన చోట ఫోటోలు మొదలైనవి, క్లెయిమ్ స్వభావాన్ని బట్టి ఇతర పత్రాలు.

2018-22 మధ్య కాలంలో పథకం వారీగా స్వీకరించిన, పంపిణీ చేసిన, పెండింగ్‌లో ఉన్న క్లెయిముల వివరాలు పట్టిక-6.3 లో ఇవ్వడమైంది.

పట్టిక-6.3: 2018-22 మధ్య పథకాల వారీగా క్లెయిముల వివరాలు

క్రమ సంఖ్య	పథకం పేరు	అందుకున్న క్లెయిముల సంఖ్య	తిరస్కరించిన క్లెయిముల సంఖ్య	పంపిణీ చేసినవి		పెండింగులో ఉన్న క్లెయిములు
				క్లెయిముల సంఖ్య	మొత్తం (₹ కోట్లలో)	
	సమోదైన కార్మికులు					
1	సహజ మరణం, అంత్యక్రియల ఖర్చులు	27426	2809	14269	176.95	10348
2	ప్రమాదం కారణంగా మరణం, అంత్యక్రియల ఖర్చులు	3392	486	1849	116.00	1057
3	వివాహ బహుమతి	34682	1997	21378	63.99	11307
4	ప్రసూతి ప్రయోజనం	70950	4275	45170	135.13	21505
5	అంగవైకల్యం					
ఎ)	మొత్తం శాశ్వత వైకల్యం	51	12	25	0.98	14
బి)	50%, అంతకన్నా ఎక్కువ పాక్షిక శాశ్వత వైకల్యం	232	39	106	2.75	87
సి)	26% నుండి 49% వరకు పాక్షిక శాశ్వత వైకల్యం	42	8	6	0.11	28
డి)	25% వరకు పాక్షిక శాశ్వత వైకల్యం	29	18	0	0	11
ఇ)	కృత్రిమ అవయవాల మంజూరు	13	7	2	0.002	4
6	ఆనుపత్రిలో చేరిన క్లెయిము కోసం దరఖాస్తు	2037	468	904	1.10	665
	నమోదు కాని కార్మికులు					
7	నమోదుకాని కార్మికులు ప్రమాదవశాత్తు మరణించడం	54	6	27	0.19	21
		138908	**10125**	**83736**	**497.20**	**45047**

మూలం: బోర్డు అందజేసిన సమాచారం

సమాచారాన్ని పరిశీలించినపుడు ఈ కింది విషయాలు తెలిశాయి:

- అన్ని పథకాలలో 2018-19 నుండి 2021-22 వరకు వచ్చిన మొత్తం 1,38,908 క్లెయిములలో, 10,125 (7 శాతం) క్లెయిములను తిరస్కరించారు.
- తిరస్కరించిన క్లెయిములలో, సహజ మరణ క్లెయిముల కింద 2,809 మంది దరఖాస్తుదారులు తమను తాము మరణించిన నమోదైన బీఓసీ కార్మికుల ప్రతినిధులగా / ఆధారపడినవారుగా / చట్టపరమైన వారసులుగా క్లెయిమ్ చేసుకున్నట్లుగా గమనించడమైంది. అయితే, క్లెయిముల తిరస్కరణకు సంబంధించి దరఖాస్తుదారులకు తెలియజేసిన సమాచారం రికార్డులలో లేదు.

క్లెయిముల తిరస్కరణకు గల నిర్దిష్ట కారణాలను బోర్డు నుండి కోరినప్పుడు (2023 అక్టోబరు), బోర్డు ఎటువంటి సమాధానం సమర్పించలేదు (2024 ఏప్రిల్).

6.3 క్లెయిముల ప్రాసెసింగ్‌లో ఆలస్యం

2022 డిసెంబరు చివరి వరకు, బోర్డు అందించిన సమాచారం ప్రకారం, మొత్తం 1,38,908 క్లెయిములకు గానూ 83,736 క్లెయిములను పంపిణీ చేసినట్లు, 10,125 క్లెయిములు తిరస్కరించినట్లు, మిగిలిన 45,047 క్లెయిములు వివిధ స్థాయిలలో పెండింగ్‌లో ఉన్నట్లుగా గమనించడమైంది.

బోర్డు అందించిన డేటా డంపు లో 9,863 కేసులకు సంబంధించి క్లెయిమును సమర్పించిన తేదీ, పంపిణీ చేసిన తేదీ సమాచారం అందుబాటులో లేకపోవడం వల్ల, **చార్టు** -6.1 చూపిన విధంగా 83,736 క్లెయిములకు గానూ 73,873 క్లెయిములకు సంబంధించిన ఆలస్యాలను ఆడిట్ విశ్లేషించగలిగింది.

చార్టు -6.1: క్లెయిములను పంపిణీ చేయడానికి తీసుకున్న సమయం వివరాలు



మూలం: బోర్డు అందించిన డేటా డంపు

- 73,873 క్లెయిములకు గానూ, 2,740 (నాలుగు శాతం) క్లెయిములను మాత్రమే 14 రోజుల నిర్ణీత వ్యవధిలో పంపిణీ చేసారు.
- 50 శాతం క్లెయిములు అంటే 34,041 క్లెయిములను ఒక నెల నుండి ఆరు నెలల వరకు సమయం తీసుకుని పంపిణీ చేసారు; మరో 46 శాతం క్లెయిములను 181 రోజుల నుండి ఒక సంవత్సరంపైన వ్యవధి తరువాత పంపిణీ చేసారు.

మీ-సేవలో సమర్పించిన క్లెయిములలోని సంపూర్ణతను మీ-సేవ ఆపరేటర్‌లు తనిఖీ చేయడంలేదని, ఏఎల్‌ఓ ద్వారా ధృవీకరణ సమయంలో మాత్రమే అది తెలుస్తుందని బోర్డు తెలిపింది (2024 జనవరి). దీనిని దృష్టిలో ఉంచుకుని, క్లెయిముల ప్రాసెసింగ్‌లో జరిగిన జాప్యం కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు సమర్పించిన తేదీని తీసుకోలేమని తెలిపింది.

క్లెయిములలో ఎక్కువ భాగం (96 శాతం) నిర్ణీత 14 రోజుల వ్యవధికి మించి పంపిణీ చేయడం వల్ల సమాధానం ఆమోదయోగ్యంగా లేదు.

6.3.1 మచ్చుకు తనిఖీ చేసిన జిల్లాలలో క్లెయిముల పరిష్కారం

2017-22 మధ్య కాలంలో మచ్చుకు తనిఖీ చేసిన జిల్లాల్లో, మచ్చుకు తనిఖీ చేసిన 441 క్లెయిములకు గానూ, 261 క్లెయిములను పరిష్కరించినట్లు, 119 క్లెయిములు ఒక నెల నుండి నాలుగు సంవత్సరాలుగా ఆమోదం కోసం పెండింగ్‌లో ఉన్నట్లు, 61 క్లెయిములను తిరస్కరించినట్లుగా ఆడిట్ గమనించింది. జిల్లాల వారీగా వివరాలను **పట్టిక-6.4** లో ఇవ్వడమైంది.

పట్టిక-6.4: మచ్చుకు తనిఖీ చేసిన జిల్లాల్లో పరిష్కరించిన క్లెయిముల వివరాలు

జిల్లా	మొత్తం సర్వే చేసినవి	పరిష్కరించిన క్లెయిములు	తిరస్కరించిన క్లెయిములు	పెండింగ్‌లో ఉన్న క్లెయిములు
హన్మకొండ	91	58	8	25
హైదరాబాదు	90	47	07	36
కరీంనగర్	90	62	3	25
ఖమ్మం	90	42	29	19
రంగా రెడ్డి	80	52	14	14
మొత్తం	441	261	61	119

మూలం: బెలి-సర్వే

పరిష్కరించిన 261 క్లెయిములకు గానూ, 241 క్లెయిములను ఒక రోజు నుండి 1,112 రోజుల (మూడు సంవత్సరాలు) వరకు ఆలస్యంతో పరిష్కరించారు. పరిశీలించిన, మంజూరు చేసిన, పెండింగ్‌లో ఉన్న క్లెయిముల వివరాలను **చార్టు-6.2** లో ఇవ్వడమైంది.

చార్టు-6.2: మచ్చుకు తనిఖీ చేసిన జిల్లాలలో క్లెయిముల పరిష్కారంలో జాప్యం



మూలం: కార్మిక శాఖ అందించిన సమాచారం

మచ్చుకు తనిఖీ చేసిన జిల్లాలలోని ఎంపిక చేసిన కార్యాలయాలలో, ఆమోదం కోసం 119 క్లెయిములు ఒక నెల నుండి నాలుగు సంవత్సరాల కంటే ఎక్కువ కాలం పెండింగ్‌లో ఉన్నాయి. జిల్లాల వారీగా, పథకాల వారీగా పెండింగ్‌లో ఉన్న క్లెయిములను **పట్టిక-6.5**లో ఇవ్వడమైంది.

పట్టిక-6.5: మచ్చుకు తనిఖీ చేసిన జిల్లాలలోని ఎంపిక చేసిన కార్యాలయాల్లో పెండింగ్‌లో ఉన్న క్లెయిముల వివరాలు

పథకాల పేరు							
జిల్లా పేరు	ప్రమాదం కారణంగా మరణం మరియు అంత్యక్రియల ఖర్చులు	సహజ మరణం మరియు అంత్యక్రియల ఖర్చులు	వివాహ బహుమతి	ప్రసూతి ప్రయోజనం	ఆసుపత్రి సహాయం	అంగవైకల్యం	మొత్తం
కరీంనగర్	3	5	1	2	9	5	25
రంగారెడ్డి	4	2	0	2	3	3	14
హన్మకొండ	5	5	3	4	4	4	25
ఖమ్మం	3	3	3	5	1	4	19
హైదరాబాదు	5	6	4	7	6	8	36
మొత్తం	20	21	11	20	23	24	119

మూలం: బోర్డు అందించిన సమాచారం

క్లెయిముల ప్రక్రియ ఆలస్యం కావడం వల్ల సంక్షేమ పథకం లక్ష్యం దెబ్బతింది.

ఈ విషయాన్ని పరిశీలిస్తామని కరీంనగర్, హన్మకొండ జిల్లాల నోడల్ అధికారులు తెలిపారు (2023 మే/జూన్). దరఖాస్తుదారులు భౌతిక ప్రతులను సమర్పించకపోవడం, పత్రాల పరిశీలన కోసం ఏఎల్ఓలు తీసుకున్న సమయం, అవసరమైన పత్రాలు అందుబాటులో లేకపోవడం, సాధారణ సిబ్బంది అందుబాటులో లేకపోవడం మొదలైన వాటి వల్ల క్లెయిముల ప్రాసెసింగ్‌లో జాప్యం జరిగిందని హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల నోడల్ అధికారులు తెలిపారు (2023 మే). మచ్చుకు తనిఖీ చేసిన మిగిలిన జిల్లాల నోడల్ అధికారులు క్లెయిముల పెండింగ్‌కు గల నిర్దిష్ట కారణాలను తెలియజేయలేదు.

6.4 విచారణ నివేదిక లేకుండా క్లెయిములను పంపిణీ చేయడం

బోర్డు సమయానుసారం జారీ చేసిన ఉత్తర్వులకు అనుగుణంగా, అవసరమైన ధ్రువపత్రాలతో పాటు దరఖాస్తులను స్వీకరించిన తర్వాత, సహాయ కార్మిక అధికారి (ఏఎల్ఓ) విచారణ జరిపి, క్లెయిమ్ మంజూరు కోసం సంబంధిత నోడల్ అధికారికి నివేదికను సమర్పించాలి.

మచ్చుకు తనిఖీ చేసిన కరీంనగర్, ఖమ్మం రెండు జిల్లాలలో విచారణ నివేదికలను పొందకుండా లేదా దరఖాస్తు తేదీకి ముందు జారీ చేసిన విచారణ నివేదికతో 15 క్లెయిములను మంజూరు చేసినట్లుగా ఆడిట్ గమనించింది. ఈ దిగువ వివరించిన విధంగా ₹16.54 లక్షల మొత్తాన్ని పంపిణీ చేసారు:

- కరీంనగర్ జిల్లాలో, అవసరమైన విచారణ నివేదికలను పొందకుండానే 10 మంది లబ్ధిదారులకు ₹12.13 లక్షలు పంపిణీ చేసారు (***అనుబంధం-6.1***).
- ఖమ్మం జిల్లాలో, అవసరమైన విచారణ నివేదికలు లేకుండానే ముగ్గురు లబ్ధిదారులకు ₹3.10 లక్షలు చెల్లించారు (***అనుబంధం-6.1***). ఇద్దరు లబ్ధిదారుల విషయంలో, విచారణ నివేదికలు దరఖాస్తు తేదీ కన్నా ముందు తేదీలో ఉన్నాయి. వీటిలో ₹1.31 లక్షల మొత్తాన్ని పంపిణీ చేసారు (***అనుబంధం-6.2***).

ఈ విషయాన్ని పరిశీలిస్తామని కరీంనగర్ నోడల్ అధికారి సమాధానం ఇచ్చారు (2023 మే). ఖమ్మం నోడల్ అధికారి ఎటువంటి నిర్దిష్టమైన సమాధానాన్ని సమర్పించలేదు. అవసరమైన ధ్రువపత్రాలతో కూడిన వివరణాత్మక సమాధానాన్ని విడిగా సమర్పిస్తామని బోర్డు తెలిపింది (2024 జనవరి).

6.5 మచ్చుకు తనిఖీ చేసిన జిల్లాల్లో నియమ విరుద్ధంగా చెల్లింపులు

మచ్చుకు తనిఖీ చేసిన జిల్లాల్లోని దరఖాస్తుల పరిశీలనలో ఈ కింది విషయాలు వెల్లడయ్యాయి:

ఎ) మరణించిన తేదీ తర్వాత లబ్ధిదారుడిని నమోదు చేయడం, లబ్ధిదారుడికి మొత్తాన్ని పంపిణీ చేయడం: ఖమ్మం జిల్లాలో, ఖమ్మం నగరపాలక సంస్థ జారీ చేసిన మరణ ధ్రువపత్రం ప్రకారం, 2016 సెప్టెంబరు 24న భవన, ఇతర నిర్మాణ కార్మికుడు మరణించాడు. అయితే, ప్రభుత్వశాఖ అతన్ని 2019 డిసెంబరు 7న, అంటే ఆ వ్యక్తి మరణించిన మూడు సంవత్సరాల తర్వాత కార్మికుడిగా నమోదు చేసింది. తరువాత ఆ వ్యక్తి ప్రతినిధి, మరణించిన తేదీని 2019 డిసెంబరు10గా చూపుతూ బూర్గంపాడు గ్రామ పంచాయితీ జారీ చేసిన మరొక మరణ ధ్రువపత్రాన్ని జతచేసి క్లెయిమ్ దరఖాస్తును సమర్పించారు (2020 ఫిబ్రవరి 7). 2020 ఫిబ్రవరి 7నాటి దరఖాస్తు ఆధారంగా, ప్రభుత్వశాఖ 2020 మార్చిలో ₹1.30 లక్షలు మంజూరు చేసి ఆ వ్యక్తి ప్రతినిధికి పంపిణీ చేసింది.

బి) ప్రమాదం జరిగిన తేదీ తర్వాత లబ్ధిదారుడిని నమోదు చేయడం, ప్రతినిధికి మొత్తాన్ని పంపిణీ చేయడం: హన్మకొండ జిల్లాలో, 2018 డిసెంబరు 08నాటి ఎఫ్ఐఆర్ ప్రకారం, వ్యవసాయం, బోరు మోటారు మెకానిక్‌గా గుర్తించిన వృత్తిని కలిగి ఉన్న ఒక వ్యక్తి (ఎఎల్‌టిహెచ్‌ఎంకెడీ/2018/09401) 2018 డిసెంబరు 4న ప్రమాదానికి గురయ్యాడు. అయితే, అతన్ని 2018 డిసెంబరు 5న అంటే ప్రమాదం జరిగిన తేదీ తర్వాత భవన, ఇతర నిర్మాణ కార్మికునిగా నమోదు చేయడం జరిగింది. ఆ వ్యక్తి 2018 డిసెంబరు 7న మరణించాడు. 2019 అక్టోబరులో ఆ వ్యక్తి ప్రతినిధికి బోర్డు ₹6.30 లక్షల చెల్లింపు చేసింది. భవన, ఇతర నిర్మాణ కార్మికుల చట్టం కింద ప్రయోజనం పొందే స్పష్టమైన ఉద్దేశ్యంతో, అదీ సంఘటన జరిగిన తర్వాత ఆ వ్యక్తిని నియమ విరుద్ధంగా భవన, ఇతర నిర్మాణ కార్మికునిగా నమోదు చేసినట్లుగా స్పష్టమైంది. ఈ విషయాన్ని పరిశీలిస్తామని హన్మకొండ డీసీఎల్ సమాధానం ఇచ్చారు (2023 జూన్).

అవసరమైన ధ్రువపత్రాలతో కూడిన వివరణాత్మక సమాధానాన్ని విడిగా సమర్పిస్తామని బోర్డు తెలిపింది (2024 జనవరి).

6.6 వివిధ పథకాలలో అనుమానాస్పదంగా రెండు సార్లు చెల్లించడం

2017-22 సంవత్సరాలకు సంబంధించి బోర్డు అందజేసిన క్లెయిముల డేటా ప్రకారం, అవే సంఘటనలకు సంబంధించి లబ్ధిదారులు ఒకటి కంటే ఎక్కువ జిల్లాల్లో క్లెయిములు చేసినట్లుగా గమనించడమైంది. వాటిని విశ్లేషించినపుడు ఈ కింది విషయాలు వెల్లడయ్యాయి:

- ఎనిమిది క్లెయిములకు సంబంధించి మరణ క్లెయిముల ప్రతినిధులు/ఆధారపడినవారికి రెండుసార్లు చెల్లించడం జరిగింది. పైన పేర్కొన్న లబ్ధిదారులలో, లబ్ధిదారులు వివిధ ఏఎల్‌ఓలతో ఒకటి కంటే ఎక్కువ జిల్లాల్లో నమోదు చేయించుకున్నారు. సంబంధిత అధికారుల నుండి పొందిన మరణ ధ్రువపత్రాలతో, వారి ప్రతినిధులు రెండు ప్రదేశాలలో వారి ప్రమాద/సహజ మరణాల క్లెయిములను సమర్పించారు. ఈ లబ్ధిదారుల ప్రతినిధులు / ఆధారపడినవారికి ₹0.81 కోట్లు చెల్లించడం జరిగింది (***అనుబంధం-6.3***).
- లబ్ధిదారులు వివిధ జిల్లాల్లో నమోదు చేసుకోవడం, ఒకటి కంటే ఎక్కువసార్లు ప్రయోజనాలను క్లెయిము చేయడం కోసం పత్రాలను సమర్పించడం వల్ల, ఎనిమిది మంది లబ్ధిదారులకు ₹0.40 కోట్ల మేర అనుమానాస్పదంగా రెట్టింపు చెల్లింపులు జరిగాయి.

ఈ విధంగా, నకిలీ నమోదులను గుర్తించడానికి డేటాను ఏకీకృతం చేయకపోవడంతో లబ్ధిదారులకు ఒకే సంఘటనకు వేర్వేరు ప్రదేశాలలో రెండుసార్లు క్లెయిములను చెల్లించడం జరిగింది.

ఎ) ప్రసూతి ప్రయోజనాలు: మహిళా కార్మికులు లేదా కార్మికుడి జీవిత భాగస్వామి లేదా నమోదైన పురుష లేదా స్త్రీ కార్మికుల ఇద్దరు కుమార్తెలకు ప్రసూతి ప్రయోజనంగా ఒక్కో క్లెయిముకు ₹30,000 చొప్పున క్లెయిమ్ చేయవచ్చు. 2017-22 మధ్య కాలానికి బోర్డు అందజేసిన డేటా ప్రకారం, బోర్డు అమలు చేసిన పథకం కింద రెండు వేర్వేరు నమోదు సంఖ్యలతో ఐదుగురు లబ్ధిదారులు ప్రసూతి ప్రయోజనాలు / వివాహ బహుమతిని క్లెయిమ్ చేసినట్లుగా గమనించడమైంది. ఫలితంగా ఈ లబ్ధిదారులు ₹1.50 లక్షల మేర అనుమానాస్పదంగా రెండు సార్లు క్లెయిములు చేసారు (*అనుబంధం-6.4*).

ఒకే నమోదు సంఖ్యతో 29 మంది లబ్ధిదారులకు సంబంధించి నమోదైన కార్మికుల భార్య/కూతుళ్లకు ప్రసూతి ప్రయోజనాన్ని రెండుసార్లు చెల్లించినట్లుగా గమనించడమైంది. దీని ఫలితంగా లబ్ధిదారులకు ₹8.60 లక్షలు అనుమానాస్పదంగా రెండు సార్లు చెల్లింపు జరిగింది (*అనుబంధం-6.5*).

కొన్ని కేసులు కవలలకు సంబంధించినవని, సిస్టమ్ వాటిని అదే తేదీతో జరిగిన సంఘటనలో 1వ, 2వ ప్రసూతి ప్రయోజనంగా పరిగణించినట్లుగా బోర్డు సమాధానం ఇచ్చింది (2024 జనవరి). ప్రతి బిడ్డకు కాక ప్రతి కానుపుకి ₹30,000 చొప్పున పథకం ప్రయోజనం అందించాలి కాబట్టి సమాధానం ఆమోదయోగ్యంగా లేదు. ప్రత్యేక గుర్తింపు (ఐడీ) లేకపోవడం, చెల్లింపులను పరిశీలించడానికి సమాచార ఏకీకరణ చేయకపోవడం వల్ల లబ్ధిదారులకు రెట్టింపు చెల్లింపులు జరిగాయి.

6.7 పథకాలను అమలు చేయకపోవడం

బోర్డు సమావేశాల్లో కొత్త పథకాల అమలుపై నిర్ణయాలు తీసుకోవడంతోపాటు కొన్ని పథకాలకు సంబంధించి బడ్జెట్‌ను కూడా అందించినట్లుగా గమనించడమైంది. ఐతే, పథకాలు అమలు కాలేదు. సంబంధిత బోర్డు సమావేశాలలో ప్రతిపాదించిన కొత్త పథకాలు, బడ్జెట్ కేటాయింపుల వివరాలను **పట్టిక-6.6**లో ఇవ్వడమైంది.

పట్టిక-6.6: 2017-22 మధ్య బోర్డు సమావేశాలలో ప్రతిపాదించిన కొత్త పథకాలు

బోర్డు సమావేశ తీర్మానం సంఖ్య	పథకం పేరు	బడ్జెటు అంచనాలో పథకానికి కేటాయింపు
7వ సమావేశం తేదీ 2018 జనవరి 22	ఎ) మొత్తం/పాక్షిక శాశ్వత వైకల్యానికి, పక్షవాతం, క్యాన్సర్ వంటి ప్రధాన వ్యాధులతో బాధపడుతున్న వారికి జీవితకాల వైకల్య పింఛను.	క్యాన్సర్, పక్షవాతం, కుష్ఠువ్యాధి వంటి ప్రధాన రోగాల విషయంలో జీవితకాల వైకల్య పింఛను కోసం ₹10 లక్షల బడ్జెటును కేటాయించారు (2018-19). ఎటువంటి ఖర్చు చేయలేదు.
	బి) ప్రొఫెసర్ జయశంకర్ విద్యా ఆర్థిక సహాయం: నమోదైన నిర్మాణ కార్మికుల పిల్లలకు 1 నుండి 4వ తరగతి వరకు సంవత్సరానికి ₹1,000, 5 నుండి 7వ తరగతి పిల్లలకు సంవత్సరానికి ₹2,000 ఉపకారవేతన పథకం.	విద్యా ఆర్థిక సహాయం కోసం 2018-19 లో ₹15 కోట్ల బడ్జెటు కేటాయింపు మాత్రమే చేసారు. ఎటువంటి ఖర్చు చేయలేదు.
	సి) ప్రధాన మంత్రి జీవన జ్యోతి బీమా యోజన, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజనల కలయికతో కార్మికులకు ప్రమాద మరణ సహాయం, సహజ మరణ సహాయం చెల్లింపు.	వాయిదా పడింది.

బోర్డు సమావేశ తీర్మానం సంఖ్య	పథకం పేరు	బడ్జెట్ అంచనాలో పథకానికి కేటాయింపు
9వ సమావేశం తేదీ 2018 జూలై 21	నమోదైన భవన, ఇతర నిర్మాణ కార్మికులకు సమగ్ర ఆరోగ్య పథకం.	బడ్జెట్ కేటాయింపులు చేయలేదు.
11వ సమావేశం తేదీ 2020 మార్చి 31	జీహెచ్ఎంసీ అమలు చేస్తున్న అన్నపూర్ణ పథకం ద్వారా కోవిడ్-19 లాక్‌డౌన్ కాలంలో మాత్రమే భవన, ఇతర నిర్మాణ కార్మికులకు సబ్సిడీ ఆహారాన్ని అందించడం.	బడ్జెట్ కేటాయింపులు చేయలేదు.

మూలం: బోర్డు అందించిన సమాచారం

నమోదైన భవన, ఇతర నిర్మాణ కార్మికుల కోసం బోర్డు 2018-19లోనే (2018 జనవరి) బడ్జెట్ అంచనాలలో కొంత బడ్జెట్‌ను కేటాయించింది. అయితే, భవన, ఇతర నిర్మాణ కార్మికుల కోసం అనుకున్న ప్రయోజనాలను అందించే పథకాలేవీ అమలు కాలేదు.

ఈ పథకాల కింద క్లెయిములను స్వీకరించలేదని, అందువల్ల ఎటువంటి ఖర్చు చేయలేదని బోర్డు సమాధానం ఇచ్చింది (2023 మే). పైన పేర్కొన్న పథకాల అమలు కోసం 2019-22 లో బడ్జెట్ కేటాయించక పోవడం, పథకాల అమలుకు సంబంధించిన రుజువు కూడా ఆడిట్‌కు సమర్పించక పోవడం వల్ల సమాధానం ఆమోదయోగ్యంగా లేదు.

6.8 నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ (ఎన్ఏసీ) శిక్షణల నిర్వహణలో కొరత

నమోదైన భవన, ఇతర నిర్మాణ కార్మికులకు కొత్త నైపుణ్యాలు/ప్రస్తుతం ఉన్న నైపుణ్యాల స్థాయిని పెంచడం కోసం శిక్షణ, భద్రత ఇంకా పరిశుభ్రత, నమోదైన నిర్మాణ కార్మికుల జీవిత భాగస్వామి, యౌవన దశలో ఉన్న పిల్లలకు వారి ఉత్పాదకత, ఉపాధిని మెరుగుపరచడం కోసం వివిధ వృత్తులు[31], వృత్తి పరమైన శిక్షణను అందించేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది (2013 ఆగష్టు, 2016 సెప్టెంబరు).

పైన తెలిపిన ఉత్తర్వుల (2016 సెప్టెంబరు) ప్రకారం, సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడానికి, భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ చట్టం, సెస్సు చట్టాన్ని అమలు చేయడానికి బోర్డు, కార్మిక శాఖ సిబ్బంది, అధికారులు, ఇతర వాటాదారుల సామర్థ్యాన్ని పెంపొందించడం కోసం నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ (ఎన్ఏసీ) ద్వారా శిక్షణా కార్యక్రమాన్ని బోర్డు రూపొందించాలి. శిక్షణా కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసిన కార్మికులకు టూల్ కిట్లు, స్టైఫండ్‌లను అందజేయాలి.

నోడల్ అధికారుల రికార్డుల పరిశీలనలో ఈ కింది విషయాలు వెల్లడయ్యాయి:

- బోర్డు, కార్మిక శాఖ జిల్లా కార్యాలయాలలో పనిచేస్తున్న సిబ్బంది, అధికారులకు శిక్షణ ఇవ్వలేదు.
- శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసిన కార్మికులకు టూల్ కిట్లను అందించలేదు.
- ప్యారిసు జిగురు పని, పాలరాయి బండలను నేల మీద పరిచే పని, కమ్మీలను వంచే పని, వడ్రంగి పని వంటి వృత్తులలో శిక్షణను నిర్వహించలేదు.

[31] తాపీ పని, ఎలక్ట్రికల్ & ఇంటి వైరింగ్, ప్లంబింగ్ - శానిటేషన్, పెయింటింగ్ - డెకరేషన్, కమ్మీలను వంచే పని, ప్యారిసు జిగురు పని, పాలరాయి బండలను నేల మీద పరిచే పని, వడ్రంగి పని, భూమిని కొలిచే పని

- ఆడిట్ వ్యవధిలో (2017-18 నుండి 2021-22 వరకు), మొత్తం 4,02,442[32] నమోదైన కార్మికులకు గానూ 7,369[33] మంది కార్మికులు మాత్రమే శిక్షణ పొందారు. ఇది నమోదైన కార్మికులలో కేవలం రెండు శాతం మాత్రమే.
- 2016 సెప్టెంబరు నాటి ప్రభుత్వ ఉత్తర్వులలోని 5(బి) అంశం ప్రకారం, నమోదైన నిర్మాణ కార్మికులపై ఆధారపడిన నిరుద్యోగ యువత కోసం 'భూ సర్వే' వృత్తిలో శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించారు. ఎన్ఏసీ నిబంధనల (ఎన్ఏసీ వెబ్‌సైట్) ప్రకారం, వీరి విద్యార్హత ఇంటర్మీడియట్‌గా ఉంది. అయితే, శిక్షణా కార్యక్రమంలో భాగంగా నోటిపై చేయని 'అసిస్టెంట్ ల్యాండ్ సర్వేయర్' లో 28 మందికి శిక్షణా కార్యక్రమాన్ని ఎన్ఏసీ నిర్వహించింది. వారిలో, 15 మంది శిక్షణార్థులకు అవసరమైన విద్యార్హత అంటే ఇంటర్మీడియట్ లేదు.
- 2020-21 సంవత్సరానికి "ఆశ్రిత యువత కోసం 90 రోజుల నైపుణ్య అభివృద్ధి కార్యక్రమం" కింద 1,500 మంది సభ్యులకు శిక్షణ ఇవ్వాలని బోర్డు లక్ష్యంగా నిర్ణయించుకుంది. అయితే, శిక్షణకు 53 మంది (మూడు శాతం) మాత్రమే హాజరయ్యారు.
- మూడు[34] శిక్షణా కార్యక్రమాలలో శిక్షణ పొందిన వారికి స్టైపెండ్ మొత్తం చెల్లింపులో ₹0.53 కోట్ల మేర బకాయిలు ఉన్నాయి.

అవసరం ఆధారంగా సిబ్బందికి శిక్షణలను అందజేసినట్లుగా బోర్డు సమాధానం ఇచ్చింది (2024 జనవరి). ఇంకా, కార్మికులకు శిక్షణలు, శిక్షణార్థుల ఎంపికను జిల్లా అధికారులు పర్యవేక్షించినట్లుగా తెలిపింది. శిక్షణార్థులకు వారి అర్హత, అవసరాల ఆధారంగా టూల్ కిట్లను కూడా సరఫరా చేసినట్లుగా తెలిపింది.

ప్రభుత్వశాఖ / బోర్డు అధికారులకు నిర్వహించిన శిక్షణా వివరాలను ఆడిట్‌కు సమర్పించక పోవడం, భవన, ఇతర నిర్మాణ కార్మికులకు సరఫరా చేసిన టూల్ కిట్లకు సంబంధించి ఎటువంటి పత్ర సాక్ష్యాలను అందజేయక పోవడం వల్ల సమాధానం ఆమోదయోగ్యంగా లేదు.

6.9 సారాంశం

అన్ని పథకాలలో మొత్తం 1,38,908 క్లెయిములను అందుకోగా, 83736 క్లెయిములను పరిష్కరించారు. 2,809 సహజ మరణ క్లెయిములతో సహా 10,125 క్లెయిములను తిరస్కరించారు. మిగిలిన 45,047 క్లెయిములు వివిధ స్థాయిలలో పెండింగ్‌లో ఉన్నాయి. అయితే, క్లెయిముల తిరస్కరణకు సంబంధించిన సమాచారం దరఖాస్తుదారులకు తెలియజేసిన విషయం రికార్డులలో లేదు. 73,873 క్లెయిములకు గానూ, 2,740 (నాలుగు శాతం) క్లెయిములను మాత్రమే 14 రోజుల వ్యవధిలో పరిష్కరించారు. మచ్చుకు తనిఖీ చేసిన జిల్లాలలో, క్లెయిముల పరిష్కారంలో గణనీయమైన జాప్యాలను గమనించడమైంది. పరిష్కరించిన 261 క్లెయిములకు గానూ, 241 క్లెయిములను ఒక రోజు నుండి 1,112 రోజుల అలస్యంతో మంజూరు చేసారు/పరిష్కరించారు. 119 క్లెయిములు ఒక నెల నుండి నాలుగు సంవత్సరాలుగా పరిష్కారం కోసం పెండింగ్‌లో ఉన్నాయి. ధ్రువీకరణ ప్రక్రియలో వైఫల్యం కారణంగా మచ్చుకు తనిఖీ

---

[32] హైదరాబాదు-39,085; కరీంనగర్-71,961; ఖమ్మం-1,35,375; రంగారెడ్డి-31,793; హన్మకొండ -1,24,228

[33] హైదరాబాదు-శూన్యం; కరీంనగర్-3,278; ఖమ్మం-1,709; రంగారెడ్డి-645; హన్మకొండ -1,737

[34] నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమం-₹0.41 కోట్లు (2017-18); స్వయం ఉపాధి టైలర్-దుస్తులు కుట్టడం-₹0.12 కోట్లు (2017-18 & 2021-22)

చేసిన జిల్లాల్లో 15 మంది లబ్ధిదారులకు ₹16.54 లక్షల మేర తప్పుగా పంపిణీ చేసారు. అవసరమైన విచారణ నివేదికలను పొందకపోవడం వల్ల ఇది జరిగింది. 2017-22 మధ్య కాలంలో జరిగిన బోర్డు సమావేశాలలో, జీవితకాల వైకల్య పింఛను, కార్మికుల పిల్లలకు ఉపకారవేతనాలు, నమోదైన భవన, ఇతర నిర్మాణ కార్మికులకు సమగ్ర ఆరోగ్య పథకం వంటి కొత్త సంక్షేమ పథకాలను ఆమోదించారు. అయితే, 2023 మే నాటికి కొత్త పథకాలేవీ అమలు చేయలేదు. 2017-22 మధ్య కాలంలో బోర్డు సిబ్బందికి ఎన్ఏసీ ద్వారా అవసరమైన నైపుణ్య శిక్షణలను బోర్డు అందజేయలేదు, శిక్షణ పొందిన కార్మికులకు టూల్ కిట్లను అందించలేదు.

6.10 సిఫార్సులు

- జారీ చేసిన గుర్తింపు కార్డులకు సంబంధించి ఒక డేటాబేసును బోర్డు ఏర్పాటు చేసి, విశిష్ట గుర్తింపు సంఖ్యతో అనుసంధానించడం ద్వారా నకిలీ క్లెయిములను నివారించాలి.
- నిర్ణీత వ్యవధిలోపు క్లెయిములను పరిష్కరించేందుకు బోర్డు సరైన యంత్రాంగాన్ని కలిగి ఉండాలి. లబ్ధిదారులకు వారి క్లెయిములను తిరస్కరించడానికి గల కారణాలను కూడా తెలియజేయాలి.

అధ్యాయం 7

పర్యవేక్షణ యంత్రాంగం, అంతర్గత నియంత్రణలు

పేజీలు 51-55

అధ్యాయం 7

పర్యవేక్షణ యంత్రాంగం, అంతర్గత నియంత్రణలు

వివిధ స్థాయిలలో కమిటీలను ఏర్పాటు చేసి, చట్టం లేదా నియమాలలోని నిబంధనలను సక్రమంగా పాటించేలా చూసేందుకు తనిఖీలను చేపట్టడం ద్వారా క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని చట్టంలో సూచించడం జరిగింది.

7.1 సంఘాల ఏర్పాటు

భవన, ఇతర నిర్మాణ కార్మికుల చట్టంలోని సెక్షన్లు 4, 5 ప్రకారం, చట్టాన్ని అమలు చేసేటప్పుడు ఉత్పన్నమయ్యే విషయాలపై రాష్ట్ర ప్రభుత్వానికి సలహా ఇవ్వడం కోసం రాష్ట్ర సలహా సంఘాన్ని, చట్టం కింద నియమాలను రూపొందించడంలో ప్రభుత్వానికి సలహా ఇవ్వడం కోసం నిపుణుల సంఘాన్ని ఏర్పాటు చేయాలి. దీని ప్రకారం, 1999లో నియమాలను రూపొందించారు. భవన, ఇతర నిర్మాణ కార్మికుల చట్టం ప్రకారం నమోదులు, సెస్సు వసూలును పర్యవేక్షించడం కోసం జిల్లా స్థాయిలో సమన్వయ సంఘాన్ని (కమిటీ) ఏర్పాటు చేయడం కోసం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది (2017 నవంబరు).

7.1.1 రాష్ట్ర సలహా సంఘం

చట్టంలోని సెక్షన్ 4 ప్రకారం, చట్టాన్ని అమలు చేసేటప్పుడు ఉత్పన్నమయ్యేటువంటి విషయాలపై రాష్ట్ర ప్రభుత్వానికి సలహా ఇవ్వడం కోసం రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర సలహా సంఘాన్ని[35] (ఎస్ఏసీ) ఏర్పాటు చేయాలి. గౌరవనీయ సుప్రీంకోర్టు కూడా తన తీర్పులో (2018 మార్చి) సలహా సంఘాన్ని ఏర్పాటు చేయడం కోసం సాధారణ ఆదేశాలు జారీ చేసింది. ఎస్ఏసీలో రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఛైర్‌పర్సన్, ఇద్దరు రాష్ట్ర శాసనసభ సభ్యులు, భారత ప్రభుత్వం నుండి ఒక సభ్యుడు, చీఫ్ ఇన్స్పెక్టర్ (కమీషనర్ ఎక్స్-అఫీషియో), యజమానులు, భవన కార్మికులు, ఆర్కిటెక్ట్‌లు - ఇంజనీర్ల సంఘాలు, ప్రమాద బీమా సంస్థల నుండి ప్రాతినిధ్యం వహించేలా ఏడు నుండి పదకొండు మంది రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులు, రాష్ట్ర ప్రభుత్వ అభిప్రాయంలో ఎవరైనా ఇతర ప్రమేయం ఉన్నవారు రాష్ట్ర సలహా సంఘానికి ప్రాతినిధ్యం వహించాలి. ఎస్ఏసీ తప్పనిసరిగా ప్రతి ఆరు నెలలకు ఒకసారి సమావేశాలను నిర్వహించాలి.

ఐతే, 2014 జూన్ లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత, 2023 మే నాటికి, అంటే తొమ్మిదేళ్లు గడిచినా ఎస్ఏసీని ఏర్పాటు చేయలేదు.

ఇప్పటికే ప్రభుత్వానికి ప్రతిపాదన (2020 జూన్) సమర్పించినట్లు, ప్రభుత్వ ఆమోదం ఇంకా అందవలసి ఉందని ప్రభుత్వ శాఖ తెలిపింది (2023 జనవరి).

ఈ విధంగా, రాష్ట్రంలో ఎస్ఏసీ ఏర్పాటుకు సంబంధించి చట్ట నిబంధనలను పాటించేలా చూడడంలో ప్రభుత్వ శాఖ విఫలమైంది.

---

[35] 'రాష్ట్ర భవన, ఇతర నిర్మాణ కార్మికుల' సలహా సంఘం అని పిలుస్తారు, అలాగే దీనిని రాష్ట్ర సలహా సంఘం అని కూడా అంటారు

7.1.2 జిల్లా సమన్వయ సంఘాలు

చట్టంలోని నిబంధనల ప్రకారం, ప్రభుత్వం జిల్లా స్థాయిలో జిల్లా సమన్వయ సంఘాన్ని (డీసీసీ) ఏర్పాటు చేయడానికి ఉత్తర్వులు (2009సెప్టెంబరు) జారీ చేసింది. దీనిలో జిల్లా కలెక్టరు చైర్మన్‌గా, కార్మికశాఖ ఉప కమీషనరు (డీసీఎల్) సభ్య-కన్వీనరుగా, ఇంకా ఇతర సభ్యులు[36] ఉంటారు. భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమం, సెస్సు చట్టం ప్రకారం సంస్థల నమోదులు, సెస్సు వసూలుకు సంబంధించిన ప్రగతి నివేదికను ప్రతి నెలకు తదుపరి నెలలో 10వ తేదీలోపు కార్మిక శాఖ కమీషనరు ద్వారా ప్రభుత్వానికి పంపుతారు.

సమాచార పరిశీలనలో ఈ కింది విషయాలు వెల్లడయ్యాయి:

- మచ్చుకు తనిఖీ చేసిన ఐదు జిల్లాలకు గానూ డీసీసీలను కేవలం కరీంనగర్ (2018 జనవరి), ఖమ్మం (2019 ఏప్రిల్), రంగారెడ్డి (తేదీ పేర్కొనలేదు) జిల్లాలలో మాత్రమే ఏర్పాటు చేసారు.
- రంగారెడ్డి, కరీంనగర్ జిల్లాల్లో కమిటీలు ఏర్పాటు చేసినప్పటికీ సమావేశాలు నిర్వహించలేదు. ఇంతేకాక, ఈ జిల్లాలు ప్రభుత్వానికి ఎలాంటి నివేదికలు సమర్పించలేదు.

మిగిలిన జిల్లాల్లో డీసీసీల ఏర్పాటుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని బోర్డు తెలిపింది (2024 జనవరి). డీసీసీలు ఏర్పాటు కానప్పటికీ సెస్సు వసూలు లక్ష్యం నెరవేరిందని కూడా పేర్కొంది.

రెండు జిల్లాల్లో డీసీసీలను ఏర్పాటుచేయకపోవడం, ప్రభుత్వ శాఖకు నివేదికలు సమర్పించకపోవడం వల్ల చట్టంలోని నిబంధనల ప్రకారం సంస్థల నమోదు, తదుపరి సెస్సు అంచనా, సెస్సు వసూలును ప్రభుత్వ శాఖ పర్యవేక్షించ లేకపోయింది. అందువల్ల సమాధానం ఆమోదయోగ్యంగా లేదు.

7.2 తనిఖీలలో కొరత

భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమం నియమావళిలోని నియమం 251 ఇంకా భవన, ఇతర నిర్మాణ కార్మికుల చట్టంలోని సెక్షన్ 43(1) ప్రకారం, ఏదైనా ప్రమాదం లేదా ప్రమాదకరమైన సంఘటన లేదా చట్టం లేదా నియమాలలోని ఏదైనా నిబంధనలను పాటించకపోవడానికి గల కారణాలపై దర్యాప్తు లేదా విచారణ చేయడం కోసం సాక్ష్యం, ఛాయాచిత్రాలు, నమూనా బరువు లేదా కొలతలు లేదా రికార్డ్ చేయడం లేదా స్కెచ్‌లను రూపొందించడం కోసం ఏదైనా ఉపయోగించిన లేదా ఉపయోగించాలని అనుకున్న నిర్మాణ స్థలం లేదా ప్రదేశము లేదా భవన ప్రాంగణం, ఇతర నిర్మాణ పనిని ఇన్‌స్పెక్టర్ పరిశీలించవచ్చు.

కమీషనర్ తన ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి కార్మిక చట్టాల ప్రకారం తనిఖీలు చేపట్టవద్దని తనిఖీ అధికారులను ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు (2015 ఫిబ్రవరి). ఆన్‌లైన్ ఇన్‌స్పెక్షన్ మాడ్యూల్ ద్వారా యాదృచ్ఛికంగా సంస్థల నష్టభయ నిర్ధారణ ఆధారిత తనిఖీలను తనిఖీ అధికారులకు కేటాయించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది (2017 ఏప్రిల్). ఈ ఆదేశాల ప్రకారం, అన్ని భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంస్థలను

---

[36] కలెక్టరు, జిల్లా మేజిస్ట్రేట్ (చైర్మన్), జిల్లా కార్మిక శాఖ ఉప కమీషనరు (సభ్యుడు-కన్వీనర్), జోను కార్మిక శాఖ సంయుక్త కమీషనరు, పట్టణ, గ్రామీణ ప్రణాళిక శాఖ సహాయక సంచాలకులు, కర్మాగారాల డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్, జిల్లా పారిశ్రామిక కేంద్రం జనరల్ మేనేజర్, ఘనులు, భూగర్భ శాఖ సహాయక సంచాలకులు, పురపాలక కమీషనరు/జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా ట్రెజరీ అధికారి/చెల్లింపులు, ఖాతాల అధికారి, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల రెండింటికీ చెందిన పనుల శాఖల పర్యవేక్షక ఇంజనీర్లు/కార్యనిర్వాహక ఇంజనీర్లు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి, పీడీ/డ్వామా, పీడీ/డీఆర్‌డీఏ, సీపీఓ, ఏడీ/మార్కెటింగ్, కార్మిక శాఖ సహాయక కమీషనర్లు (కేంద్ర) లేదా వారి ప్రతినిధులు కమిటీలో సభ్యులుగా ఉంటారు

హై రిస్క్ సంస్థలుగా వర్గీకరించారు. హై రిస్క్ కేటగిరీలోఉన్న బీఓసీడబ్ల్యూ సంస్థలను రెండు సంవత్సరాలకు ఒకసారి తనిఖీ చేయాల్సి ఉంటుంది.

సంవత్సరాల వారీగా 2017-22 మధ్య రాష్ట్రంలో కేటాయించిన, చేపట్టిన తనిఖీలు, తనిఖీలలో లోటు వివరాలను పట్టిక-7.1లో ఇవ్వడమైంది.

పట్టిక-7.1: 2017-22 మధ్య కేటాయించిన తనిఖీలు, చేపట్టడంలో లోటు వివరాలు

సంవత్సరం	కేటాయించిన తనిఖీలు	చేపట్టిన తనిఖీలు	తనిఖీలలో లోటు (శాతం)
2017-18	648	73	575 (89%)
2018-19	682	42	640 (94%)
2019-20	5,548	196	5,352 (96%)
2020-21	7,208	80	7,128 (99%)
2021-22	444	41	403 (91%)
మొత్తం	**14,530**	**432**	**14,098 (97%)**

మూలం: కార్మిక శాఖ, బోర్డు అందించిన సమాచారం

అయితే, హై రిస్క్ కేటగిరీ సంస్థలుగా వర్గీకరించిన భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంస్థలు తనిఖీ అధికారుల పరిశీలనలో లేవని ఆడిట్ గమనించింది. 2017-22 మధ్య కాలంలో, కమీషనర్ ఆమోదించిన తనిఖీలలో కూడా, 89 శాతం నుండి 99 శాతం మధ్య లోటు ఉంది.

అయితే, కేటాయించిన 14,530 తనిఖీలకు గానూ ప్రభుత్వ శాఖ 432 (మూడు శాతం) తనిఖీలను నిర్వహించింది. కేవలం మూడు శాతం మాత్రమే అంటే 15 సంస్థలకు సంబంధించిన నియమపాలనపై తనిఖీ నివేదికలను మాత్రమే సమర్పించమని కోరారు.

అవసరమైన ఇన్స్పెక్టర్ల[37] సిబ్బంది అందుబాటులో ఉన్న తర్వాత కూడా, హై రిస్క్ కేటగిరీ సంస్థలుగా వర్గీకరించిన భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంస్థల తనిఖీలను నిర్వహించడంలో ప్రభుత్వ శాఖ విఫలమైంది. ఫలితంగా భవన, ఇతర నిర్మాణ కార్మికుల చట్టంలోని నిబంధనలను పాటించలేదు.

ప్రభుత్వ శాఖ నుంచి ఎలాంటి సమాధానం అందలేదు (2024 ఏప్రిల్).

7.2.1 మచ్చుకు తనిఖీ చేసిన కార్యాలయాల్లోని తనిఖీ పరిశీలనలు

మచ్చుకు తనిఖీ చేసిన జిల్లాల్లో మంజూరైన ఇన్స్పెక్టర్ల సంఖ్య 48 మందికి గానూ, 43 మంది (90 శాతం) తనిఖీలు నిర్వహించడానికి అందుబాటులో ఉన్నారు. మచ్చుకు తనిఖీ చేసిన కార్యాలయాల తనిఖీలలోని లోటు వివరాలను పట్టిక-7.2లో ఇవ్వడమైంది.

[37] మంజూరైన 159 మంది ఇన్స్పెక్టర్లకు గానూ 141 మంది ఇన్స్పెక్టర్లు ఉన్నారు.

పట్టిక-7.2: మచ్చుకు తనిఖీ చేసిన కార్యాలయాల తనిఖీలలోని లోటు వివరాలు

క్రమ సంఖ్య	జిల్లా	కేడర్	కేటాయించిన తనిఖీలు	నిర్వహించిన తనిఖీలు	లోటు
1	హైదరాబాదు	డీసీఎల్	85	39	46
		ఏసీఎల్	143	8	135
		ఏఎల్ఓ	865	104	761
2	రంగారెడ్డి	జేసీఎల్	0	0	0
		డీసీఎల్	56	0	56
		ఏసీఎల్	55	7	48
		ఏఎల్ఓ	689	7	682
3	ఖమ్మం	డీసీఎల్	68	15	53
		ఏసీఎల్	5	1	4
		ఏఎల్ఓ	350	4	346
4	కరీంనగర్	డీసీఎల్	6	4	2
		ఏసీఎల్	5	4	1
		ఏఎల్ఓ	125	3	122
5	హన్మకొండ	డీసీఎల్	92	7	85
		ఏసీఎల్	18	0	18
		ఏఎల్ఓ	657	0	657
	మొత్తం		**3219**	**203**	**3016**

మూలం: ప్రభుత్వ శాఖ అందించిన సమాచారం

పై సమాచారాన్ని పరిశీలించినపుడు ఈ కింది విషయాలు వెల్లడయ్యాయి:

- కేటాయించిన 3,219 తనిఖీలకు గానూ కేవలం ఆరు శాతం అంటే 203 తనిఖీలు మాత్రమే జరిగాయి.
- మచ్చుకు తనిఖీ చేసిన జిల్లాలలో నిర్వహించిన 203 తనిఖీలకు గానూ, 95 తనిఖీ నివేదికలను మాత్రమే సమర్పించారు. ఇప్పటికే అన్ని విధాలుగా పనులు పూర్తయిన సంస్థలకు సంబంధించి 43 తనిఖీలు (45 శాతం) చేసినట్లుగా తనిఖీ నివేదికల ద్వారా గమనించడమైంది.

పనిభారం, అధికారులు అందుబాటులో లేకపోవడం వల్ల 100 శాతం యూనిట్లను తనిఖీకి కేటాయించలేదని ప్రభుత్వ శాఖ తెలిపింది. మంజూరైన ఇన్స్పెక్టర్ల సంఖ్యలో 90 శాతం మంది అందుబాటులో ఉన్నప్పటికీ కేటాయించిన తనిఖీలలో ఆరు శాతం మాత్రమే నిర్వహించినందువల్ల ప్రభుత్వ శాఖ సమాధానం ఆమోదయోగ్యంగా లేదు.

7.3 ఫిర్యాదుల పరిష్కారం, పర్యవేక్షణ

నమోదైన కార్మికులకు బోర్డు వివిధ సంక్షేమ పథకాలను అమలు చేస్తుండడం వల్ల, లబ్ధిదారుల ఫిర్యాదులను పరిష్కరించడానికి ఒక యంత్రాంగం ఉండాలి.

సాధకబాధకాలు, ఫిర్యాదుల పరిష్కారం, ఫిర్యాదుల పరిష్కారానికి నిర్దేశించిన సమయపాలన మొదలైనవాటిపై బోర్డులో ఉన్న ఏదైనా విభాగం గురించి విచారించినపుడు, ఫిర్యాదుల పరిష్కార యంత్రాంగం ఏర్పాటు బోర్డు పరిశీలనలో ఉందిని, త్వరలో ఏర్పాటు చేస్తామని బోర్డు తెలిపింది (2023 జనవరి, మార్చి). ఫోన్‌లో వచ్చిన ఫిర్యాదులను జిల్లా స్థాయి అధికారులు పరిష్కరిస్తున్నారని కూడా బోర్డు తెలిపింది.

బోర్డులో క్రియాశీల ఫిర్యాదుల పరిష్కార, పర్యవేక్షణ యంత్రాంగం లేకపోవడం వల్ల కార్మికుల సంక్షేమంపై ప్రభావం చూపడమే కాకుండా లబ్ధిదారులు తమ సమస్యలను తెలియజేయడానికి, వారి ఫిర్యాదుల పరిష్కారాన్ని కోరడానికి ముఖ్యమైన మార్గాన్ని కోల్పోయారు.

7.4 సారాంశం

2014 జూన్‌లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత, 2023 మే నాటికి అంటే, తొమ్మిది సంవత్సరాలు గడిచినా రాష్ట్ర సలహా సంఘం (ఎస్ఏసీ) ఏర్పాటు కాలేదు. నమోదుల పర్యవేక్షణ, సంక్షేమ పథకాల అమలు కోసం కార్మిక శాఖ ఉప కమీషనరు (డీసీఎల్) సభ్య-కన్వీనరుగా, ఇతర అధికారులతో జిల్లా స్థాయిలో సమన్వయ సంఘాన్ని (డీసీసీ) ఏర్పాటు చేయవలసి ఉంది. మచ్చుకు తనిఖీ చేసిన ఐదు జిల్లాలకు గానూ మూడు జిల్లాల్లో మాత్రమే (కరీంనగర్, ఖమ్మం, రంగారెడ్డి) జిల్లా స్థాయిలో సంఘాలను ఏర్పాటు చేసారు. హైదరాబాదు, హన్మకొండ జిల్లాల్లో సంఘాలు ఏర్పాటు చేయలేదు. 2017-22 మధ్య కాలంలో తనిఖీల కోసం కమీషనరు కేటాయించిన 14,530 సంస్థలకు గానూ కేవలం 432 (మూడు శాతం) సంస్థల తనిఖీలు మాత్రమే జరిగాయి. బోర్డులో క్రియాశీల ఫిర్యాదుల పరిష్కార, పర్యవేక్షణ యంత్రాంగం లేకపోవడం వల్ల లబ్ధిదారులు తమ సమస్యలను తెలియజేయడానికి, వారి ఫిర్యాదుల పరిష్కారాన్ని కోరడానికి ముఖ్యమైన మార్గాన్ని కోల్పోయారు.

7.5 సిఫార్సులు

- భవన, ఇతర నిర్మాణ కార్మికుల చట్టం అమలుకు సంబంధించిన విషయాలపై రాష్ట్ర ప్రభుత్వానికి సలహాలు ఇవ్వడం కోసం రాష్ట్ర సలహా సంఘాన్ని (ఎస్ఏసీ) ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.
- నిబంధనల ప్రకారం సంస్థల నమోదు,సెస్సు మొత్తాల వసూలు, భవన, ఇతర నిర్మాణ కార్మికుల భద్రత, సంక్షేమ చర్యలను పర్యవేక్షించడం కోసం సంస్థలకు సంబంధించి అవసరమైన తనిఖీలు చేపట్టేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.
- సమగ్ర ఫిర్యాదుల పరిష్కార యంత్రాంగాన్ని ఏర్పాటు చేయడం ద్వారా ప్రయోజనాలను సజావుగా అందజేయడానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలి.

లబ్ధిదారుల సర్వే, ఉమ్మడి ప్రత్యక్ష తనిఖీ

అధ్యాయం 8

లబ్ధిదారుల సర్వే, ఉమ్మడి ప్రత్యక్ష తనిఖీ

8.1 లబ్ధిదారుల సర్వే

లబ్ధిదారుల గుర్తింపు, నమోదు, భవన, ఇతర నిర్మాణ కార్మికులకు అందించిన ప్రయోజనాలు, లబ్ధిదారుల ఫిర్యాదులు మొదలైన వాటికి సంబంధించి బోర్డు పనితీరును అంచనా వేయడం కోసం లబ్ధిదారుల సర్వే నిర్వహించడమైంది. జిల్లాల వారీగా సర్వే చేసిన లబ్ధిదారుల వివరాలు, పంపిణీ చేసిన, తిరస్కరించిన, పెండింగ్‌లో ఉన్న క్లెయిముల వివరాలను **పట్టిక-8.1**లో ఇవ్వడమైంది.

పట్టిక-8.1: పంపిణీ చేసిన, తిరస్కరించిన, పెండింగ్‌లో ఉన్న క్లెయిముల వివరాలు

జిల్లా	సర్వే చేసిన లబ్ధిదారుల సంఖ్య	పంపిణీ చేసిన క్లెయిములు	తిరస్కరించిన క్లెయిములు	పెండింగ్‌లో ఉన్న క్లెయిములు
హన్మకొండ	91	58	8	25
హైదరాబాదు	90	47	07	36
కరీంనగర్	90	62	3	25
ఖమ్మం	90	42	29	19
రంగా రెడ్డి	80	52	14	14
మొత్తం	**441**	**261**	**61**	**119**

మూలం: మచ్చుకు తనిఖీ చేసిన కార్మిక శాఖ కార్యాలయాలు అందజేసిన సమాచారం

మచ్చుకు తనిఖీ చేసిన జిల్లాలలో నిర్వహించిన (2023 మే/జూన్) 441 మంది లబ్ధిదారుల టెలి సర్వేలో ఈ కింది విషయాలు వెల్లడయ్యాయి:

- ఖమ్మం జిల్లాలో, నమూనాగా తీసుకున్న లబ్ధిదారులకు (90) ఎవరికీ నమోదు, క్లెయిములను సమర్పించే సమయంలో వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలియజేసేందుకు ఉన్న యంత్రాంగం గురించి తెలియదు.
- అంతేకాక, లబ్ధిదారులకు వారి క్లెయిములను తిరస్కరించడానికి లేదా వాటిని పెండింగ్‌లో ఉంచడానికి గల కారణాల గురించి తెలియజేయలేదు. దీనివల్ల చట్ట ప్రకారం లబ్ధిదారులు పొందే ప్రయోజనాన్ని కోల్పోయారు.

మచ్చుకు తనిఖీ చేసిన ఐదు జిల్లాల్లోని లబ్ధిదారులకు (441) ప్రభుత్వ శాఖ నిర్వహించిన అవగాహనా కార్యక్రమాల గురించి తెలియదు లేదా కార్మిక శాఖ నిర్వహించే అవగాహనా కార్యక్రమాలకు హాజరయ్యేందుకు వారికి సమాచారం లేదు.

8.2 ప్రభావం అంచనా

8.2.1 నమోదైన సంస్థల ఉమ్మడి ప్రత్యక్ష తనిఖీ

నమోదు కావలసి ఉన్నా నమోదు కాని లబ్ధిదారులను అంచనా వేయడం, యజమాని సూచించిన భద్రత ఇంకా ఆరోగ్య నిబంధనలకు కట్టుబడి ఉన్నట్లుగా ధ్రువీకరించడం, కార్మిక శాఖ నిర్వహించిన తనిఖీల సమయంలో లేవనెత్తిన అభ్యంతరాలు ఏవైనా ఉంటే వాటి పరిష్కారం, సంఘటన/ప్రమాదాలు ఏవైనా జరిగి ఉంటే అవి జరగడానికి కారణాలను గుర్తించడంపై సర్వే చేయడం కోసం సంస్థలను ఉమ్మడిగా తనిఖీ చేయడమైంది (2023 మే/జూన్).

ఉమ్మడి ప్రత్యక్ష తనిఖీ కోసం మచ్చుకు తనిఖీ చేసిన ఐదు జిల్లాల నుండి నాలుగు చొప్పున ఇరవై (20) నమోదైన సంస్థలను ఎంపిక చేయడమైంది. కార్మిక శాఖ సిబ్బందితో పాటు వీటిని పరిశీలించడమైంది.

ఉమ్మడి ప్రత్యక్ష తనిఖీ సమయంలో, ఈ కింది విషయాలను గమనించడమైంది:

- కార్మికుల సంఖ్య, పనిచేసిన పనిదినాలు, ప్రమాదాల వివరాలు మొదలైన వివరాలను సూచించే ఫారమ్ XXVని ఏ సంస్థలూ సమర్పించలేదు.

- ఎంపికచేసిన అన్ని నమోదైన సంస్థల తనిఖీలను నిర్వహించలేదు.
- భవన, ఇతర నిర్మాణ కార్మికుల పనులకు సంబంధించి ప్రభుత్వ శాఖ అందించిన డేటాలో, పని పూర్తయినదా లేదా కొనసాగుతున్నదా అనే వివరాలు లేవు. దీని దృష్ట్యా, మచ్చుకు తనిఖీ కోసం ఎంపిక చేసిన 20 సంస్థలకు గానూ 18 సంస్థలకు సంబంధించిన పనులు ఇప్పటికే పూర్తయ్యాయి. దీని ఫలితంగా ఉమ్మడి ప్రత్యక్ష తనిఖీ ఉద్దేశము నెరవేరలేదు.

కొనసాగుతున్న రెండు[38] పనులకు సంబంధించి ఈ కింది వాటిని గుర్తించడమైంది:

- ఎటువంటి హెచ్చరిక గురుతులను చూపలేదని గమనించడమైంది.
- కొనసాగుతున్న రెండు పనులలోనూ, 49 కంటే ఎక్కువ మంది కార్మికులు పనిచేస్తున్నప్పటికీ ఆరోగ్యం, భద్రతా విధానాన్ని రూపొందించలేదు.
- హన్మకొండలోని పనులకు సంబంధించి క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు, సిబ్బందికి ప్రథమ చికిత్సలో శిక్షణ, అంటు వ్యాధులకు వ్యాధి నిరోధకాలు, అర్హత కలిగిన వైద్యాధికారిని తగినంత మంది సిబ్బందితో నియమించడం వంటి ఆరోగ్య సేవల సదుపాయాలను నిర్ధారించలేదు.

ప్రభుత్వ శాఖ నిర్దిష్టమైన సమాధానాన్ని సమర్పించలేదు.

8.2.2 నమోదుకాని సంస్థల ఉమ్మడి ప్రత్యక్ష తనిఖీ

చెల్లించిన సెస్సు, కార్మికుల నమోదు, కార్మికులకు సంక్షేమ కార్యక్రమాలను అందించడం వంటి వివరాలను నిర్ధారించుకోవడం కోసం 20 నమోదుకాని సంస్థలను (మచ్చుకు తనిఖీ చేసిన జిల్లాల నుండి నాలుగు చొప్పున) సంబంధిత శాఖ అధికారులతో కలిసి ఉమ్మడి ప్రత్యక్ష తనిఖీ చేయడం జరిగింది. ఉమ్మడి ప్రత్యక్ష తనిఖీ కోసం ఎంపిక చేసిన పనుల స్థితి వివరాలు **పట్టిక-8.2**లో ఇవ్వడమైంది.

పట్టిక-8.2: మచ్చుకు తనిఖీ చేసిన జిల్లాలలో ఎంపిక చేసిన పనుల స్థితి వివరాలు

జిల్లా	పూర్తయినవి	పురోగతిలో ఉన్నవి	ఆపివేసినవి	ఇంకా మొదలు పెట్టవలసినవి	మొత్తం
హన్మకొండ	3	0	1	0	4
హైదరాబాదు	2	2	0	0	4
కరీంనగర్	0	4	0	0	4
ఖమ్మం	0	4	0	0	4
రంగారెడ్డి	0	2	0	2	4
మొత్తం	5	12	1	2	20

మూలం: యూఎల్ బీలు/యూడీఏ అందించిన సమాచారం, ఉమ్మడి ప్రత్యక్ష తనిఖీ ఫలితాలు

- ఉమ్మడి ప్రత్యక్ష తనిఖీ సమయంలో ఆడిట్ నిర్వహించిన సర్వేలో, కొనసాగుతున్న పనుల్లో పనిచేస్తున్న 154[39] మంది కార్మికుల్లో ఏ ఒక్కరూ చట్టం కింద లబ్ధిదారుగా నమోదు కాలేదని గమనించడమైంది.
- పురోగతిలో ఉన్న 12 పనులలో, 11 సంస్థలు భవన నిర్మాణం అనుమతి ప్రతిని సమర్పించలేదు, అందువల్ల సెస్సు చెల్లింపు వివరాలను ఆడిట్ పరిశీలించ లేకపోయింది.
- నమోదుకాని అన్ని సంస్థలు పనులను ప్రారంభించినట్లు, పూర్తిచేసినట్లుగా నోటీసులను ఇన్స్పెక్టర్‌లకు పంపలేదు. అంతేకాక, సంస్థలు ఫారం-XXVలో వార్షిక నివేదికను కూడా సమర్పించలేదు.

నమోదుకాని సంస్థలనూ, కార్మికులనూ నమోదు చేయడానికి చర్యలు తీసుకుంటామని హన్మకొండ జిల్లా డీసీఎల్ తెలిపారు (2023 జనవరి/జూన్). సరళతర వ్యాపార నిర్వహణ (ఈఓబీడీ) నిబంధనల ప్రకారం తనిఖీల

[38] మైక్రాన్ ఎలక్ట్రానిక్స్, రంగా రెడ్డి; గజా ఇంజినీరింగ్ ప్రైవేటు లిమిటెడ్, హన్మకొండ

[39] కరీంనగర్ - 41, రంగారెడ్డి - 21, హన్మకొండ - 68, హైదరాబాదు -7, ఖమ్మం - 17

క్రమబద్ధీకరణ జరిగిందనీ, కేటాయించిన తనిఖీలను మాత్రమే సంబంధిత అధికారి చేస్తారనీ రంగారెడ్డి జిల్లా డీసీఎల్ తెలిపారు (2023 జూన్). భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ చట్టం, ప్రయోజనాల గురించి చాలా మంది కార్మికులకు తెలుసు కనుక కార్మికులు మీ-సేవ ద్వారా తమకు తాముగా నమోదు చేసుకోవాలని కూడా ఆడిట్‌కు తెలిపారు.

తమకు బోర్డు నిర్వహించిన అవగాహన కార్యక్రమాల గురించి తెలియదనీ లేదా మరే ఇతర మార్గాల ద్వారా తెలియజేయలేదనీ టెలి సర్వేలో లబ్దిదారులు తెలపడం వల్ల రంగారెడ్డి జిల్లా డీసీఎల్ ఇచ్చిన సమాధానం ఆమోదయోగ్యంగా లేదు.

8.3 సారాంశం

కార్మిక శాఖ నిర్వహించిన అవగాహన కార్యక్రమాల గురించి లబ్ధిదారులకు తెలియదనీ లేదా అవగాహన కార్యక్రమాలకు హాజరు కావాలని తెలియజేయలేదనీ, మచ్చుకు తనిఖీ చేసిన జిల్లాలలోని ఎంపిక చేసిన కార్యాలయాలలో 441 మంది లబ్ధిదారులతో 2023 మే/జూన్‌లో ఆడిట్ నిర్వహించిన టెలీ సర్వేలో వెల్లడైంది. నమోదుకాని సంస్థల పని ప్రదేశాలలో, కొనసాగుతున్న పనుల్లో పనిచేస్తున్న 154 మంది కార్మికులలో ఏ ఒక్కరూ చట్టం కింద లబ్ధిదారుగా నమోదు కాలేదని ఉమ్మడి ప్రత్యక్ష తనిఖీ సమయంలో ఆడిట్ నిర్వహించిన సర్వేలో గమనించడమైంది.

8.4 సిఫార్సులు

- నమోదు ప్రక్రియ గురించి, తాము అమలు చేసిన పథకాల ప్రయోజనాల గురించి లబ్ధిదారులకు తెలియజేయడం కోసం ప్రభుత్వ శాఖ అవగాహనా కార్యక్రమాలను నిర్వహించాలి.
- భవన, ఇతర నిర్మాణ కార్మికుల చట్టం కింద అర్హులైన కార్మికులందరినీ గుర్తించి నమోదు చేసేందుకు ప్రభుత్వ శాఖ నిర్దిష్టకాల వ్యవధుల్లో సర్వేను కూడా నిర్వహించాలి.

(పి. మాధవి)
ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ (ఆడిట్)
తెలంగాణ

హైదరాబాదు
తేదీ **04 FEB 2025**

ధ్రువీకరించడమైంది

(కె. సంజయ్ మూర్తి)
భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్

కొత్త ఢిల్లీ
తేదీ **07 FEB 2025**

అనుబంధాలు

అనుబంధం -2.1

(పేరా 2.2.1,పేజీ 10)

జిల్లాల వారీగా సంస్థల నమోదు వివరాలను చూపే పట్టిక

క్రమ సంఖ్య	జిల్లా పేరు	స్వీకరించిన దరఖాస్తుల సంఖ్య	నమోదు చేసిన సంస్థల సంఖ్య
1	ఆదిలాబాదు	2	2
2	కుమురం భీం ఆసిఫాబాదు	25	25
3	జయశంకర్ భూపాలపల్లి	15	15
4	జోగుళాంబ గద్వాల	23	23
5	హన్మకొండ	280	279
6	హైదరాబాదు	1,065	1,063
7	జగిత్యాల	31	31
8	జనగాం	41	40
9	కామారెడ్డి	48	47
10	కరీంనగర్	45	45
11	ఖమ్మం	138	138
12	భద్రాద్రి కొత్తగూడెం	184	184
13	మహబూబాబాదు	73	73
14	మహబూబ్‌నగర్	227	227
15	మంచిర్యాల	82	82
16	మెదక్	99	99
17	మేడ్చల్ మల్కాజిగిరి	307	306
18	నాగర్‌కర్నూల్	87	87
19	నల్గొండ	185	185
20	నిర్మల్	24	24
21	నిజామాబాదు	77	77
22	పెద్దపల్లి	28	28
23	రంగారెడ్డి	866	856
24	సంగారెడ్డి	364	364
25	సిద్దిపేట	112	112
26	రాజన్న సిరిసిల్ల	34	34
27	సూర్యాపేట	85	85
28	వికారాబాదు	40	40
29	వనపర్తి	18	18
30	వరంగల్	41	41
31	యాదాద్రి భువనగిరి	79	79
	పూర్తి మొత్తం	4725	4709

అనుబంధం -3.1

(పేరా 3.2.3, పేజీ 21)

పనుల అంచనాల్లో కార్మికసెస్సుకు అనుచితంగా కేటాయింపు చేసిన కేసుల వివరాలు

(మొత్తం ₹ లలో)

క్రమ సంఖ్య	పనుల పేరు	అంచనా	రూపాయాలలో కార్మికసెస్సు కేటాయింపు	మంజూరు తేదీ
1.	వివిధ ప్రదేశాలలో రోడ్డు భద్రత మార్కింగ్	50,00,000	43,691	08-02-2021
2.	కేఎంసీలో బల్లెంపల్లి బస్ స్టాపు నుండి అలుగు I డివిజన్ నం. 3 వరకు బీటీ రోడ్డు విస్తరణ	1,84,00,000	15,766	29-01-2021
3.	కేఎంసీలోని కొత్త బస్టాండు ఎదురుగా ఎన్ఎస్పీ క్యాంపు వద్ద, శాఖాహార, మాంసాహార మార్కెట్ మిగిలిన పనుల నిర్మాణం	1,35,00,000	1,12,310	06-10-2021
4	బోర్పల్లి పెట్రోల్ బంకు నుండి హెచ్ఎస్పీ పీ అండ్ ఈ కార్యాలయం వద్దనున్న నిర్మల్ హిందీ పాఠశాల వరకు సిసి రోడ్డు విస్తరణ	1,71,00,000	1,48,669	24-12-2020
5	యెల్లందు వద్ద చైన్ ఫెన్సింగ్ ఏర్పాటు	1,31,20,000	1,13,512	19-09-2020
6.	కేఎంసీలోని డివిజన్ సంబరు.14 వద్ద బీటీ రోడ్డు వేయడం	90,00,000	77,100	14-10-2020
	పూర్తి మొత్తం		**5,11,048**	

అనుబంధం -3.2

(పేరా 3.2.4, పేజీ 22)

స్టిల్ట్-సెల్లార్ వైశాల్యాన్ని మినహాయించిన కారణంగా సెస్సుని తక్కువగా విధించిన కేసుల వివరాలు

(బండ్లగూడ జాగీర్ నగర పాలక సంస్థ, రంగారెడ్డి జిల్లా)

(మొత్తం ₹ లలో)

క్రమ సంఖ్య	దరఖాస్తుదారు పేరు	ఫైల్ సంఖ్య	భవన వివరణము	అనుమతిని జారీ చేసేటప్పుడు మున్సిపాలిటీ వసూలు చేసిన కార్మికసెస్సు	ఆమోదించిన రేట్ల ప్రకారం వాస్తవంగా వసూలు చేయవలసిన మొత్తం కార్మికసెస్సు	తక్కువగా వసూలు చేసిన కార్మికసెస్సు
1	2	3	4	5	6	7 = కాలమ్ (6-5)
1	రఘురాం, ఇతరులు	జి1/337/2019-20	1 సెల్లార్ +1 స్టిల్ట్ +5 అంతస్తులు	4,25,275	4,95,760.26	70,485
2	డీపీకే కనస్ట్రక్షన్స్	జి1/2712/2019-20	2 సెల్లార్ +1 స్టిల్ట్ +5 అంతస్తులు	2,12,189	3,23,621.98	1,11,433
3	ఆర్‌పీఎల్ బిల్డర్స్, డెవలపర్స్	జి1/647/2019-20	1 సెల్లార్ +1 స్టిల్ట్ +5 అంతస్తులు	1,58,991	2,21,576.25	62,585
4	గంజి మురళీకృష్ణ, ఇతరులు	జి1/149/2019-20	1 స్టిల్ట్ +5 అంతస్తులు	1,37,907	1,66,885.14	28,978
5	శ్రీనివాస్, ఇతరులు	జి1/1778/2019-20	1 స్టిల్ట్ + 5 అంతస్తులు	1,16,023	1,22,407.41	6,384
6	హనీష్ కనస్ట్రక్షన్స్	జి1/232/2019-20	1 స్టిల్ట్ + 5 అంతస్తులు	1,02,396	1,22,292.39	19,896
7	హనీష్ కనస్ట్రక్షన్స్	జి1/239/2019-20	1 స్టిల్ట్ + 5 అంతస్తులు	1,02,425	1,22,323.88	19,898
8	జేఎమ్ కనస్ట్రక్షన్స్: హనుమంత్ రెడ్డి, జి. నర్సింగ్ రావు	జి1/231/2019-20	1 స్టిల్ట్ + 4 అంతస్తులు	71,855	87,772.95	15,917
9	శేషాద్రి డెవలపర్స్: హనుమంత్ రెడ్డి, జి. నర్సింగ్ రావు	జి1/831/2019-20	1 స్టిల్ట్ + 4 అంతస్తులు	48,608	59,371.81	10,763
10	జీకేఆర్ఎస్ ప్రాపర్టీస్: గౌతం రెడ్డి	జి1/1045/2019-20	1 స్టిల్ట్ + 5 అంతస్తులు	6,26,313	8,06,376.02	1,80,063
11	గంగా జగదీశ్వర్ రెడ్డి	జి1/989/2019-20	1 స్టిల్ట్ + 5 అంతస్తులు	68,978	82,383.13	13,405
12	చంద్ర మోహన్ రెడ్డి	జి1/1918/2019-20	1 స్టిల్ట్ + 4 అంతస్తులు	74,479	81,212.71	6,733
13	నయీం అఫ్రోజ్	జి1/2907/2019-20	ఏమినిటీస్ = 1జి + 3 అంతస్తులు, బ్లాక్ ఎ = 2 సెల్లార్ +1జి +5 అంతస్తులు, బ్లాక్ బి = 1 స్టిల్ట్ + 5 అంతస్తులు	16,48,172	21,93,333.00	5,45,161
14	గిరిధర్ హోమ్స్	జి1/1838/2019-20	1 సెల్లార్ + 1 స్టిల్ట్ + 5 అంతస్తులు	5,55,668	7,48,107.41	1,92,439
మొత్తం కార్మికసెస్సు				43,49,279	56,33,424.35	12,84,140

అనుబంధం-3.3

(పేరా 3.3.2, పేజీ 24)

సెస్సు మొత్తం పూర్తిగా వసూలైన కేసుల వివరాలు

(మొత్తం ₹ లలో)

క్రమ సంఖ్య	హెచ్చరిక నివేదిక సంఖ్య, సంవత్సరం	మదింపు అధికారి	సంస్థల సంఖ్య	బిల్డర్ / గుత్తేదారుడు / యజమాని పేరు మరియు చిరునామా	వసూలు చేయవలసిన సెస్సు	వసూలైన సెస్సు	ఇంకా వసూలు చేయవలసిన సెస్సు
1	49/2017	డిసీఎల్-II హైదరాబాదు	1	అనుష్క వెంకట్ శ్రీమంత్ కమర్షియల్ కమ్ రెసిడెన్షియల్ బిల్డింగ్స్	3,69,447	3,69,447	0
2	12/2018	డిసీఎల్-II హైదరాబాదు	1	అబ్దుల్ కువియసరి	1,02,382	1,02,382	0
3	12/2018	డిసీఎల్-II హైదరాబాదు	1	డా. హమ్మెద్ అబ్దుల్ ఖమ్మెద్ కుయుమ్ మరియు ఇతరులు	2,04,037	2,04,037	0
4	12/2018	డిసీఎల్-II హైదరాబాదు	1	శ్రీమతి పి. అచ్చమ్మ, సాయి సంయుక్త బిల్డర్స్	1,06,254	1,06,254	0
5	2/201	డిసీఎల్-II హైదరాబాదు	1	డా. సయ్యద్ ఇమాముద్దిన్	1,89,551	1,89,551	0
6	15/2018	డిసీఎల్-II హైదరాబాదు	1	కమల్ కిశోర్ బన్సాల్	1,48,533	1,48,533	0
7	15/2018	డిసీఎల్-II హైదరాబాదు	1	జి వి రాజశేఖర్	1,09,778	1,09,778	0
8	15/2018	డిసీఎల్-II హైదరాబాదు	1	శ్రీమతి ఉష దీపాలి	1,39,421	1,39,421	0
9	47/2018	డిసీఎల్-II హైదరాబాదు	1	సాదత్	1,23,188	1,23,188	0
10	23/2019	డిసీఎల్-II హైదరాబాదు	1	నీహారిక ప్రాజెక్ట్స్ ప్రై లిమిటెడ్	1,09,787	1,09,787	0
11	23/2019	డిసీఎల్-II హైదరాబాదు	1	రెడ్డి బిల్డర్స్ అండ్ డెవలపర్స్	2,04,382	2,04,382	0
12	66/2019	డిసీఎల్-II హైదరాబాదు	1	బాదం ఆర్చిటెక్ట్స్	2,16,860	2,16,860	0
13	41/2020	డిసీఎల్-II హైదరాబాదు	1	జేఎస్ ఇన్వెస్ట్మెంట్స్ ప్రై లిమిటెడ్	3,73,859	3,73,859	0
14	41/2020	డిసీఎల్-II హైదరాబాదు	1	శ్రేష్ఠ ప్రాపర్టీస్	2,47,285	2,47,285	0
15	41/2020	డిసీఎల్-II హైదరాబాదు	1	డా. సుంకవల్లి భారతి దేవి	1,80,000	1,80,000	0
16	44/2020	డిసీఎల్-II హైదరాబాదు	1	శ్రీ రామ్ కుమార్ గోయెల్, ఇతరులు	1,00,644	1,00,644	0
17	39/2020	డిసీఎల్-II హైదరాబాదు	1	నిర్మాణ స్థలం ఇంటి నెం. 8-2-293/82/ఏ1112	1,77,468	1,77,468	0
18	12/2022	డిసీఎల్-II హైదరాబాదు	1	సఫా కన్స్ట్రక్షన్స్	4,03,283	4,03,283	0
19	12/2022	డిసీఎల్-II హైదరాబాదు	1	మొఘల్ కన్స్ట్రక్షన్స్ ప్రై లిమిటెడ్	2,77,864	2,77,864	0
20	12/2022	జేసీఎల్ హైదరాబాదు	1	మేఘర్ కన్స్ట్రక్షన్స్	2,55,797	2,55,797	0
21	12/2022	జేసీఎల్ హైదరాబాదు	1	మేఘర్ కన్స్ట్రక్షన్స్	1,68,313	1,68,313	0
22	63/2017	జేసీఎల్ హైదరాబాదు	1	జీఏఆర్ కార్పొరేషన్ ప్రై లిమిటెడ్	8,42,442	8,42,442	0
23	12/2018	జేసీఎల్ హైదరాబాదు	1	షిక్రా ప్రాజెక్ట్స్	6,84,336	6,84,336	0

క్రమ సంఖ్య	హెచ్చరిక నివేదిక సంఖ్య, సంవత్సరం	మదింపు అధికారి	సంస్థల సంఖ్య	బిల్డర్ / గుత్తేదారుడు / యజమాని పేరు మరియు చిరునామా	వసూలు చేయవలసిన సెస్సు	వసూలైన సెస్సు	ఇంకా వసూలు చేయవలసిన సెస్సు
24	27/2018	జేసీఎల్ హైదరాబాదు	1	ఏపీ మహేష్ సహకార బ్యాంకు	5,40,279	5,40,279	0
25	44/2018	జేసీఎల్ హైదరాబాదు	1	నమిశ్రీ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అండ్ ప్రై లిమిటెడ్	36,89,993	36,89,993	0
26	48/2018	జేసీఎల్ హైదరాబాదు	1	వాసవి ఎమ్‌పీఎమ్ మాల్ (బ్లాకు-ఏ)	44,79,429	44,79,429	0
27	16/2019	జేసీఎల్ హైదరాబాదు	1	మహావీర్ బిల్డర్స్	9,34,568	9,34,568	0
28	21/2019	జేసీఎల్ హైదరాబాదు	1	సోనార్ షెల్టర్స్ లిమిటెడ్ కమర్షియల్ కాంప్లెక్స్	10,98,284	10,98,284	0
29	33/2019	జేసీఎల్ హైదరాబాదు	1	అబాకస్ రియల్ ఎస్టేట్ ప్రై లిమిటెడ్	87,40,131	87,40,131	0
30	65/2019	జేసీఎల్ హైదరాబాదు	1	ఫీనిక్స్ రెసిడెన్సీస్ ప్రై లిమిటెడ్	64,04,202	64,04,202	0
31	75/2019	జేసీఎల్ హైదరాబాదు	1	బ్రిగేడ్ @ 7, సర్వే నెం. 129/62	19,18,364	19,18,364	0
32	75/2019	జేసీఎల్ హైదరాబాదు	1	ట్రెండ్‌సెట్ బిల్డర్స్ ప్రై లిమిటెడ్	25,68,019	25,68,019	0
33	88/2019	జేసీఎల్ హైదరాబాదు	1	అపర్ణ ఇన్ఫ్రాహౌసింగ్ లిమిటెడ్	52,10,559	52,10,559	0
34	06/2020	జేసీఎల్ హైదరాబాదు	1	డ్యూక్స్ అండ్ శాంతా హోమ్స్ ప్రై లిమిటెడ్	11,18,665	11,18,665	0
35	12/2020	జేసీఎల్ హైదరాబాదు	1	ఫీనిక్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రై లిమిటెడ్	19,18,161	19,18,161	0
36	44/2020	జేసీఎల్ హైదరాబాదు	1	శ్రీ ఫార్చూన్ కన్‌స్ట్రక్షన్స్	16,19,241	16,19,241	0
37	06/2022	జేసీఎల్ హైదరాబాదు	1	బింజుసారియ కన్‌స్ట్రక్షన్స్ లిమిటెడ్	8,20,056	8,20,056	0
38	11/2022	జేసీఎల్ హైదరాబాదు	1	వంశీరామ్ బిల్డర్స్ అండ్ డెవెలపర్స్ ప్రై లిమిటెడ్	18,58,774	18,58,774	0
39	08/2022	జేసీఎల్ హైదరాబాదు	1	పూర్ణ బిల్డ్‌టెక్ ప్రై లిమిటెడ్	1,02,19,542	1,02,19,542	0
40	25/2022	జేసీఎల్ హైదరాబాదు	1	వాసవి అండ్ జేపీ ఇన్ఫ్రా	29,48,053	29,48,053	0
41	20/2017	జేసీఎల్ రంగారెడ్డి	1	అక్వా స్పేస్ డెవెలపర్స్ ప్రై లిమిటెడ్, మై హోమ్ హబ్, మాధాపూర్, హైదరాబాదు	2,65,51,733	2,65,51,733	0
42	11/2020	జేసీఎల్ రంగారెడ్డి	1	ఆర్యభట్ట సొల్యూషన్స్ లిమిటెడ్, హైదరాబాదు	8,42,654	8,42,654	0
43	20/2017	జేసీఎల్ రంగారెడ్డి	1	థీమ్ అంబియన్స్, హైదరాబాదు - 500034.	29,40,802	29,40,802	0
44	20/2017	జేసీఎల్ రంగారెడ్డి	1	మీనాక్షి ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ హైదరాబాదు - 500033	2,14,60,930	2,14,60,930	0
45	20/2017	జేసీఎల్ రంగారెడ్డి	1	మీనాక్షి ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ ప్రై లిమిటెడ్ హైదరాబాదు	88,37,052	88,37,052	0
46	20/2017	జేసీఎల్ రంగారెడ్డి	1	అపర్ణ కన్‌స్ట్రక్షన్స్ అండ్ ఎస్టేట్స్ ప్రై లిమిటెడ్, బంజారా హిల్స్, హైదరాబాదు-34.	12,30,562	12,30,562	0
47	20/2017	జేసీఎల్ రంగారెడ్డి	1	ఏషియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రోఎంటిరోలజీ, సోమాజిగూడ, హైదరాబాదు-82.	65,24,248	65,24,248	0

క్రమ సంఖ్య	హెచ్చరిక నివేదిక సంఖ్య, సంవత్సరం	మదింపు అధికారి	సంస్థల సంఖ్య	బిల్డర్ / గుత్తేదారుడు / యజమాని పేరు మరియు చిరునామా	వసూలు చేయవలసిన సెస్సు	వసూలైన సెస్సు	ఇంకా వసూలు చేయవలసిన సెస్సు
48	20/2017	జేసీఎల్ రంగారెడ్డి	1	సంచాలకులు, ఐఐఐటీ, సర్వే నెం.25 (పై), మండల్, రంగారెడ్డి జిల్లా	5,18,701	5,18,701	0
49	20/2017	జేసీఎల్ రంగారెడ్డి	1	రాంకీ ఎస్టేట్స్ అండ్ ఫారమ్స్ లిమిటెడ్, గచ్చిబౌలీ, హైదరాబాదు - 500032	8,33,548	8,33,548	0
50	20/2017	జేసీఎల్ రంగారెడ్డి	1	వంశీరామ్ బిల్డర్స్, ప్లాట్ నెం.106, 601, జ్యోతి ఎస్టేట్, హైదరాబాదు - 500073	7,47,224	7,47,224	0
51	20/2017	జేసీఎల్ రంగారెడ్డి	1	వైష్ణవి ఎస్టేట్స్ పై లిమిటెడ్, సంజీవ రెడ్డి, హైదరాబాదు - 500038	7,04,232	7,04,232	0
52	20/2018	జేసీఎల్ రంగారెడ్డి	1	హైదరాబాదు పబ్లిక్ స్కూల్, రామంతాపూర్, హైదరాబాదు, తెలంగాణ.	4,08,412	4,08,412	0
53	20/2018	జేసీఎల్ రంగారెడ్డి	1	ప్రేమ్ కన్స్ట్రక్షన్స్, చందానగర్, హైదరాబాదు	7,74,699	7,74,699	0
54	08/2019	జేసీఎల్ రంగారెడ్డి	1	శ్రీ వసంత ఎస్టేట్స్ పై కావూరి హిల్స్, హైదరాబాదు- 500000.	71,42,862	71,42,862	0
55	08/2019	జేసీఎల్ రంగారెడ్డి	1	దేవ్‌భూమి రియాల్టర్స్ పై లిమిటెడ్, హైటెక్-సిటీ	1,39,17,356	1,39,17,356	0
56	08/2019	జేసీఎల్ రంగారెడ్డి	1	దేవ్‌భూమి రియాల్టర్స్ పై లిమిటెడ్, హైదరాబాదు	3,82,00,286	3,82,00,286	0
57	08/2019	జేసీఎల్ రంగారెడ్డి	1	ఇంటర్‌కాంటినెంటల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్, జూబిలీ హిల్స్, హైదరాబాదు	57,269	57,269	0
58	67/2019	జేసీఎల్ రంగారెడ్డి	1	పాలోమీ ఎస్టేట్స్, గ్రీన్‌ల్యాండ్స్, బేగంపేట, హైదరాబాదు - 16.	23,40,458	23,40,458	0
59	26/2022	జేసీఎల్ రంగారెడ్డి	1	వరల్డ్ వైడ్ రియల్‌కాన్ పై లిమిటెడ్ ప్రతినిధి: సలార్‌పూరియా హైటెక్-సిటీ, హైదరాబాదు-81.	2,95,99,286	2,95,99,286	0
60	20/2017	జేసీఎల్ రంగారెడ్డి	1	నీహారిక ప్రాజెక్ట్స్ బంజారా హిల్స్, హైదరాబాదు.	23,05,764	23,05,764	0
61	20/2017	జేసీఎల్ రంగారెడ్డి	1	వీఏపీ రియాల్టర్స్ పై లిమిటెడ్, బంజారా హిల్స్, హైదరాబాదు	11,94,774	11,94,774	0
62	20/2017	జేసీఎల్ రంగారెడ్డి	1	ఇన్వికాన్ ప్రాపర్టీస్ పై లిమిటెడ్, మాదాపూర్, హైదరాబాదు	1,10,05,419	1,10,05,419	0
63	20/2017	జేసీఎల్ రంగారెడ్డి	1	వాస్ లాజిస్ట్రక్చర్ కార్పొరేషన్, ఇతరలు, వెంగళ్‌రావునగర్, హైదరాబాదు	8,71,802	8,71,802	0
64	20/2017	జేసీఎల్ రంగారెడ్డి	1	ప్రెస్టేజ్ ఎస్టేట్స్ ప్రాజెక్ట్స్ పై లిమిటెడ్, రోడ్డు నెం.4, బంజారాహిల్స్, హైదరాబాదు	41,85,756	41,85,756	0
65	20/2017	జేసీఎల్ రంగారెడ్డి	1	శ్రీ కృష్ణ వెంచర్స్ పై లిమిటెడ్, బంజారా హిల్స్, హైదరాబాదు	10,29,458	10,29,458	0
66	20/2017	జేసీఎల్ రంగారెడ్డి	1	వంశీరామ్ బిల్డర్స్ హైదరాబాదు - 500033	32,39,831	32,39,831	0
67	20/2018	జేసీఎల్ రంగారెడ్డి	1	శ్రీ మహమ్మద్ వాసిఫ్ అజామ్, ఇతరలు, మేఫర్ కన్స్ట్రక్షన్స్ పై లిమిటెడ్, హైదరాబాదు	6,97,107	6,97,107	0
68	20/2018	జేసీఎల్ రంగారెడ్డి	1	శ్రీ జి. కమల్ రెడ్డి, మండల్, రంగారెడ్డి జిల్లా	6,45,109	6,45,109	0
69	20/2018	జేసీఎల్ రంగారెడ్డి	1	శిఖరా ప్రాజెక్ట్స్ బంజారా హిల్స్, హైదరాబాదు-34.	19,13,412	19,13,412	0
70	08/2019	జేసీఎల్ రంగారెడ్డి	1	వంశీరామ్ బిల్డర్స్, శ్రీనివాసం, హిల్స్ ఎదురుగా, హైదరాబాదు	23,71,089	23,71,089	0

క్రమ సంఖ్య	హెచ్చరిక నివేదిక సంఖ్య, సంవత్సరం	మదింపు అధికారి	సంస్థల సంఖ్య	బిల్డర్ / గుత్తేదారుడు / యజమాని పేరు మరియు చిరునామా	వసూలు చేయవలసిన సెస్సు	వసూలైన సెస్సు	ఇంకా వసూలు చేయవలసిన సెస్సు
71	08/2019	జేసీఎల్ రంగారెడ్డి	1	అశోక డెవెలపర్స్ అండ్ బిల్డర్స్ లిమిటెడ్, హైదరాబాదు	31,55,948	31,55,948	0
72	15/2019	జేసీఎల్ రంగారెడ్డి	1	ఎలిగాన్స్ డెవెలపర్స్, హైదరాబాదు - 500033.	42,56,310	42,56,310	0
73	15/2019	జేసీఎల్ రంగారెడ్డి	1	ఈఐపీఎల్ వెంచర్స్, రంగారెడ్డి జిల్లా- 89	34,40,911	34,40,911	0
74	15/2019	జేసీఎల్ రంగారెడ్డి	1	ఈఐపీఎల్ ఆర్యమిత్ర ఫ్లోరా, విస్టా రెసిడెన్సీ, హైదరాబాదు	16,25,140	16,25,140	0
75	88/2020	జేసీఎల్ రంగారెడ్డి	1	బ్లూ ప్రింట్ ప్రాజెక్ట్స్ హైదరాబాదు - 500032. జెనోహైవ్ కన్స్ట్రక్షన్స్ అండ్ ప్రాజెక్ట్స్ ప్రై లిమిటెడ్, హైదరాబాదు- 500 081.	33,11,154	33,11,154	0
76	21/2022	జేసీఎల్ రంగారెడ్డి	1	డీఎస్ఆర్, ఓఎస్ఎల్, ఎల్ఎస్, ప్రాజెక్ట్. సోమాజిగూడ, హైదరాబాదు	1,23,42,274	1,23,42,274	0
77	53/2018	జేసీఎల్ రంగారెడ్డి	1	శ్రీ కృష్ణ వెంచర్స్ ప్రై. మండల్, రంగారెడ్డి జిల్లా	10,29,458	10,29,458	0
78	88/2020	జేసీఎల్ రంగారెడ్డి	1	రాఘవేంద్ర నీలిమ కన్స్ట్రక్షన్స్, హైదరాబాదు	56,92,793	56,92,793	0
79	53/2018	జేసీఎల్ రంగారెడ్డి	1	ప్రిస్టేజ్ ఎస్టేట్స్ ప్రాజెక్ట్స్ లిమిటెడ్ శేరిలింగంపల్లి, ఆర్ఆర్ జిల్లా	41,85,756	41,85,756	0
80	67/2019	జేసీఎల్ రంగారెడ్డి	1	ప్రిస్టేజ్ ఎస్టేట్స్ ప్రై లిమిటెడ్ హైదరాబాదు - 500034.	2,04,18,298	2,04,18,298	0
81	34/2019	జేసీఎల్ రంగారెడ్డి	1	సోహాని డెవలపర్స్ ఎల్ఎల్పీ, సర్వే నెం.142 నానక్రామ్గూడ రోడ్డు, హైదరాబాదు - 500032	63,35,353	63,35,353	0
82	20/2017	జేసీఎల్ రంగారెడ్డి	1	అలేఖ్య హోమ్స్ ప్రై లిమిటెడ్, శ్రేయస్, కొండాపూర్, హైదరాబాదు	6,65,025	6,65,025	0
83	20/2017	జేసీఎల్ రంగారెడ్డి	1	అయ్యప్ప ఇన్ఫ్రా, శ్రీనగర్ కాలనీ, హైదరాబాదు	12,27,510	12,27,510	0
84	20/2017	జేసీఎల్ రంగారెడ్డి	1	లాన్సమ్ ప్రాపర్టీస్ ఎల్ఎల్పీ, హైదరాబాదు - 500033.	1,62,529	1,62,529	0
85	11	డీసీఎల్ రంగారెడ్డి	1	జయభేరి ప్రాపర్టీస్ ప్రై లిమిటెడ్, గండిపేట, రంగారెడ్డి	3,57,425	3,57,425	0
86	23	డీసీఎల్ రంగారెడ్డి	1	శ్రీ సముద్రాల గ్నేషలార్గమ్, కర్మాన్ఘాట్, సరూర్నగర్, రంగారెడ్డి	4,59,286	4,59,286	0
87	17/2020	డీసీఎల్ రంగారెడ్డి	1	జె. సుకన్య ప్లాట్ నెం: 19 నుండి 24 వరకు అండ్ 39 నుండి 44 వరకు, హయత్నగర్, రంగారెడ్డి	1,78,295	1,78,295	0
88	44/2017	డీసీఎల్ కరీంనగర్	1	సర్వ శిక్ష అభియాన్, కరీంనగర్	7,87,98,000	7,87,98,000	0
89	102/2015	జేసీఎల్ వరంగల్	5	వరంగల్ జోన్లోని పట్టణ స్థానిక సంస్థలలో నివాసేతర వాణిజ్య సంస్థలు	53,65,052	53,65,052	0
90	52/2016	జేసీఎల్ వరంగల్	21	పీఏఓ, కరీంనగర్	27,39,79,000	27,39,79,000	0
91	72/2014	జేసీఎల్ హైదరాబాదు	1	అపర్ణ టౌరా	19,56,335	19,56,335	0
92	60/2015	జేసీఎల్ హైదరాబాదు	1	ఉదయ్ క్లినిక్	5,13,899	5,13,899	0
93	72/2015	జేసీఎల్ హైదరాబాదు	1	ఉస్మానియా విశ్వవిద్యాలయం	65,23,737	65,23,737	0
మొత్తం			117		69,08,92,554	69,08,92,554	0

అనుబంధం -3.4

(పేరా 3.3.2, పేజీ 24)

సెస్సు మొత్తాలు పాక్షికంగా వసూలైన కేసుల వివరాలు

(మొత్తం ₹ లలో)

క్రమ సంఖ్య	హెచ్చరిక నివేదిక సంఖ్య, సంవత్సరం	సంస్థల సంఖ్య	మదింపు అధికారి	బిల్డర్ / గుత్తేదారుడు / యజమాని పేరు & చిరునామా	వసూలు చేయవలసిన సెస్సు	వసూలైన సెస్సు	ఇంకా వసూలు చేయవలసిన సెస్సు
1	63/2017	1	డీసీఎల్-II హైదరాబాదు	సురేష్ కుమార్ కర్నాని, ఇతరులు	1,67,677	1,29,761	37,916
2	15/2018	1	డీసీఎల్-II హైదరాబాదు	ఎటర్నల్ ప్రాజెక్ట్స్	1,75,648	20,000	1,55,648
3	15/2018	1	డీసీఎల్-II హైదరాబాదు	వి. సూర్యనారాయణ మూర్తి, ఇతరులు	1,15,634	50,000	65,634
4	20/2018	1	డీసీఎల్-II హైదరాబాదు	వెంకట రమణ	2,47,657	1,25,000	1,22,657
5	20/2018	1	డీసీఎల్-II హైదరాబాదు	అహ్మద్ షరీఫ్	2,99,016	1,00,000	1,99,016
6	20/2018	1	డీసీఎల్-II హైదరాబాదు	భాజా మున్నీరుద్దీన్ అహ్మద్	1,77,284	75,000	1,02,284
7	27/2018	1	డీసీఎల్-II హైదరాబాదు	శ్రీ గోపాల్ అగర్వాల్, ఇతరులు	1,72,007	95,027	76,980
8	49/2017	1	జేసీఎల్ హైదరాబాదు	ఎమ్ఎస్కే టవర్స్	10,97,450	4,50,000	6,47,450
9	55/2017	1	జేసీఎల్ హైదరాబాదు	శ్రీముఖ్ ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ ఇన్ఫ్రా ప్రై లిమిటెడ్	24,38,058	16,86,000	7,52,058
10	23/2019	1	జేసీఎల్ హైదరాబాదు	4). శ్రీ గౌతం చంద్ జైన్, నటాషా కన్స్ట్రక్షన్స్	20,14,965	5,00,000	15,14,965
11	28/2019	1	జేసీఎల్ హైదరాబాదు	శాంతా శ్రీరామ్ కన్స్ట్రక్షన్స్	57,41,960	9,00,000	48,41,960
12	66/2019	1	జేసీఎల్ హైదరాబాదు	శాంతా శ్రీరామ్ కన్స్ట్రక్షన్స్	10,43,682	50,000	9,93,682
13	75/2019	1	జేసీఎల్ హైదరాబాదు	కురా హోమ్స్	7,86,504	1,87,280	5,99,224
14	08/2020	1	జేసీఎల్ హైదరాబాదు	ప్రవంతి కన్స్ట్రక్షన్స్ (ప్రై) లిమిటెడ్	98,39,150	20,00,000	78,39,150
15	12/2020	1	జేసీఎల్ హైదరాబాదు	ఏఎమ్ఎన్ ఇన్ఫ్రా అండ్ రియాలిటి ప్రై లిమిటెడ్	16,66,361	1,50,000	15,16,361
16	06/2022	1	జేసీఎల్ హైదరాబాదు	శ్రీనివాస కన్స్ట్రక్షన్స్	57,20,101	10,50,000	46,70,101
17	06/2022	1	జేసీఎల్ హైదరాబాదు	బ్రెండ్ సెట్ బిల్డర్స్ (ప్రై) లిమిటెడ్	10,54,296	5,00,000	5,54,296
18	11/2022	1	జేసీఎల్ హైదరాబాదు	వంశీరామ్ బిల్డర్స్ అండ్ డెవెలపర్స్ ప్రై లిమిటెడ్	62,47,166	15,00,000	47,47,166
19	67/2019	1	జేసీఎల్ రంగారెడ్డి	లక్ష్మీ ఇన్ఫోబాన్ సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్కు ఎల్ఎల్పీ, హైదరాబాదు	4,99,07,666	39,56,135	4,59,51,531
20	19/2022	1	జేసీఎల్ రంగారెడ్డి	అపర్ణ కన్స్ట్రక్షన్స్ అండ్ ప్రాపర్టీస్ ప్రై లిమిటెడ్, ప్రతినిధి బి.వి.శ్రీనివాస రెడ్డి డోర్ నెం.802, హైదరాబాదు	1,01,38,711	55,00,000	46,38,711
21	20/2022	1	జేసీఎల్ రంగారెడ్డి	గ్రీన్ హౌస్ ప్లాంటేషన్స్, రోడ్డు, సికింద్రాబాదు	20,04,999	5,04,999	15,00,000
22	20/2022	1	జేసీఎల్ రంగారెడ్డి	మ్యాగ్నిఫిసీయంట్ స్కైస్క్రాపర్స్ ప్రై లిమిటెడ్, హైదరాబాదు	73,63,794	71,92,242	1,71,552
23	02/2018	1	జేసీఎల్ రంగారెడ్డి	లోధా హెల్త్ కన్స్ట్రక్షన్స్ అండ్ డెవెలపర్స్ ప్రై లిమిటెడ్ హైదరాబాదు - 500072	2,37,52,744	2,16,56,608	20,96,136
24	50/2019	1	జేసీఎల్ రంగారెడ్డి	పీబీఈఎల్ ప్రాపర్టీ డెవలప్మెంట్ (ఇండియా) ప్రై లిమిటెడ్	3,94,79,371	3,77,81,040	16,98,331
25	20/2017	1	జేసీఎల్ రంగారెడ్డి	రాజపుష్ప ప్రాపర్టీస్ ప్రై లిమిటెడ్, మాదాపూర్, హైదరాబాదు - 81	34,68,093	34,66,460	1,633
26	20/2017	1	జేసీఎల్ రంగారెడ్డి	వాసవి ఎస్టేట్స్, సుమధుర ఇన్ఫ్రాకాన్ ప్రై లిమిటెడ్,	88,92,276	88,91,277	999
27	20/2017	1	జేసీఎల్ రంగారెడ్డి	మన్‌భుమ్ కన్స్ట్రక్షన్ కంపెనీ ప్రై లిమిటెడ్ అండ్ శ్రీమతి సుంకర సింధూర అండ్ ఇతరులు, సికింద్రాబాదు	6,55,058	5,55,058	1,00,000
28	45/2019	1	జేసీఎల్ రంగారెడ్డి	ఫినిక్స్ లివింగ్ స్పేసెస్ ప్రై లిమిటెడ్, హైదరాబాదు	49,22,153	12,56,748	36,65,405

క్రమ సంఖ్య	హెచ్చరిక నివేదిక సంఖ్య, సంవత్సరం	సంస్థల సంఖ్య	మదింపు అధికారి	బిల్డర్ / గుత్తేదారుడు / యజమాని పేరు & చిరునామా	వసూలు చేయవలసిన సెస్సు	వసూలైన సెస్సు	ఇంకా వసూలు చేయవలసిన సెస్సు
29	39/2020	1	జేసీఎల్ రంగారెడ్డి	హెచ్ఎస్ఆర్ వెంచర్స్ ప్రై లిమిటెడ్, హైదరాబాదు.	44,72,867	38,01,937	6,70,930
30	88/2020	1	జేసీఎల్ రంగారెడ్డి	1. ట్రెండ్‌సెట్ బిల్డర్స్ ప్రై లిమిటెడ్, హైదరాబాదు. 2. ట్రెండ్‌సెట్ జయభేరి ఎలివేట్, హైదరాబాదు	2,02,81,804	12,00,000	1,90,81,804
31	20/2017	1	జేసీఎల్ రంగారెడ్డి	సమిశ్రీ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్ట్స్ ప్రై హైదరాబాదు - 500037	34,60,340	5,00,000	29,60,340
32	20/2018	1	జేసీఎల్ రంగారెడ్డి	వాసుదేవ రియాల్టర్స్ ప్రై లిమిటెడ్ రంగారెడ్డి	8,01,500	4,75,013	3,26,487
33	34/2019	1	జేసీఎల్ రంగారెడ్డి	బీఎస్ఆర్ బిల్డర్స్ ఎల్ఎల్ రంగారెడ్డి జిల్లా	2,26,86,645	46,86,645	1,80,00,000
34	18/2022	1	జేసీఎల్ రంగారెడ్డి	శ్రీ బి. క్రిష్ణయ్య, ఇతరులు, హైదరాబాదు	1,79,12,435	48,48,837	1,30,63,598
35	20/2022	1	జేసీఎల్ రంగారెడ్డి	డి. మల్లమ్మ, 5 ఇతరులు, హైదరాబాదు	59,27,565	5,92,756	53,34,809
36	20/2017	1	జేసీఎల్ రంగారెడ్డి	పయనీర్ బిల్డర్స్ లిమిటెడ్, హైదరాబాదు - 34	99,75,533	73,53,981	26,21,552
37	45/2019	1	జేసీఎల్ రంగారెడ్డి	వర్టెక్స్ హోమ్స్ ప్రై., హైదరాబాదు - 500 081.	58,36,647	20,00,000	38,36,647
38	88/2020	1	జేసీఎల్ రంగారెడ్డి	అపర్ణ కన్‌స్ట్రక్షన్స్ అండ్ ఎస్టేట్స్ ప్రై లిమిటెడ్, అపర్ణ కనోపి లోటస్	1,60,12,589	5,00,000	1,55,12,589
29	17/2020	1	జేసీఎల్ రంగారెడ్డి	ప్రెస్టన్ డెవెలపర్స్ ఎల్ఎల్పీ. హైదరాబాదు -32.	14,82,063	4,94,021	9,88,042
40	88/2020	1	జేసీఎల్ రంగారెడ్డి	అపర్ణ కన్‌స్ట్రక్షన్స్ అండ్ ఎస్టేట్స్ ప్రై లిమిటెడ్,హైదరాబాదు - 500034.	1,86,80,366	1,00,00,000	86,80,366
41	88/2020	1	జేసీఎల్ రంగారెడ్డి	అపర్ణ ఇన్ఫ్రాహౌసింగ్ ప్రై లిమిటెడ్, హైదరాబాదు - 500034.	2,84,40,401	1,00,00,000	1,84,40,401
42	20/2017	1	జేసీఎల్ రంగారెడ్డి	రానన్ ఎక్స్‌పోర్ట్స్ ప్రై లిమిటెడ్, హైదరాబాదు- 500033.	31,29,673	10,00,000	21,29,673
43	20/2017	1	జేసీఎల్ రంగారెడ్డి	స్కిల్ ప్రొమోటర్స్, సిటీసెంటర్ మాల్, లెవెల్ 6, హైదరాబాదు-34	45,75,821	15,00,000	30,75,821
44	20/2017	1	జేసీఎల్ రంగారెడ్డి	అపురూప ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ ప్రై లిమిటెడ్ బంజారా హిల్స్, హైదరాబాదు- 500034	30,20,837	15,00,000	15,20,837
45	20/2017	1	జేసీఎల్ రంగారెడ్డి	మారుతి రిచ్ వెంచర్స్ సికింద్రాబాదు - 500009	39,21,859	2,50,000	36,71,859
46	20/2018	1	జేసీఎల్ రంగారెడ్డి	ఎస్ అండ్ ఎస్ గ్రీన్ ప్రాజెక్ట్స్, హైదరాబాదు - 500033.	1,03,90,378	29,00,000	74,90,378
47	20/2018	1	జేసీఎల్ రంగారెడ్డి	ఎస్ఎమ్ఆర్ బిల్డర్స్ ప్రై లిమిటెడ్, శేరిలింగంపల్లి హైదరాబాదు	1,27,19,600	10,00,000	1,17,19,600
48	15/2019	1	జేసీఎల్ రంగారెడ్డి	ఆర్ఎన్ఆర్ డెవెలపర్స్. హైదరాబాదు	24,50,484	8,00,000	16,50,484
49	56/2009	1	జేసీఎల్ వరంగల్	మహబూబ్‌నగర్, ఖమ్మం, వరంగల్, నిజామాబాదు, మెదక్ జిల్లా గుత్తేదారులు / యజమానులు	84,29,424	21,31,044	62,98,380
50	27/2011	2	జేసీఎల్ వరంగల్	పటేల్ కేఎన్ఆర్ హెవీ ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్	3,20,84,251	2,24,50,040	96,34,211
51	07/2014	1	జేసీఎల్ హైదరాబాదు	హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్ఎస్‌బి విభాగం	18,53,46,475	11,16,66,310	7,36,80,165
52	72/2014	1	జేసీఎల్ హైదరాబాదు	వినూత్న గ్రాండ్ ప్రాజెక్ట్స్	979,942	1,00,000	8,79,942
53	73/2014	1	జేసీఎల్ హైదరాబాదు	న్యూ విస్టాస్ కన్‌స్ట్రక్షన్స్	28,09,832	26,88,428	1,21,404
54	37/2016	1	జేసీఎల్ హైదరాబాదు	దక్షిణ తెలంగాణ విద్యుత్తు పంపిణీ సంస్థ	5,21,00,000	1,10,79,511	4,10,20,489
		55		**మొత్తం**	**66,75,18,812**	**30,58,47,158**	**36,16,71,654**

అనుబంధం-3.5

(పేరా 3.3.2, పేజీ 24)

హైదరాబాదు, రంగారెడ్డి జిల్లాల్లో బకాయి ఉన్న సెస్సు వివరాలు

(మొత్తం ₹ లలో)

క్రమ సంఖ్య	హెచ్చరిక నివేదిక సంఖ్య, సంవత్సరం	సంస్థల సంఖ్య	మదింపు అధికారి	బిల్డర్/గుత్తేదారు/యజమాని పేరు, చిరునామా	వసూలు చేయవలసిన సెస్సు	వసూలు చేసిన సెస్సు	ఇంకా వసూలు చేయవలసిన సెస్సు
1	63/2017	1	డీసీఎల్-II హైదరాబాదు	శ్రీ.సురేష్ కుమార్ కర్నాని, ఇతరులు	1,67,677	1,29,761	37,916
2	15/2018	1	డీసీఎల్-II హైదరాబాదు	ఎటర్నల్ ప్రాజెక్ట్స్	1,75,648	20,000	1,55,648
